ఈనాడు పెళ్లిపందిరి.నెట్
శీఘ్రమేవ కళ్యాణప్రాప్తిరస్తు
మీకు నచ్చే పెళ్లి సంబంధాల కోసం
ఉచితంగా రిజిస్టర్ చేసుకోండి...
www.eenadupellipandiri.net
గమనిక : రిజిస్ట్రేషన్ కోసం ID Proof తప్పనిసరి.
040-49051234, 8008928686 8008928686

ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

కరీంనగర్ 27-7-2019 శనివారం సిటీ సంపుటి 45 సంచిక 348

రూ. 6-50. పేజీలు 14+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

SPEEDY GOLD LOAN
మీ బంగారు ఆభరణాలపై తక్షణమే రుణం
నెలకు వడ్డీ కేవలం 95 పైసలు మాత్రమే
SHRIRAM City
MONEY WHEN YOU NEED IT MOST
040-30915112 SCUF GOLD to 54999 MISSED CALL 044-30123479

బెంగళూరులోని రాజ్‌భవన్‌లో కర్ణాటక ముఖ్యమంత్రిగా యడియూరప్పతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న గవర్నర్ వజూభాయివాలా

కన్నడ పీఠం కమల విలాసం

- ముఖ్యమంత్రిగా యడియూరప్ప ప్రమాణం
- హాజరుకాని ప్రతిపక్ష నేతలు
- సోమవారమే విశ్వాస పరీక్షకు సిద్ధం

ఈనాడు డిజిటల్, బెంగళూరు: పక్షం రోజులుగా వ్యూహప్రతివ్యూహాలతో ఉత్కంఠగా కొనసాగుతున్న రాజకీయాలకు ఎట్టకేలకు విరామమేర్పడింది. కర్ణాటక రాష్ట్ర 19వ ముఖ్యమంత్రిగా బీఎస్ యడియూరప్ప శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. నాలుగోసారి ఆయన్ను ఈ పదవి వరించింది. గురువారం రాత్రి వరకు ప్రభుత్వ ఏర్పాటుపై ఏ నిర్ణయం తీసుకోని భాజపా.. శుక్రవారం కీలక ముందడుగు వేసింది. ఉదయం పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా నుంచి స్పష్టమైన సూచనలందాక ప్రమాణ స్వీకార ఏర్పాట్లు చకచకా సాగాయి. ...మిగతా 2లో

పాత వాహనాలకు ఇక పాతరే
2లో

- 15ఏళ్ల దాటితే.. తుక్కు కిందే లెక్క
- ఆరు నెలలకోసారి అనుమతి పునరుద్ధరించుకోవాలి

పోలీసుదుస్తుల్లో వచ్చి 7కం కిలోల బంగారం దోచేశారు
2లో

ఆర్వో నీళ్లు..

శుద్ధమా.. వ్యర్థమా

- ఆ నీటిని హోదాగా భావిస్తున్న సామాన్యులు
- జలంలో లవణాలు అంతర్ధానం
- ఏడు రాష్ట్రాల్లోని ఆర్వో ప్లాంట్లపై ఎన్‌ఐఆర్‌డీ అధ్యయనం.. బయటపడిన చేదునిజాలు

వీధి చక్కని నగరపాలక సంస్థ.. ఊళ్లలో అయితే పంచాయతీ ఆధ్వర్యంలోని వాటర్ ట్యాంక్ ఉంటుంది.. ఇంటింటికీ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం కింద ఇటీవలే ఏర్పాటుచేసిన నల్లాలున్నాయి... వాటి నుంచి మంచినీటిని సరఫరా చేస్తుంటారు. అయినా చాలామట్ల ఆర్వో ప్లాంట్ల ద్వారా నీటి వ్యాపారం జోరుగా సాగుతూనే ఉంది. స్థానిక సంస్థలు సరఫరా చేసే నీళ్ల కలుషితమవుతున్నాయనే అపవాదు ఉండడంతో సామాన్యులు కూడా డబ్బులు వెచ్చించి మరీ ఆర్వో నీళ్ల కొనుక్కుంటున్నారు. కాని వాటి వలన ఏమాత్రం ప్రయోజనం లేదని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నిర్వహించిన అధ్యయనంలో తేలింది.

ఈనాడు - హైదరాబాద్

పాలు నీళ్లలా ఉంటే ఇట్టే తెలుసుకోవచ్చు కానీ నీళ్ల ఎలా ఉన్నాయో కనిపెట్టడం కష్టం. రుచి చూసినా సరే చప్పగా ఉన్నాయనో.. తియ్యగా ఉన్నాయనో.. ఉప్పగా ఉన్నాయనో చెప్పగలం తప్పించి శుద్ధ జల మేనా సురక్షిత సీరేనా అని అడిగితే చెప్పలేం. సరిగ్గా ఈ అంశమే పట్టణాల్లో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులకు వరంగా మారి.. పెద్ద వ్యాపారమైపోయింది. మున్సిపల్ నీరు మంచిది కాదు.. మేము సరఫరా చేసేదే మంచినీరు అంటూ వాటర్ ప్లాంట్ల వారు ప్రచారం సాగిస్తుండడం విశేషం. ఏ గ్రామంలో చూసినా ఇదే పరిస్థితి. చాలాగ్రామాల్లో ఉండే వాటర్ ట్యాంక్‌లపై 'శుద్ధ జల భాండాగారం' అని కనిపిస్తుంది. వాటి నుంచి గ్రామంలోని ఇంటింటికీ మంచినీటిని సరఫరా చేస్తుంటారు. అయితే ఆ చుట్టుపక్కలే బోలెడన్ని వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. వాటిని గ్రామ పంచాయతీలో, స్వచ్ఛంద సంస్థలో నిర్వహిస్తుండడం గమనార్హం. మరి నిజంగా వీటివలన ప్రయోజనం ఏమైనా ఉందా అని తరచి చూస్తే వాటిలోని డొల్లతనం బయటపడుతుంది. జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ (ఎన్‌ఐఆర్‌డీ, పీఆర్) చేసిన ఒక అధ్యయనం తాలూకా ...మిగతా 2లో

గుండెపోటు బాధితులకు

సత్వర చికిత్స

'స్టెమీ' అమలుకు సన్నాహాలు

108 అంబులెన్సులో కిట్

ఈనాడు, హైదరాబాద్: గుండెపోటు బాధితులకు సత్వర చికిత్స అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం నూతన కార్యాచరణకు రూపకల్పన చేస్తోంది. 'స్టెమీ' పేరిట జాతీయ ఆరోగ్య మిషన్ ప్రవేశపెట్టిన పథకాన్ని రాష్ట్రంలోనూ అమలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ పథకం అమలుపై ఉన్నతాధికారులు, గుండె వైద్య నిపుణులతో ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ యోగితారాణా ఇటీవల సమీక్ష నిర్వహించారు. ...మిగతా 2లో

ఇప్పుడు నీరు తాగాల్సిన వేళయింది

11లో

- గుర్తుచేసే మణికట్టు పట్టీ
- ఐఐటీ విద్యార్థుల ఆవిష్కరణ

బోధన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భోజనం కోసం వరుసలో నిల్చున్న విద్యార్థులు

ఓటర్లు కాదు.. విద్యార్థులు వీరు

ఇంత బుద్ధిగా క్యూలో నిల్చున్న వీరంతా ఓటర్లు కాదు.. పాఠశాలలోని విద్యార్థులు. ఇంతమంది పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టడానికి పెట్టిన కౌంటర్లు మూడే కావడంతో కనీసం 40 నిమిషాలపాటు క్యూలో నిల్చుంటేనే వారికి భోజనం దొరుకుతోంది. నిజామాబాద్ జిల్లా బోధన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల దుస్థితి ఇది. పాఠశాలల్లో ఒంటి గంట నుంచి రెండు గంటల వరకు మధ్యాహ్న భోజన విరామ సమయం ఉంటుంది. చాలామంది చిన్నారులు పట్టెడన్నం కోసం ఆర్తగంటకు పైగా ఇలా బారులు తీరాల్సి వస్తోంది. ఈ బడిలో ఏకంగా 884 మంది విద్యార్థులు చదువుతుండగా 600- 700 మంది వరకు మధ్యాహ్న భోజనం చేస్తారు. మూడు కౌంటర్ల ద్వారా మాత్రమే భోజనం వడ్డిస్తుండడంతో పిల్లలు మూడు వరుసల్లో నిల్చోవలసి వస్తోంది. చివర్లో ఉన్న వారికి భోజనం దొరికేసరికి 40 నిమిషాలకు పైనే పడుతోంది. తరగతులు మొదలయ్యాక హడావుడిలో విద్యార్థులు అరకొరగా తిని అర్ధాకలితో వెళ్తున్నారు. ఇక్కడేకాదు ఎక్కువమంది విద్యార్థులున్న ప్రతి పాఠశాలలో ఇదే పరిస్థితి నెలకొంది.

– న్యూస్‌టుడే, బోధన్ పట్టణం

TATA ఉత్పాదన

TANISHQ
THE GREAT DIAMOND SALE
20% వరకు తగ్గింపు
వజ్రాల ఆభరణాలపై
ఎన్‌సర్కిల్ సభ్యులందరికీ
జులై 25 నుంచి 28 వ 2019 తేదీ వరకు
1%* అదనపు డిస్కౌంటుతో
ప్రత్యేక ప్రీవ్యూ.
HDFC BANK We understand your world
Up to ₹10,000 Additional Instant Discount* on HDFC Bank Debit & Credit Cards
Offer valid from 1st Aug to 31st Aug 2019. Not valid on Gold Coins.
*T&Cs apply. Tanishq reserves the right to amend the T&Cs without any prior notice.
Buy online at tanishq.co.in
నిబంధనలు వర్తించును • కుందన్ పోల్కి మరియు ఓపెన్ పోల్కి జ్యువెలరీ మజూరీపై 25% వరకు తగ్గింపు
• వజ్రాభరణాలపై కనిసం 5% డిస్కౌంట్ • Check tanishq.co.in/offers for further details
• Follow us on: • Give a missed call on 1800 3010 5002 to know more
వరంగల్ – శ్రీ ప్రకాశ్ ఆర్కేడ్, ములుగు క్రాస్ రోడ్డు. టెలి: 9030668844; కరీంనగర్ – సిటీ సెంటర్ మాల్, ఐ.బి. గెస్ట్ హౌస్ సర్కిల్, సి.వి.ఆర్.ఎన్. రోడ్. టెలి: 0878-2245670; ఖమ్మం – విపిస్ కాంప్లెక్స్, సైర రోడ్. టెలి: 0874-2223111. హైదరాబాద్ – ఎ.ఎస్.రావ్ నగర్ • హిమాయత్‌నగర్ • బంజారా హిల్స్ • కుకట్‌పల్లి. టెలి: 040-46762222 • దిల్‌షుక్‌నగర్ • పంజాగుట్ట. టెలి: 49777450 / 51/52 • కొండాపూర్ • కొంపల్లి – కావేరీ ఎన్‌క్లవ్, సిసిస్లవెట్ సమీపంలో, పేట్ బషీరాబాద్ • మదీనగూడ – సాయి సర్వీస్ మారుతీ షోరూమ్ పక్కన, ఆల్విన్ గీ రోడ్ • సికింద్రాబాద్ – రామాలయ బిల్డింగ్ వెస్ట్‌సైడ్‌ని ఆనుకొని, ప్యారడైజ్ సర్కిల్ దగ్గర, ఎస్‌డీ రోడ్. టెలి: 47569999 / 9866055555.
ఇంకా ఇక్కడ: విశాఖపట్టణం • విజయవాడ • గుంటూర్ • నెల్లూరు • కాకినాడ • రాజమండ్రి • తిరుపతి • కర్నూల్ • ఒంగోలు • అనంతపురం.

ఫోను చేస్తే ఉపాధి ఖాయం

- ఇవ్వకుంటే నిరుద్యోగ భృతి తప్పనిసరి
- ఉపాధి హామీ పథకం కొత్త నిబంధనలు

ఈనాడు, హైదరాబాద్: ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాల్సిందిగా గ్రామీణ కూలీలు ఇక ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఫోను ద్వారా కోరినా పథకం నిర్వాహకులు షష్ఠం రోజుల్లోగా తప్పనిసరిగా పనిని కల్పించి తీరాలి. అలా పనిని కూపించ జాపోతే ఆయా కూలీలకు నిరుద్యోగ భృతిని అందజేయాలి. ఉపాధి హామీ పథకానికి సంబంధించి కేంద్రం తాజాగా రాష్ట్రాలకు కొన్ని నిబంధనలు నిర్దేశించింది.

గ్రామీణ పేదలకు పనుల కల్పనపై.. ఉపాధిహామీ చట్టంలోని నిబంధనలు అమలు కావటం చాలా అరుదు. రోజుల తరబడి ప్రాధేయపడినా పనులు లభించటం లేదని ఏ గ్రామానికి వెళ్లినా బడుగు జీవులు వాపోతుంటారు. ఇలాంటి నేపథ్యంలో చట్టంలోని నిబంధనలకు మరింత స్పష్టత ఇస్తూ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ తాజాగా రాష్ట్రాలకు కొన్ని మార్గదర్శకాలను జారీచేసింది. వీటి ప్రకారం.. కూలీలు ఇక పనుల కోసం ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన అవసరం లేదు. పని కావాలంటూ ఫోను ద్వారానో కోరవచ్చు. దీని కోసం ప్రభుత్వ యంత్రాంగం.. ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ విధానాన్ని, కాల్‌సెంటర్లను అందుబాటులోకి తేవాల్సి ఉంటుంది. పని కావాలంటూ నిర్దిష్ట నమూనాలో లేదా తెల్లకాగితంపై రాసి సంబంధీకులకు అందజేయవచ్చు. నోటిమాటతో కూడా పనిని అడగవచ్చు. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన కియోస్కీలు, పథకం ఆన్‌లైన్, మరిన్ని ఇతర మార్గాల ద్వారానూ పనులను అడగవచ్చు. ఇలాంటి అన్ని సందర్భాల్లో వారికి రసీదులను అందజేయాల్సిందే. ఇక కూలీల నుంచి అభ్యర్థనల స్వీకరణకు పంచాయతీ, మండల, రాష్ట్ర స్థాయుల్లో.. మీ మొబైలుకొని వివిధ విభాగాల వారిని నియమించాలి. పంచాయతీ కార్యదర్శి. ...మిగతా 2లో

నాడు మృత్యుంజయుడు.. నేడు అర్ధాయుష్కుడు!

- బావిలో పడి 30 గంటలు పోరాడి బతికిన రాజమొగిలి
- ఆ ఘటన జరిగిన 58 రోజులకు రైలు ప్రమాదంలో మృతి

3లో

చదివింపుల మొత్తాన్ని లెక్కిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

ఇంపు.. ఈ చదివింపు

విందు భోజనాలు పెట్టిన రైతుకు రూ.4 కోట్ల బహుమానం

విందు భోజనం పెట్టిన ఓ సామాన్యుడికి చదివింపుల రూపేణా ఏకంగా రూ.4 కోట్లు సమకూరాయి. ఐదు వేలమంది వరకు అతిథులు వచ్చి ఆయన్ని ఆశీర్వదించారు. అర్థిక ఇక్కట్లలో ఉన్నవారు విందు భోజనం ఏర్పాటు చేయడం.. బంధుమిత్రులు వచ్చి ఆ విందు ఆరగించి స్థోమతను బట్టి చదివింపుల కింద ఆర్థిక సాయం అందించే సంప్రదాయం తమకానాడు వుందక్కోట్ట జిల్లా కీరమంగళం తాలూకాలోని వడగావు, పరిసర గ్రామాల్లో ఉంది. పేద, మధ్యతరగతి వర్గాలను ఆదుకోవడం కోసం తరతరాలుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఇలా వడగావు గ్రామానికి చెందిన కృష్ణ మూర్తి గురువారం తన బంధుమిత్రులు, గ్రామస్థులకు విందు ఏర్పాటుచేశాడు. సుమారు 50,000 ఆహ్వాన పత్రికలను ముద్రించి పంచాడు. 1000 కిలోల మేక మాంసాన్ని సమకూర్చుకున్నారు. రూ.15 లక్షలు ఖర్చుపెట్టాడు. అయితే అతిథులు ఇచ్చిన చదివింపులు ఆయన్ని ఏకంగా కోటీశ్వరుణ్ని చేశాయి! డబ్బులు లెక్కించడానికి లెక్కింపు యంత్రాలు అవసరమయ్యాయి. బ్యాంకు ఉద్యోగుల సేవలనూ ఉపయోగించుకున్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేయాల్సి రావడం విశేషం. మొత్తానికి ఒక్కవిందుతో కృష్ణమూర్తి మజేరుడయ్యారు. – చెన్నై, నూన్‌టుడే

బంగాళాఖాతంలో అల్పపీడనం

ఈనాడు, హైదరాబాద్ : బంగాళాఖాతం వాయవ్య ప్రాంతంలో శుక్రవారం అల్పపీడనం ఏర్పడింది. దీనికి అనుబంధంగా 7.6 కిలోమీటర్ల ఎత్తున ఉపరితల ఆవర్తనం కూడా ఏర్పడింది. శనివారం రాత్రులో ఆగ్నేయ దిక్కుల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని వాతావరణ అధికారి రాజారావు తెలిపారు. పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. శుక్రవారం ఉదయం నుంచి పలు చోట్ల భారీ వర్షాలు పడుతున్నాయి. అత్యధికంగా ఉప్పగొండలో 79.8, బచ్చేడులో 74, మదిరలో 70.3, అర్వపల్లిలో 68.5, నాగారంలో 67.3, నడిగూడెంలో 63, జానకీపురంలో 62.3, ప్రభాస్‌నగర్‌లో 61 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

కోమల్

షణ్ముఖ

భార్గవి

ఐసీఏఆర్ ఏజీ ఎమ్మెస్సీ ప్రవేశ పరీక్షల్లో
అశ్వారావుపేటకు జాతీయ ర్యాంకులు

అశ్వారావుపేట, నూన్‌టుడే: ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్) ఆధ్వర్యంలో జరిగిన ఏజీ ఎమ్మెస్సీ ప్రవేశ పరీక్షల్లో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల చెందిన అభ్యర్థులు ర్యాంకుల వంట పండించారు. మొత్తం ఎనిమిదిమందిని ఉత్తమ ర్యాంకులు సాధించి జాతీయస్థాయిలో మెరిసి చాటారు. కొన్ని ర్యాంకులవారీ వివరాలు: ఎంటమాలజీ విభాగంలో జె.కోమల్ 3వ ర్యాంకు క్రైసనం చేసుకోగా, ఎ.షణ్ముఖ (సోషల్ సైన్స్) 11, కె.భార్గవి (ప్లాంట్ సైన్స్) 16, యాకూబ్ పాషా (ఎంటమాలజీ) 25, ఎసీపీ మోనిక (ప్లాంట్ సైన్స్) 40, ఆలివ్‌మెట్ (సోషల్ సైన్స్) 42, ఆర్.వేదవాణి (ఆగ్రానమీ) 45వ ర్యాంకులు పొందారు.

వివిధ స్థాయిసంఘాల కమిటీల్లో
తెలుగు ఎంపీలకు చోటు

ఈనాడు, దిల్లీ: పార్లమెంటు వివిధ స్థాయిసంఘాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంపీలు సభ్యులుగా నియమితులయ్యారు. అంచనాల కమిటీ సభ్యులుగా ఏపీ ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, కేశినేని నాని, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీ సభ్యురాలిగా గొడ్డేటి మాధవి, ఓబీసీ సంక్షేమ కమిటీ సభ్యులుగాతెలంగాణ ఎంపీలు బండి సంజయ్‌కుమార్, బండప్రకాశ్‌లు ఎంపికయ్యారు.

గుండెపోటు బాధితులకు సత్వర చికిత్స

(మొదటి పేజీ తరువాయి)

గుండెపోటు వచ్చినప్పుడు బాధితులను అత్యవసరంగా సమీపంలోని పెద్ద సుపత్రికి తరలించాలి ఉంటుంది. గ్రామీణంలో గుండె సంబంధిత చికిత్సలు అందించే పెద్దాసుపత్రులు అందుబాటులో లేక గుండెపోటు మరణాలు అధికంగా సంభవిస్తున్నాయి. దీన్ని పరిగణనలోకి తీసుకొని గుండెపోటు బాధితులకు సత్వర వైద్యం అందించాలనే లక్ష్యంతో జాతీయ ఆరోగ్య మిషన్ 'స్టెమీ' పథకాన్ని తీసుకొచ్చింది.

అవరణ ఇలా..

- 108 అంబులెన్సులో 'స్టెమీ' కిట్‌ను అందుబాటులో ఉంచుతారు. 108 సిబ్బంది తనిఖీ పరికరంతో అంబులెన్స్‌లోనే బాధితుల పరిస్థితిని గుర్తించి మొబైల్ ఫోన్‌లో సమాచారం చేరవేస్తారు. అది గుండెపోటేనని నిపుణులు నిర్ధారిస్తే.. సమస్య తీవ్రతను తగ్గించే ఔషధాలను తక్షణం అందించడంతో పాటు సమీపంలోని ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రులకు తరలిస్తారు.
- గుండెపోటుకు సత్వర చికిత్స అందించేందుకు ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రుల్లో జనరల్ ఫిజిషియన్లు, నర్సులకు అవసరమైన శిక్షణ ఇస్తారు.
- రాష్ట్రంలో ఉస్మానియా, గాంధీ, ఆదిలాబాద్ రిమ్స్, వరంగల్ ఎంజీఎం తదితర ఎంపిక చేసిన 11 కేంద్రాల్లో గుండె రక్తనాళాల్లో పూడికలు తొలగించే యాంజియోప్లాస్టీ చికిత్సలకు అవసరమైన అదునాతన క్యాథ్‌ల్యాబ్‌లను నెలకొల్పుతారు.
- ఈ ప్రత్యేక కేంద్రాల్లో సాయంత్రం వేళల్లోనూ గుండె వైద్య సేవలు అందించేందుకు జాతీయ ఆరోగ్య మిషన్ కింద కార్డియాలజిస్టులను నియమిస్తారు.

కన్నడ పీఠం.. కమల విలాసం

బెంగళూరులోని రాజ్‌భవన్ వద్ద శుక్రవారం విజయ సంకేతం చూపుతున్న యడియూరప్ప

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం 12 గంటలకు యడియూరప్ప రాజ్‌భవన్‌కు వెళ్లి ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతినివ్వాలని గవర్నర్ వజుభాయ్‌వాలాకు విన్నవించారు. ఆయన అంగీకారంతో సాయంత్రం 6:30 గంటలకు ప్రమాణస్వీకార ఏర్పాట్లు సాగాయి. కేవలం ఆరు నిమిషాల వ్యవధిలోనే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. నాలుగోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి ఎస్.నిజలింగప్ప రికార్డును 76 ఏళ్ల యడియూరప్ప సమం చేశారు. ఆపద్ధర్మ ముఖ్యమంత్రి హెచ్.డి.కుమారస్వామి, సీఎల్పీ నేత సిద్ధరామయ్యలను ఆహ్వానించినప్పటికీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కాలేదు. బాజపా రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు మురళీధరరావు మినహా పార్టీ జాతీయ విభాగానుంచి ఎవరూ పాల్గొనలేదు. విధానసభలో విశ్వాస పరీక్షకు గవర్నర్ వారం రోజుల గడువు ఇచ్చినప్పటికీ ముఖ్యమంత్రి యడియూరప్ప సోమవారమే పరీక్షకు సిద్ధమయ్యారు.

గంటల వ్యవధిలోనే అంతా..

సంకీర్ణ ప్రభుత్వాన్ని కూల్చి రెండు రోజులు దాటినా ఆధిపత్యం స్పందించకపోవటంతో రాష్ట్ర బృందం దిల్లీకి వెళ్లి పార్టీ అధ్యక్షుడు అమిత్‌షాను కలిసింది. గురువారం రాత్రి పొద్దుపోయేంత వరకు చర్చించిని పార్టీ అధిష్ఠానం శుక్రవారం ఉదయం యడియూరప్పకు పచ్చజెండా ఊపింది.

విశ్వాస పరీక్ష కీలకం

జులై 31లోగా అర్థిక బిల్లుకు శాసనసభ ఆమోదాన్ని పొందాల్సి ఉంది. ఈ తరుణంలో విశ్వాస పరీక్షకు ఎక్కువ సమయం కేటాయించడం భావ్యం కాదని బాజపా భావిస్తోంది. నామినేటెడ్ సభ్యుడితో కలిపి విధానసభలో సభ్యుల సంఖ్య 225. రాజీనామా చేసిన వారిలో ముగ్గురిపై స్పీకర్ అనర్హత వేటు వేసినందున సభ్యుల సంఖ్య 222కు చేరింది. కాంగ్రెస్, జేడీఎస్‌లకు చెందిన 13 మంది రాజీనామాపై స్పీకర్ నిర్ణయం వెలువడనందున వారిని సభ్యులుగానే పరిగణించాల్సి ఉంది. కొత్త ప్రభుత్వం 112 మంది మద్దతు పొందితేనే విశ్వాస పరీక్షలో నెగ్గుతుంది. ప్రస్తుతం బాజపా సభ్యుల సంఖ్య 105. వీరికి 6 స్వతంత్ర అభ్యర్థి మద్దతిస్తానని ప్రకటించటంతో బలం 106కు చేరుతుంది. మరో ఆరుగురు సభ్యుల మద్దతునూ తాజా ప్రభుత్వం కూడగట్టవలసి వచ్చినా గానీ నిలిచింది.

విపక్షాల మండిపాటు

'ఏకైక పెద్ద పార్టీగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తామని బాజపా కోరితే మరో ఆలోచన లేకుండా విశ్వాస పరీక్ష అనుమతినిచ్చాం. తాజా పరిణామాలను నిత్యం పరిశీలిస్తున్న గవర్నర్ తగిన బలం లేని బాజపాను ఎలా ఆహ్వానిస్తారు' అని కాంగ్రెస్, జేడీఎస్ నిప్పులు చెరిగాయి. మరోవైపు రాజీనామా చేసిన ఎమ్మెల్యే రోషన్‌బేగ్ (కాంగ్రెస్) ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

పేరు మార్చుకున్న ముఖ్యమంత్రి

జ్యోతిషంపై నమ్మకమున్న ముఖ్యమంత్రి.. 'యడ్యూరప్ప'గా ఉన్న తన పేరును యడియూరప్పగా మార్చుకున్నారు. తొలుత యడియూరప్పనే చలామణి అవుతున్న 2007లో తొలిసారి ముఖ్యమంత్రిగా ఎన్నికైనప్పుడు తన పేరును యడ్యూరప్పగా మార్చుకున్నారు. ఈ పేరుతో తాను పదవిలో ఎక్కువ కాలం కొనసాగలేకపోతున్నట్లు ఆయన భావించారు. జ్యోతిషులతో సంప్రదించాక ప్రమాణస్వీకార ముహూర్తంతో పాటు పేరును కూడా సంఖ్యాశాస్త్ర ప్రకారం మార్చుకున్నారు. మారిన పేరుతోనే గవర్నర్‌కు కూడా ప్రభుత్వ ఏర్పాటుకు విన్నపాన్నిచ్చారు.

చందనసీమలో కమలధారి

కేవలం ఉత్తరాది రాష్ట్రాలకే బాజపా పరిమితమన్న అభిప్రాయాలను యడియూరప్ప చెరిపివేశారు. తన రాజకీయ సహచరుడు దివంగత అనంతకుమార్‌తో కలసి కర్ణాటకలో బాజపాకు మహర్దశను సాధించిపెట్టారు. ఆర్ఎస్ఎస్ మూలాల నుంచి ఎదిగిన ఆయన కన్నడ సీమను బాజపాకు దక్షిణాది సింహద్వారంగా మలిచారు. వస్తే తగ్గని రాజకీయ దాణాస్థం ఆయన సొంతం. 37 ఏళ్ల పాటు పార్టీకి జిల్లా, రాష్ట్ర స్థాయి అధ్యక్షుడిగా, ఏడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా, ఓసారి ఉపముఖ్యమంత్రిగా, మూడుసార్లు ముఖ్యమంత్రిగా సేవలందించారు. ఆయన అందించిన విలువైన సేవలను గుర్తించే 75ఏళ్ల దాటినవారికి కీలక పదవులను ఇవ్వరాదనే సంప్రదాయాన్ని బాజపా అధిష్ఠానం పక్కనపెట్టింది.

ఫోను చేస్తే ఉపాధి ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలకు దరఖాస్తులను ఇవ్వాలి. ఎస్‌హెచ్‌జీ సమాఖ్యలకు, ఉపాధి హామీ కూలీ సంఘాలకు సైతం ఇవ్వొచ్చు. వారు ఇలా అడిగిన 15 రోజుల్లోగా పనులను చూపించకపోతే 16వ రోజు నుంచి ఆయా కూలీలకు నిరుద్యోగ భృతిని తప్పక ఇవ్వాలి. నిరుద్యోగ భృతి.. ఆయా కూలీలు అంతకు ముందు అందుకొన్న కూలి రేట్లకు అనుగుణంగా లభిస్తుంది. దీన్ని లెక్కగట్టి చెల్లించాల్సిన బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలదే. నిరుద్యోగ భృతిని చెల్లించాలనే నిబంధన ఇప్పటికే చట్టంలో ఉన్నప్పటికీ వివిధ కారణాలు చూపించి ఇవ్వడంలేదనే విమర్శలున్నాయి. దీంతో 15 రోజుల్లోగా పనిని చూపించనప్పుడు ఆయా కూలీలు యాత్రక్రంగా నిరుద్యోగ భృతికి అర్హతను సాధించే విధానాన్ని కేంద్రం ఇప్పుడు సాఫ్టవేర్ ద్వారా తీసుకువస్తోంది. పనికావాలని అడిగినప్పుడు ఆ విషయం నమోదైనే ఈ యాంత్రిక విధానం ఫలితాలను ఇస్తుంది. తెలంగాణలో 'ఈపాస్' కూలీలు 57.92 లక్షల మంది ఉండగా.. వారిలో 22.31 లక్షల మంది(38 శాతం) వద్ద సెల్‌ఫోన్లు అందుబాటులో ఉన్నాయి. వీరి నంబరు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ వద్ద నమోదై ఉన్నాయి.

పోలీసు దుస్తుల్లో వచ్చి...
750 కిలోల బంగారం దోచేశారు!

సెవ్ పాల్: పోలీసు దుస్తుల్లో వచ్చిన ముష్కరులు... సుమారు రూ.275.50 కోట్ల (40 మిలియన్ డాలర్ల) విలువైన 750 కిలోల బంగారం, ఇతర ఖరీదైన లోహాలను కాజేశారు! దక్షిణ అమెరికాలో అత్యంత రద్దీగా ఉండే గురుటోస్ (జీరోయూ) విమానాశ్రయంలో చోటుచేసుకుంది ఘటన. సాయుధులైన నలుగురు వ్యక్తులు గురువారం పోలీసు దుస్తుల్లో ఎయిర్‌పోర్టులు వచ్చారు. వచ్చీ రావడంతోనే తుపాకీ చూపించి ఇద్దరు సిబ్బందిని బందీలుగా చేసుకున్నారు. అక్కడున్న మిగతా వారిని భయపెట్టి న్యూయార్క్, జ్యూరిచ్‌లకు రదూకా అవుతున్న బంగారం, ఇతర లోహాలను తమ వాహనంలోకి ఎక్కించుకున్నారు. వాహనంపై 'ప్రొజెక్షియన్ ఫెదరల్ పోలీస్' అని రాసి ఉన్నట్లు తెలుస్తోంది.

శ్రీవారికి రూ.2.40 కోట్ల విరాళం

తిరుమల, నూన్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారికి ఓ అజ్ఞాత భక్తుడు శుక్రవారం రూ.2.40 కోట్ల విరాళం సమర్పించారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో తితిదే దర్శకర్తల మండలి అధ్యక్షుడు వై.వి.సుబ్బారెడ్డికి కలిసి విరాళానికి సంబంధించిన డీడీలను అందజేశారు. తితిదేపు చెందిన వివిధ ట్రస్టుల కింద ఈ మొత్తాన్ని జమ చేయాలని దాత సూచించారు. భగవంతునికి విరాళం ఇచ్చినందున తన పేరు చెప్పడించడానికి ఇష్టంలేదని, బహిర్గతం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

శుద్ధమా.. వ్యర్థమా

(మొదటి పేజీ తరువాయి)

వివరాలను తరచి చూస్తే కొన్ని పంచాయతీలు వాటర్ ప్లాంట్లను ఒక అవసరంగా కాకుండా.. తప్పనిసరి అవసరంగా భావిస్తున్నట్లు దోచుకి కనిపించింది.

తెలంగాణ సహా చాలా రాష్ట్రాల్లో గ్రామ గ్రామాన ఆర్వో (రివర్స్ ఆస్మోసిస్) ప్లాంట్లు రావడంతో ఆ సీరు ఎంతవరకు సురక్షితమో తెలుసుకోవాలని తలపోసిన ఎన్‌ఐఆర్‌డీ.. తెలంగాణలో సహా ఏడు రాష్ట్రాల్లోని 21 ప్లాంట్లపై అధ్యయనం చేసింది. 16 ప్లాంట్లు పంచాయతీలు, ఆయిదింటిని ఎన్‌జీవోలు నిర్వహిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లాలోని గంధవల్లి, ఖమ్మంలను, పాపిరెడ్డి గూడ ప్లాంట్లను సంస్థ పరిశీలించింది. మొత్తం 21లో 8 ప్లాంట్లు ఆసలు అవసరమేలేదని ఆయా ప్రాంతాల్లో బీఐఎస్(బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) నిబంధనలకు అనుగుణంగానే శుద్ధ జలం లభిస్తోందని వివరించింది. స్వచ్ఛమైన తాగు నీటికి అభ్యర్థ అవకాశం ఉన్నా ఆర్వో ప్లాంట్లను నెలకొల్పటం ఇక్కడ గమనార్హం.

పడిపోతున్న కల్తియం, మెగ్నీషియం స్థాయిలు

శుద్ధ జలాలు లభించే గ్రామాల్లోనూ.. ప్లాంట్లు నెలకొనటంలో అవసరాలకంటే అంతర్మానమైన నీటికి ప్రజలు ఎక్కువ ధర చెల్లిస్తున్నారు. ఆర్వో ప్లాంట్లలోని నీటిలో కల్తియం, మెగ్నీషియం స్థాయిలు బాగా పడిపోతున్నట్లు అధ్యయనంలో తేలింది. దీంతో ఇక్కడి నీటిని తాగేవారికి కాల్తియం కొరత ఏర్పడవచ్చు. 'తాగునీటిలో నాణ్యత సమస్యలు ఉన్నచోట మాత్రమే ఆర్వో ప్లాంట్లను నిర్వహించాలి. మేము ఒక పంచాయతీ సర్వంచిని కలవగా.. తాము ఓటర్లకు ఆర్వో నీటిని ఇవ్వాల్సి ఉందనంతో ప్లాంటును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిజానికి అక్కడ శుద్ధ జలం అందుబాటులోనే ఉంది. ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు ఖర్చుతో కూడుకున్నదే కాకుండా.. నిర్వహణ వ్యయమూ అధికం. ఆర్వో ప్లాంట్లలోని సీళ్లు రుచిగా ఉండవని, పైపులైన్ల ద్వారా శుద్ధ జలాన్ని సరఫరా చేస్తే వాటిని తాము తాగుతామని ఆయా రాష్ట్రాల్లోని ప్రజలు మాకు చెప్పారు' అని ఎన్‌ఐఆర్‌డీ గ్రామీణ మౌలిక వసతుల కేంద్రం విభాగాధిపతి ప్రొ. పి.శివరం వివరించారు.

భగీరథకు ఉపయోగపడనున్న అధ్యయనం

ఎన్‌ఐఆర్‌డీ తాజా అధ్యయనం.. తెలంగాణలోని భగీరథ నీటిని వాడే ప్రజానీకానికి బాగా ఉపయోగపడనుంది. భగీరథ సీళ్ల మంచిని కావంటూ ఆర్వో ప్లాంట్ల నిర్వాహకులు ప్రచారం చేస్తుండటంతో.. భగీరథ శాఖ కొద్ది నెలల క్రితం కసపత్రాల ద్వారా తమ నీటిని వాడటం వల్ల ఒనగూరే లాభాలను తెలియజేయాల్సి వచ్చింది. శుద్ధ జలం లభించే చోట ఆర్వో ప్లాంట్ల అభ్యరలేదని ఎన్‌ఐఆర్‌డీ చెబుతున్నందున.. ఇప్పుడు భగీరథ శాఖ మరింతగా ప్రజలకు తెలియజేసేందుకు వీలవుతుంది.

అనిశాకు చిక్కిన పెద్దపల్లి డీఈఈ

- మిషన్ భగీరథ బిల్లుల మంజూరుకు రూ.80 వేలు డిమాండ్

ఈనాడు డిజిటల్ – పెద్దపల్లి

కారు డ్రైవర్ రాజు, డీఈఈ రవికాంత్. పక్కన అధికారులు పట్టుకున్న నగదు

చేసిన పనులకు సంబంధించి గుత్తేదారుకు బిల్లుల చెల్లింపు కోసం లంచం డిమాండ్ చేసి అనిశాకు చిక్కిన నీటిపారుదలశాఖ డివిజనల్ ఇంజినీరింగ్ అధికారి ఉదంతమిది. కరీంనగర్ అనిశా డీఎస్పీ భద్రయ్య కథనం ప్రకారం.. మిషన్ కాకతీయ మూడో విడతలో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో 5 చెరువుల పూడికతీత పనులను స్థానిక గుత్తేదారు కావేటి రాజు చేపట్టారు. వీటికి సంబంధించిన సుమారు రూ.30 లక్షల బిల్లులను చెల్లించాలని జేకర ప్రస్తావించగా.. ఆయన పెద్దపల్లి నీటిపారుదల శాఖ డీఈఈ రవికాంత్ వద్ద ఫైల్ ఉందని, అక్కడే సంప్రదించాలని చెప్పారు. దీంతో బాధితుడు డీఈఈని నెల రోజులుగా కలుస్తున్నారు. అయినా చెల్లించకపోవడంతో నిలదీయగా రూ. లక్ష లంచం ఇస్తేనే ఫైల్‌పై సంతకం చేస్తానని తేల్చిచెప్పారు. దీంతో బాధితుడు రూ.80 వేలకు బప్పంరం కుదుర్చుకున్నారు. అనంతరం దీనిపై అనిశా అధికారులకు ఫిర్యాదు చేశాం. వారి సూచన మేరకు శుక్రవారం డీఈఈకి ఫోన్ చేసి డబ్బులు ఇస్తానని చెప్పారు. ఆ అధికారి తాను రాలేనని, తన కారు డ్రైవర్ రాజును కార్యాలయ సమీపంలోని పెట్రోలింపంపు వద్దకు పంపించానని, ఆతనికి ఇవ్వాలని సూచించారు. ఆ మేరకు కావేటి రాజు ఇవ్వగానే అనిశా అధికారులు పట్టుకున్నారు. వెంటనే ఆతన్ని పెద్దపల్లి డీఈఈ కార్యాలయానికి తీసుకెళ్లగా ఆప్పటికే డీఈఈ రవికాంత్ తన ఛాంబర్‌లో వేచిచూస్తున్నారు. ఆయన సమక్షంలోనే వివారణ చేపట్టగా డీఈఈ ఆదేశాల మేరకే తాను డబ్బులు తీసుకున్నానని డ్రైవర్ అంగీకరించారు. దీంతో డ్రైవర్ రాజు, డీఈఈ రవికాంత్‌లకు మొబల్ టెస్టులు నిర్వహించి, డబ్బులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను ఆరెస్టు చేసి శనివారం ఏసీబీ కోర్టులో తరలిస్తామని అనిశా డీఎస్పీ భద్రయ్య తెలిపారు.

దండు మల్కాపురం
పారిశ్రామిక పార్కుకు ఏలా హోదా

- రాష్ట్ర ప్రభుత్వ మోచన

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ శివార్లలోని దండు మల్కాపూర్‌లో తెలంగాణ పారిశ్రామికవేత్తల సమ్మేళన (టీపా) ద్వారా నిర్మిస్తున్న వేశంలోని మొట్టమొదటి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పార్కుకు పారిశ్రామిక ప్రాంత స్థానిక ప్రాధికార సంస్థ (ఎఐఎడిఏ) హోదా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. దీనికోసం ఇప్పటికే టీపా అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. వారు దీనికి సానుకూలంగా స్పందించారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా ఆతాగా పరిశ్రమల శాఖ ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిసింది. దేశంలో తొలి దిన్ పరిశ్రమల పార్కు అయినందున ఎలా హోదా కల్పించవచ్చు ద్వారా ప్రోత్సాహం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. దీనిపై త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనుంది. ఎలా హోదా వల్ల భవన నిర్మాణాలకు అనుమతులివ్వడంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టడానికి అవకాశం ఉంటుంది. పన్నుల రూపంలో పరోక్షంగా ఎక్కువ ఆదాయంలో 65 శాతం ఎలాకు, 35 శాతం ప్రభుత్వానికి చెల్లుతుంది.

డిసెంబరులో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

గవర్నర్‌పేట(విజయవాడ), నూన్‌టుడే: మాతృభాషల పరిరక్షణ, అభివృద్ధి, ఆధునికీకరణ లక్ష్యంగా కృష్ణాజిల్లా గవర్నర్‌పేటలో ప్రపంచ తెలుగు రచయితల సంఘం సహకారంతో విజయవాడలోని పీబీ సిద్ధార్థ కళాశాలలో డిసెంబరు 27, 28, 29 తేదీల్లో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు జరగనున్నాయి. 2019ని అంతర్జాతీయ మాతృభాషా పరిరక్షణ సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో తెలుగువారి గుండె తలుపులు తట్టే లక్ష్యంతో ఈ సభలు జరుగుతున్నాయి. తెలుగతో పాటు ఉర్దూ, కోలమి, కోయ, గోండీ, కువి, కుయి, ఎరుకల, బంజారా తదితరాలను మాతృభాషగా కలిగినవారు తెలుగువారిగానే జీవిస్తున్నారు. ప్రపంచీకరణ పుణ్యమా అని వీటిని మాట్లాడేవారి సంఖ్య నానాటికీ తగ్గిపోతోంది.

పాత వాహనాలకు ఇక పాతరే!

- ముసాయిదా నోటిఫికేషన్‌లో వెలువరించిన కేంద్రం

దిల్లీ: దేశంలో కాలుష్య రహిత విద్యుత్ వాహనాలు ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. సాధ్యమైనంత తొందరగా పాత వాహనాలు వదిలించుకొనేందుకు కేంద్ర మోటారు వాహనాల నిబంధన(సీఎంవీఆర్)లకు సవరణలను తీసుకురానుంది. దీని కోసం ముసాయిదా నోటిఫికేషన్‌ను శుక్రవారం వెలువరించింది. ప్రజల అభిప్రాయాలను, సూచనలను ఆహ్వానించింది. 15 ఏళ్లకు పైబడిన వాహనాల వినియోగాన్ని తగ్గించేందుకు వాటిపై వలు ఆంక్షలను ప్రతిపాదించింది. ఈ తరహా వాహనాలకు అనుమతిని ఇప్పటి వరకూ ఏడాదికోసారి పునరుద్ధరించుకుంటే సరిపోయేది. ముసాయిదా నోటిఫికేషన్ ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఫిట్‌నెస్ పరీక్ష చేయించి అనుమతిని పునరుద్ధరించుకోవాలి. ఇందుకు చెల్లించాల్సిన రుసుమునూ రెట్టింపు చేయనుంది. బస్సులలో దివ్యాంగులకు అనుకూలమైన ఏర్పాట్లు ఉండేలా ముసాయిదా నోటిఫికేషన్‌లో నిబంధనలు చేర్చినట్లు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

- పాత వాహనాన్ని తుక్కు కింద మార్చేసినట్లు ఆధీకృత కేంద్రం/సంస్థ జారీ చేసే ధ్రువీకరణ పత్రం సమర్పిస్తే రుసుములో కొనుగోలుచేసే అదే కేటగిరి కొత్త వాహనానికి రిజిస్ట్రేషన్ రుసుములు చెల్లించిన ఆవసరంలేదు.
- బారీ, మధ్యతరహా సరకు రవాణా/ప్రయాణ వాహనాలు కొత్తవి అయితే రిజిస్ట్రేషన్ రుసుము రూ.20వేలు మాత్రమే. అదే పాత వాహనాలకు రిజిస్ట్రేషన్‌ను పునరుద్ధరించాల్సి వస్తే రూ.40వేలు చెల్లించాలి.
- విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే నాలుగు, అంత కన్నా ఎక్కువ చక్రాలుండే వాహనాలకు రిజిస్ట్రేషన్ రుసుము రూ.20వేలు. అదే తరహా పాత వాహనాలకు రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ రుసుము రూ.40 వేలు. ఈ రుసుములను స్థిరంగా ఉంచాలని ముసాయిదా నోటిఫికేషన్‌లో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

ఏపీ ఎంసెట్ ఆప్షన్ల నమోదు నేటి నుంచి

ఈనాడు, అమరావతి: ఏపీఎంసెట్(ఎంపీసీ స్ట్రీమ్) సీట్ల ఎంపికకు ఎర్పాటుకాల(ఆప్షన్ల) నమోదు శనివారం నుంచి ప్రారంభం కానుంది. ఆగస్టు ఒకటో వరకు ఐదురు అవకాశం కల్పించారు. ఆగస్టు 2న ఎర్పాటుకాలు మార్పుకోవచ్చు. అయా కళాశాలల వివరాలను apeamcet.nic.in వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచారు.

ఆ బాధ్యత ప్రభుత్వానిదే!

ప్రజలకు ప్రాథమికమైన నీతినియమాలు, నైతిక వర్తన నేర్పించాల్సిన బాధ్యత నిస్సందేహంగా రాజ్యం, ప్రభుత్వాలదే! నా దృష్టిలో అది మతం బాధ్యత కూడా కాదు, దాన్ని మతాలకు వదలేయ్యకూడా!

– మహాత్మా గాంధీ

గ్రహం అనుగ్రహం

27-7-2019 శనివారం

శ్రీ విశారి నామ సంగారం: దక్షిణాయనం; గ్రీష్మ ఋతువు; ఆషాడ మాసం; బహుళ పక్షం, దశమి: మ.3.27 తదువరి ఏకాదశి; కృత్తిక నక్షత్రం: సా.4.25 తదువరి రోహిణి; అమృత ఘడియలు: మ.1.57 నుంచి 3.36 వరకు; వర్జ్యం: లేదు; దుర్ముహూర్తం: ఉ.5.40 నుంచి 7.22 వరకు; రాహుకాలం: ఉ. 9.00 నుంచి 10.30 వరకు

సూర్యోదయం: ఉ.5-40, సూర్యాస్తమయం: సా.6.32

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
తిరుపతి	35.4	26.1
ఆదిలాబాద్	33.8	24.0
నిజామాబాద్	33.5	23.9
కరీంనగర్	32.0	24.0
మహబూబ్‌నగర్	31.0	24.2
గుంటూరు	30.4	26.0
నల్గొండ	30.4	23.2
హైదరాబాద్	29.7	24.2
సూర్యాపేట	29.0	25.0
విజయవాడ	28.7	25.6
మెదక్	27.8	21.0
వికారాబాద్	27.0	26.0
హన్మకొండ	27.0	24.9
రామగుండం	26.2	24.0
ఖమ్మం	25.0	24.0

గురుకుల టీచర్స్ నవోదయం
TET & DSC-SGT సూపర్ సక్సెస్
TET ఫలితాల్లో 6 గురుకుల విద్యార్థులు వంద మార్కులు సాధించారు. ఎలా?
FREE DEMO: 28-07-2019 @10AM
Gurukul: 2

'పూరా' మనమే గెలవాలి

- పురపాలికలన్నింట్లోనూ విజయఢంకా మోగించాలి
- తెరాస సభ్యత్వ నమోదుకు 30 వరకు గడువు
- 1 నుంచి గ్రామ, మండల, బస్తీ, వార్డు కమిటీలు
- సమీక్ష సమావేశంలో కేటీఆర్
- హైదరాబాద్‌లో తక్కువ సభ్యత్వంపై అసంతృప్తి

సభ్యత్వ నమోదుపై సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్. చిత్రంలో పరూక్‌హుస్సేన్, కర్ని ప్రభాకర్, పల్ల రాజేశ్వర్‌రెడ్డి తదితరులు

ఈనాడు, హైదరాబాద్: పురపాలక ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని.. పరిషత్‌ల మాదిరే అన్నిచోట్ల విజయం సాధించాలని తెరాస కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు గడువును ఈ నెల 30 వరకు పొడిగించామని తెలిపారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి గ్రామ, మండల, బస్తీ, వార్డు కమిటీలను, వాటి అనుబంధ సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. తెరాస సభ్యత్వ నమోదుపై శుక్రవారం తెలంగాణభవన్‌లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్టీ మండలి విప్ పల్ల రాజేశ్వర్‌రెడ్డి, 68 మంది సభ్యత్వ నమోదు ఇన్ ఛార్జులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ నియోజకవర్గాలవారీగా బాధ్యులతో ముఖాముఖీ మాట్లాడారు. డేటా ఆపరేటర్ల అభిప్రాయాలను సేకరించారు. దాదాపు ఆరు గంటలపాటు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "తెరాస సభ్యత్వ నమోదుకు భారీ స్పందన లభించింది. నెలరోజుల్లోపు 60 లక్షల పూర్తి చేయడం దేశ రాజకీయాల్లో అరుదు. ఇందులో 20 లక్షల సభ్యత్వాల డిజిటలీకరణ కూడా పూర్తయింది. పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తున్నాయి. అన్నివర్గాల ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకుంటున్నారు. రూ.15 కోట్ల సభ్యత్వ రుసుం పార్టీకి అందింది. ఆగస్టు 1 నుంచి సభ్యులకు బీమా అందేలా చర్యలు తీసుకుంటాం. పురపాలక ఎన్నికల ఏ క్షణంలో నైనా రావొచ్చు. పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి. ఎన్ని కలు జరిగే ప్రాంతాల్లో బూత్ కమిటీలు, పార్టీ కమిటీ లను నియమించాలి. పుర ఎన్నికల్లో కాంగ్రెస్ ఆనవాళ్లే ఉండవు. భాజపా వియయంలో అప్రమత్తంగా ఉండాలి. ఆ పార్టీ ఎంపీ స్థానాలు గెలిచిన చోటనూ ఇప్పుడు ఆ పార్టీ స్థానాలూ మనమే గెలవాలి. ఇందుకోసం పట్టుదలగా పనిచేయాలి. సీఎం నియమించిన వారే పురపాలక ఎన్నికలకు బాధ్యులుగా ఉంటారు" అని చెప్పుకొన్నారు.

ప్రథమ స్థానంలో గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం 93 వేల సభ్యత్వాలతో ప్రథమ స్థానంలో నిలిచింది. పాలకుర్తి 83 వేలతో రెండో స్థానం పొందింది. సిద్దిపేట, సిరిసిల్ల, నకిరేకల్, హుజూర్‌నగర్, ఖమ్మం, మరో 15 నియోజకవర్గాల్లో 50 వేలకు మించి సభ్యత్వాలు నమోదయ్యాయని ఇన్‌చార్జులు వెల్లడించారు. లక్ష్యం మేరకు పనిచేసిన పార్టీ బాధ్యులు, ఎమ్మెల్యేలను కేటీఆర్ అభినందించారు.

హైదరాబాద్‌పై ప్రత్యేక సమావేశం

హైదరాబాద్ నగరంతోపాటు జోధన్, నిజామాబాద్ అర్బన్, నిర్మల్, కోరుట్ల, జగిత్యాల, కరీంనగర్ తదితర చోట్ల సభ్యత్వ నమోదు తక్కువగా ఉండడంపై కేటీఆర్ అసంతృప్తి వ్యక్తంచేశారు. హైదరాబాద్‌పై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని ఇన్‌చార్జులకు చెప్పి పంపించారు.

సభ్యత్వాలపై ఆరా..

ఇన్‌చార్జులు ఇచ్చిన జాబితా ఆధారంగా సభ్యత్వ నమోదు ఎలా జరిగిందనే దానిపై కేటీఆర్ ఆరా తీశారు. మాజీఎంపీ రాపోల్ ఆనంద్ భాస్కర్, ప్రవీణ్, తేజస్వి అనే ముగ్గురి పేరిట నమోదైన నలంద్ర తీసుకొని వారికి స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. తాము సభ్యత్వం తీసుకున్నామని ఆ ముగ్గురు చెప్పారు.

కామెంట్ చేశాడు.. కటకటాల పాలయ్యాడు

బాలికపై అభ్యంతరకర వ్యాఖ్యలు • నిందితుడికి 14 నెలల జైలు

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: పదేళ్ల బాలికపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడమే కాక, నిలదీసిన ఆమె తల్లిదండ్రులను దూషించిన వ్యక్తికి 14 నెలల జైలు శిక్ష పడింది. ఈ మేరకు సైదరాబాద్‌లోని నాంపల్లి ఆదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి తీర్పు ఇచ్చారు. మారేడుపల్లి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆడ్డాకులీగా పని చేసే బంజారాహిల్స్ ఇందిరానగర్‌కు చెందిన వెంకటేదాబురెడ్డి (46).. 2013 నవంబరు 3న ఏసు నివాసం వెస్ట్ మారేడుపల్లిలోని ఓ అపార్ట్‌మెంటుకు వచ్చాడు. ఆ అపార్ట్‌మెంటులోని తమ ఫ్లాట్ ముందు ఆపాసులను కాలుస్తున్న ఓ పదేళ్ల బాలికను చూసి అతడు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశాడు. దీన్ని గమనించిన ఆ చిన్నారి తల్లిదండ్రులు నిలదీయగా నిందితుడు వారిని దూషించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడికి ఆరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణ జరిపిన న్యాయస్థానం నిందితుడికి 14 నెలల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించింది.

వస్త్ర పరిశ్రమ పనులు త్వరగా పూర్తవ్వాలి: ఎర్రబెల్లి

గీసుకొండ, న్యూస్‌టుడే: కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో చేపట్టిన పనులు 3 నెలల్లో పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులను ఆదేశించారు. వరంగల్ రూరల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేట హవేలీలోని కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో చేపట్టిన ఆధిపత్య పనులపై శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారి నుంచి వస్త్ర పరిశ్రమ దాకా రోడ్డు నిర్మాణానికి తక్షణమే రూ.కోటి మంజూరు చేస్తామని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పూర్తి చేసి నిర్మించాలన్నారు. భూసేకరణ కోసం రూ.100 కోట్లు, మౌలిక సదుపాయాల కోసం రూ.65 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. పరిశ్రమలు శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్ మాట్లాడుతూ.. వస్త్రపరిశ్రమలో చేపట్టిన పనులు 80శాతం పూర్తయ్యాయని, మిగతావి తక్షణం పూర్తి చేస్తామన్నారు. ఇక్కడ నెట్టబుడులు పెట్టడానికి 15 సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయని తెలిపారు. ముందుగా చెందిన గణేష్ అనే ప్రముఖ సంస్థ రూ.500 కోట్లతో పరిశ్రమ స్థాపించడానికి సిద్ధంగా ఉందగా 60ఎకరాల భూమిని కేటాయించినట్లు చెప్పారు.

ఆత్మహత్య చేసుకున్న ఇంటర్ విద్యార్థిని అనాదిక తల్లికి చెక్కు అందజేస్తున్న కోదండరాం, దాడ, డీసీ రెడ్డి, రావుల తదితరులు

30 నుంచి ఆయుష్ సీట్ల ప్రవేశాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆయుష్ కళాశాలల్లోని బ్యాచిలర్ కోటా సీట్ల ప్రవేశ ప్రక్రియ ఈ నెల 30 నుంచి ప్రారంభం కానుంది. ఆయుష్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 30 నుంచి ఆగస్టు 3 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని రామిరెడ్డి దూరదృష్ట కేంద్రంలో ర్యాంకులవారీగా ప్రొవిజనల్ ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయంరిజిస్ట్రార్ తెలిపారు. ఎస్సీసీ, సాయుధ భద్రతా బలగాల కుటుంబాలపిల్లలు, దివ్యాంగులకు ఆగస్టు 2న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని చెప్పారు.

31 నుంచి ఫార్మా కౌన్సెలింగ్

ఎంసెట్ అగ్రికల్చర్ విభాగంలో అర్హత సాధించిన ఫీఫార్మసీ, ఫార్మా డి, బీటెక్ బయోటెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కౌన్సెలింగ్‌ను ప్రైవేట్ విద్యార్థులకు ఈ నెల 31 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. ఎంసెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్ నవీన్ మిత్తల్ గురువారం కౌన్సెలింగ్ కాలపట్టికను విడుదల చేశారు. పూర్తి వివరాలు ఈ నెల 27 నుంచి tseamcet.nic.in వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

సరస్వతీపుత్రుడికి కేటీఆర్ బాసట

ఈనాడు, హైదరాబాద్: ఆర్థిక సమస్యతో సరిగాలేక మంచి అవకాశాన్ని కోల్పోయే పరిస్థితిలో ఉన్న ఓ పేద విద్యార్థికి తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బాసటగా నిలిచారు. సీఎం సహాయ నిధి నుంచి సాయం అందేలా చేశారు. మంచిర్యాల జిల్లాకు చెందిన కుష్వంత్ తెలంగాణ, ఏపీ ఎంసెట్‌లు, నీట్‌లో మంచి ర్యాంకులు సాధించాడు. కొన్ని నెలల క్రితం కుష్వంత్ తండ్రి లక్ష్మీనారాయణ రోడ్డు ప్రమాదంలో మరణించారు. దీంతో భూపాలపల్లిలో మిషన్ కుటుంబ తల్లి అనిత కుమారులను పోషిస్తున్నారు. రూ.5 లక్షల రుసుము చెల్లించలేని పరిస్థితుల్లో ప్రతిష్ఠాత్మక ఎంబీబీఎస్‌లో సీటు కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కేటీఆర్ కుష్వంత్ పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రూ.5 లక్షల సాయాన్ని మంజూరు చేయించారు. శుక్రవారం తమ నివాసంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, వరంగల్ రూరల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంద్ర జ్యోతి సమక్షంలో చెక్కును కుష్వంత్‌కు అందించారు.

కుష్వంత్‌కు చెక్కు అందజేస్తున్న కేటీఆర్. పక్కన మంత్రి శ్రీనివాస్‌గౌడ్, వరంగల్ రూరల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంద్ర జ్యోతి

మరో ఇద్దరు విద్యార్థులకు..

మరో ఇద్దరు విద్యార్థులకు సొంతంగా కేటీఆర్ ఆర్థిక సాయం అందించారు. ఎస్ఐఎన్ పరీక్షలో జాతీయస్థాయిలో మెదటి ర్యాంకు సాధించిన మేదుల్ జిల్లా గాజులరామారం విద్యార్థిని కె.లావణ్యకు అవసరమైన రుసుమును అందజేశారు. తన తండ్రి ఒక కంపెనీలో రోజువారీ కూలీ అని.. రుసుము చెల్లించ లేకపోతున్నానని లావణ్య ట్విటర్‌లో కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో ఇంజినీరింగ్ చదువుతున్న సిరిసిల్లకు చెందిన ఎన్.పవన్‌కు సైతం కేటీఆర్ ఆర్థిక సాయం అందజేశారు. టీ దుకాణం నడిపే తండ్రి పవన్ రుసుములను భరించలేని పరిస్థితుల్లో ఉన్నాడని తెలుసుకొని సాయం చేశారు.

దివ్యాంగుడికి వాహనం

ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లి ప్రమాదంలో గాయపడి కాలు పోగొట్టుకున్న సిరిసిల్లకు చెందిన దివ్యాంగుడు కాంజీఅనగారి కేటీఆర్ చేతులమీదుగా త్రిచక్ర వాహనాన్ని అందజేశారు. తెరాస నేత గద్దంపల్లి రవీందర్ రెడ్డి.. సాగర్ రింగు త్రిచక్ర వాహనాన్ని కొనుగోలు చేసి తీసుకొచ్చారు. సాగర్ జీవనోపాధి కోసం సాయం చేస్తామని కేటీఆర్ తెలిపారు.

యువతి సమస్య పరిష్కరించాలని..

కృష్ణా జిల్లకు చెందిన ఆశోక్‌కుమార్ అనే యువకుడు తనను ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని మోసగించాడని వనస్థలిపురం పోలీసులకు చెందిన ఓ యువతి శుక్రవారం తెలంగాణ భవన్ పద్ద ఆందోళన చేసింది. ఆ యువతి సమస్యను పరిష్కరించాలని కేటీఆర్.. తమ పార్టీ మహిళా విభాగం ప్రతినిధులను ఆదేశించారు. వారు ఆమెతో మాట్లాడి, వివరాలు సేకరించి, పోలీసులకు సమాచారం అందించారు.

ప్రణాళిక ఇంకా రూపొందించలేదు

- 25 ఎకరాలు అవసరమని అంచనా
- స్పీకర్, ఛైర్మన్‌ల నివాసాలూ అక్కడే
- హైకోర్టుకు నివేదించిన ఈఎన్‌సీ

ఈనాడు, హైదరాబాద్: చట్టసభల నూతన సముదాయ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళిక ఇంకా రూపొందించలేదని ఆర్ అండ్ బి ఇంజినీరు ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) గణపతిరెడ్డి శుక్రవారం హైకోర్టుకు నివేదించారు. ప్రణాళిక ఖరారు కోసం 3 కన్సల్టెన్సీ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పారు. చట్టసభల సముదాయానికి సుమారు 25 ఎకరాలదాకా అవసరమని చెప్పారు. ఇందులో ఆసెంబ్లీ, మండలి భవనాలతో పాటు స్పీకర్, శాసనసభ కార్యదర్శి, మండలి ఛైర్మన్ నివాసాలు ఉంటాయని తెలిపారు. చట్టసభల నూతన సముదాయం నిమిత్తం ఎర్రమంజిల్ భవనాన్ని కూల్చివేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్, జస్టిస్ షమీమ్ అక్తర్‌ల ధర్మాసనం విచారణ కొనసాగించింది. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) వాదనలు వినిపిస్తూ మంత్రి మండలి ఆమోదం కాసీ సోమవారం సమర్పిస్తామని తెలిపారు. కొత్త ఆసెంబ్లీ భవనం నిమిత్తం ఎంత స్థలం కావాలి, ఎన్ని గదుల సముదాయం నిర్మిస్తున్నారన్న అంశాలపై ఏఏజీ వద్ద సవివర సమాచారం లేదని, దీనిపై స్పష్టత ఇవ్వాలని, ప్రణాళిక ఏదని విచారణకు హాజరైన ఈఎన్‌సీ గణపతిరెడ్డిని ధర్మాసనం ప్రశ్నించింది. ఇంకా సిద్ధం కాలేదని, కొంతసేపు ఆ పనిచేయి ఉన్నాయని ఈఎన్‌సీ చెప్పారు. ధర్మాసనం స్పందిస్తూ ఆసెంబ్లీకి ఎంతస్థలం అవసరమనుకుంటున్నారు? ఎర్రమంజిల్ భవనమున్న 8 ఏకరాలు లేదంటే దాంతోపాటు 35-40 ఎకరాలు సరిపోతుందా అనిఅడిగింది.ఈఎన్‌సీ సమాధానమిస్తూ ప్రస్తుతం సచివాలయం 25ఏకరాల్లో ఉంది, దాదాపు అంతే స్థలం అవసరమనిచెప్పారు. పిటిషనర్లలో ఒకరైన డెక్కన్ ఆర్కియాలజికల్ అండ్ కల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధి కె.జితేంద్రబాబు తరఫున టి.సూర్యమోహన్ వాదనలు విని పించారు. 13వ సబంధన ప్రారంభమైనప్పటి నుంచి ఆస్తి రద్దు చేస్తున్నట్లు సంబంధిత జీవోలో ప్రభుత్వం పేర్కొందని, అంటే సబంధన 13 ఉనికే లేదని, దాని ఆధారంగా తీసుకున్న ఏ నిర్ణయం చెల్లదన్నది ప్రభుత్వ వాదన అని, ఏపీ సాధారణ సబంధనల చట్టంలోని సెక్షన్ 8 పరిధిలోనే ఉందని, దీనికి సమాధానం చెప్పాలని ధర్మాసనం ప్రశ్నించింది. దీనిపై న్యాయవాది స్పందిస్తూ అధ్యనమిరియా చట్టం స్థానంలో హెచ్‌ఎండీఏ ఏర్పాటైందన్నారు. దీనికి సంబంధించి మాస్టర్ ప్లాన్ రూపొందించగా, అందులో 13వసబంధనను చేర్చలన్నారు. మాస్టర్ ప్లాన్‌లోని సబంధనలను మార్చాలంటే పత్రికలలో ప్రకటన జారీ చేయాలని, అభ్యంతరాలను స్వీకరించి, వాటిని పరిశురించాక గెజిట్ జారీ చేయాల్సి ఉందన్నారు. ఇవేవీ చేయకుండా మాస్టర్‌ప్లాన్‌లో సబంధనను మార్చడం సాధ్యం కదన్నారు. సబంధన 13 ఉన్నది మాస్టర్ ప్లాన్‌లో బాగామైపోయిందని, అందువల్ల అది చెల్లదన్న వాదనను అర్థం లేదంది. మాస్టర్‌ప్లాన్‌లలో వారుపర్తు కట్టడాలనుగుర్తించాని చెప్పగా, దానికి సంబంధించిన మ్యాపును సమర్పించాలంటూ ఏఏజీకి ధర్మాసనం సూచిస్తూవిచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

'ఒకే దేశం- ఒకే కార్డు' ప్రయోగం విజయవంతం

- హైదరాబాద్‌లో రేషన్ సరకులు తీసుకున్న ఏపీ వాసులు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ సరకులు తీసుకునేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం పౌర సరఫరాల శాఖలో తీసుకువచ్చిన రేషన్ పోర్టబులిటీ విధానం విజయవంతమైంది. 'ఒకే దేశం- ఒకే కార్డు' విధానాన్ని వచ్చే ఏడాది జూన్‌లోగా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని కేంద్రం నిర్దేశించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలను రెండు క్లస్టర్లుగా ఏర్పాటు చేసి ఆగస్టు 1న తేదీ నుంచి ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేయనుంది. ఈ పథకాన్ని పర్యవేక్షించనికి ప్రధాన కార్యదర్శి వైజ్ఞన్‌గా రాష్ట్ర ఆపెక్స్ కమిటీని, పౌర సరఫరాల శాఖ కమిషనర్ వైజ్ఞన్‌గా రాష్ట్ర ప్రాజెక్టు ఈ-మిషన్ బృందాన్ని కేంద్రం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా శుక్రవారం హైదరాబాద్ పంజాగుట్ట లోని రేషన్ దుకాణం నంబరు: 1677750లో ఏపీలోని రాజమహేంద్రవరానికి చెందిన ఈశ్వర్‌రావు, విశాఖ పట్నం జిల్లా యలమంచిలికి చెందిన అప్పారావు రేషన్ సరకులు తీసుకున్నారు. పోర్టబులిటీ ట్రయల్ రన్ విజయవంతం కావడం పట్ల పౌరసరఫరాల శాఖ కమిషనర్ అకున్ సబర్వాల్ హర్షం వ్యక్తం చేశారు. "రాష్ట్రంలోని 2.82కోట్ల లబ్ధిదారులు ఎక్కడున్నావైనా సరకులు తీసుకునేందుకు వీలుగానే రాష్ట్రంలోని 17 రకాల రేషన్ సరకులను ఏప్రిల్ 1న ఈ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చాం. ఇప్పటివరకు 2.07 కోట్ల మంది లబ్ధిదారులు ఈ విధానంలో సరకులు తీసుకున్నారు. హైదరాబాద్‌లో 42 లక్షలు, మేడ్చల్‌లో 29 లక్షలు, రంగారెడ్డిలో 18 లక్షలు, నిజామాబాద్‌లో 10 లక్షలు, వరంగల్‌లో 9 లక్షల మంది సరకులు తీసుకున్నట్లు నమోదైంది. ఆహార భద్రత చట్టం కింద కేంద్రం గుర్తించిన లబ్ధిదారులకు మాత్రమే ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది" అని కమిషనర్ వెల్లడించారు. రాష్ట్రంలో 54 లక్షల మంది ఈ సౌకర్యానికి అర్హులని తెలిపారు. కేంద్రం నిర్దేశించిన ధరల ప్రకారం బియ్యం, గోధుమలు, చిరు ధాన్యాలను రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తామని వివరించారు. జీవనోపాధి కోసం వలస వచ్చినవారికి ఇది మేలు చేస్తుందన్నారు.

హైదరాబాద్‌లో రెండో విమానాశ్రయం అవసరం

ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ గురుప్రసాద్ మహాపాత్ర

ఈనాడు, దిల్లీ: దిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరుల్లో రెండో విమానాశ్రయం రావాల్సిన అవసరం ఉందని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ గురుప్రసాద్ మహాపాత్ర తెలిపారు. ఆయన శుక్రవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఆధ్యష్టవశాత్తు బెంగళూరు, హైదరాబాద్ విమానాశ్రయాల్లో కాలిపెట్టిన భూమి అందుబాటులో ఉన్నందున అభ్రిడ మరో విమానాశ్రయం నిర్మించాల్సిన అవసరం లేకుండానే రెండో రన్‌వేలు నిర్మించుకోవచ్చని చెప్పారు. బెంగళూరులో ప్రస్తుతం రెండో రన్‌వే నిర్మాణానికి ప్రణాళిక రూపొందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో చిన్న విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని అభ్రిడ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు గురుప్రసాద్ మహాపాత్ర ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అందుకోసం తమను కన్సల్టెన్సీగా ఉండమని కోరిందన్నారు. వారు గుర్తించిన నాలుగైదు స్థలాలను తమ సందర్శించి వచ్చామని, ఆ విమానాశ్రయ అభివృద్ధికి అవసరమైన సాధ్యాసాధ్యాలపై త్వరలోనే నివేదిక తయారుచేసి ఇస్తామన్నారు. ప్రస్తుతం ఆరు విమానాశ్రయాల ప్రైవేటీకరణ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, త్వరలో మరిన్ని విమానాశ్రయాలను ప్రైవేటీకరించేందుకు కన్సల్టెన్సీలను నియమించామని చెప్పారు. సంవత్సరానికి 15 లక్షల ప్రయాణికులు రాకపోకలు సాగించే విమానాశ్రయాలన్నింటినీ ప్రైవేటీకరించాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. మలిదశలో 25 ఎయిర్‌పోర్టులను ప్రైవేటీకరించాలని యోచిస్తున్నామని, అందులో విజయవాడ, తిరుపతి ఉండొచ్చన్నారు. ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణ జరిగిన వ్యుడు అంతకు ముందున్న ఉద్యోగులే కొంతమందిని కొత్త యాజమాన్యం తీసుకోనేలా ఒప్పందంలో షరతులు ఉంటాయని తెలిపారు.

సింగరేణి లాభాలు రూ.1766 కోట్లు

బోనస్‌పై త్వరలో సీఎంకు వినత: సీఎండీ శ్రీధర్

ఈనాడు, హైదరాబాద్: గత ఆర్థిక సంవత్సరం(2018-19)లో రూ.1766 కోట్ల లాభాలను ఆర్జించినట్లు సింగరేణి సంస్థ ప్రకటించింది. సింగరేణి పాలక మండలి సమావేశం శుక్రవారం సంస్థ ప్రధాన కార్యాలయంలో సీఎండీ శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. అంతకుముందు ఏడాది సాధించిన లాభం రూ.1177 కోట్ల కన్నా మరో 50 శాతం వృద్ధి సాధించినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ఏర్పడక ముందు 2013-14లో రూ.418.74 కోట్ల లాభాలు రాగా ఇప్పుడు 1766 కోట్లకు పెరిగాయన్నారు. ఇలా 322.74 శాతం వృద్ధిని దేశంలో ఏ నవరత్న సంస్థ కూడా గత అయిదేళ్లలో సాధించలేదన్నారు. దీనితో రిజర్వు స్థాయిలో 6.44 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి రూ.25828 కోట్ల అమ్మకాలను జరిపినట్లు చెప్పారు. లాభాల్లో కార్మికులకు చెల్లించాల్సిన బోనస్‌పై త్వరలో సీఎం జేఆర్‌ను నివేదిస్తామన్నారు. కొత్త గనుల పనులకు పాలకమండలి ఆమోదించింది. ఇందన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణారావు, బొగ్గు శాఖ ఉప కార్యదర్శి ఎస్.ఎల్.స్వామి పాల్గొన్నారు.

Admission Guidance
MBBS - BDS
MBBS-UP TO FEE 45 LAKHS
Ag.B.Sc.-M.Sc (Agri)
GURU MITHRA, DSNR, HYD
(9553470170, 8790511616

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ, ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్
(ఆ.సం. AMC/KNA/DCO/2016/122)
కోస్ 24, 54-16-3/3, ఫ్లాట్ నం.4వ, రోడ్ నం.3, యాంత్ర గార్డెన్స్, లయోలా కాలేజ్ వయస
Ref : 9/EC/2019 Date : 26.07.2019
పాటా కొనుగోలు కొరకు దరఖాస్తు ఆహ్వానం
పై సొసైటి వారు ప్రభుత్వభూమిలో ఆసన్నపై నిర్మాణం చేయుచున్న " శ్రీనివాసపురం" ప్రభుత్వ ఉద్యోగుల కొరకు సహకార సంఘం ద్వారా కొనుగోలు కొరుట ఆంధ్రప్రదేశ్‌లో చివరి ఉంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

లే-అవుట్ అభివృద్ధి చేయుచున్న ప్రదేశం	నగర్ధల రాజధాని అమరావతికి శాశ్వత సెక్రటేరియట్, అసెంబ్లీ, హైకోర్టు, ఉన్నతస్థాయి సంస్థలకు దగ్గరలో (కేవలం 11 KMలలో) ఉండుటకు- హైదరాబాద్ జాతీయ రహదారికి 2 కిలోమీటరు దూరంలో, ఇబ్రహీం పట్నం రైల్వే స్టేషన్‌కు 10 కి.మీ. ప్రయాణ దూరంలో గ్రామ మహానీయ పేరిట 'పల్ల రాజేశ్వర్ రెడ్డి' ప్రభుత్వ ప్రతిభావంత ఫ్యూచర్ సిటీ లేఅవుట్ ప్రక్కన ఈ ప్రాజెక్టు.
ప్రతిపాదిత లే-అవుట్ విస్తీర్ణం	మొత్తం 73.31 ఎకరాల భూమిని ఇబ్రహీంపట్నం రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్దనున్న పూర్తి కాబడి APCRDA వారిచే లే ఆవుట్ అనుమతి పొందిన భవనాన్ని నిర్మించి ఇవ్వడమే కాకుండా భవనాన్ని నిర్మించి ఇవ్వడం జరుగుతుంది.
మొత్తం ప్లాట్లు & ప్రస్తుత సభ్యులకు కేటాయింపగా మిగిలిన ప్లాట్లు	మొత్తం లేఅవుట్ ప్లాట్లు 843 మినిమమ్ 58 ప్లాట్లు (ప్లాట్ 165, 241, 300, 401 చదరపు గజాలు - వీటిలో 400 చ.గ. ప్లాట్ ప్లాట్లు గెజిటెడ్ అధికారుల కొరకు) First Come - First Serve పద్ధతిలో కేటాయించబడును.
ప్లాటు ధర	చ.గ. కి రూ.7,750/- రూ (No Loss- No Profit పద్ధతిలో) ఇన్ ఆఫీసర్ల ఖర్చులతో సహా) రిజిస్ట్రేషన్ చార్జీలు అదనం.
చెల్లింపువిధానం & రిజిస్ట్రేషను సమయం	(i) రూ. 1500/-లు చెల్లింపు సభ్యత్వం సొంతం (ii) ఎంపికను ప్లాట్ ప్లాటు మొత్తం ధరలో 40% లను 15 రోజుల్లోగా చెల్లించాలి (iii) మిగతా 60% లను 45 రోజుల్లోగా సమర్పించాలి (iv) మినిమమ్ ప్లాట్ల రిజిస్ట్రేషను సమయంలో (సుమారు మూడు నెలల్లో) (v) ఖాళీ స్థలం వద్దనే ప్లాట్ ప్లాటు తదుపరి మెత్తం సభ్యులుకి అనగా సభ్యులలో ప్లాటు చెల్లుబాటు అవుతుంది. APCRDA వారి ముంది ఏ ఇబ్బంది ఉండదు.
బ్యాంకు లోన్ సదుపాయం	ప్లాట్ విలువ మరియు ఆంధ్రా బ్యాంక్ వారి నుండి లోన్ సదుపాయం కలదు.
దరఖాస్తు చేయుటకు అర్హులు	కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదీనపు, ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్టేషన్ సంస్థలు, మరియు కార్పొరేషన్ల ఉద్యోగులు, BSNL, రైల్వేస్, రైల్వే స్టేషన్లు, బ్యాంకులు, UG మెంబరు, ఆ.ప్ర. రాష్ట్రంలో నివసిస్తు ఎవరి వివరాలు పొందిన వైనాకు కూడా అర్హులే.
సొసైటికి చెల్లింపులు	చెక్కులు / డి.డి.లు / RTGS/NEFT ద్వారా మాత్రమే చెల్లించాలి. నగదు స్వీకరించబడదు.

ఇతర వివరములకు సెల్: 91006 66219 - 91006 66208 - 9100666213 & 0866-2452129 ద్వారా గాని e-mail : housing.emp@gmail.com, www.aphousingsociety.com లేదా స్వయంగా పై ఆఫీసు సంప్రదించగలరు.
సం/- సెక్రటరీ

ఈనాడు

వ్యక్తి స్వేచ్ఛపై ఉగ్రనేత్రం

ఉగ్రవాద విషవృక్షవ్యాప ఉపఖండమంతా దట్టంగా పరచుకొన్నా దాని ఉసురుతీసే నిర్దిష్ట చట్టమేదీ లేకుండానే ఆ మహమ్మారిపై ఒంటరిపోరు చేస్తున్న దేశం మనది. ఏనాడో ఇందిర జమానా నాటి చట్టవ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టానికి అవసరానుగుణంగా తాలింపులు పెడుతూ పడిపోనేళ్లుగా ఇండియా ఉగ్రవాదంపై పోరాటం సాగిస్తోంది. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించేందుకు మన దర్యాప్తు సంస్థల్ని శక్తిమంతం చేయాల్సి ఉందంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రతిపాదించిన సవరణబిల్లు మొన్న బుధవారం లోక్‌సభామోదం పొందింది. ఉగ్ర కార్యకలాపాల్లో పాల్గొంచు కానే వ్యక్తుల్ని, యువజనాన్ని రెచ్చగొట్టి ఆ రొంపిలో దింపేవారిని, ఉగ్రవాదులకు సహాయపడుతూ నిధులందించేవారిని ఉగ్రవాదులుగా గుర్తించాలన్న చట్టసవరణపై తీవ్రాందోళన వ్యక్తమవుతోంది. అమెరికా, చైనా, ఇజ్రాయెల్, ఐరోప దేశాలతోపాటు పాకిస్థాన్‌లోనూ ఆ తరహా అధికరణలున్నాయని అమిత్ షా నచ్చజెప్పుచూసినా, మానవ హక్కుల హననం ముప్పును ప్రస్తావిస్తూ సామాజికం గానూ వ్యతిరేక గళాలు దీర్ఘశ్రుతిలో వినిపిస్తున్నాయి. యాసిన్ భట్కల్‌ను ఉగ్రవాదిగా ముందే ప్రకటించి ఉంటే, 12 ఉగ్రదాడుల నుంచి దేశాన్ని రక్షించగలిగి ఉండేవారమంటున్న అమిత్ షా- ఏ వ్యక్తిస్తైనా ఉగ్రవాదిగా ప్రకటించే ముందు సుప్రసిద్ధ ప్రక్రియను పాటిస్తామని భరోసా ఇస్తున్నారు. తాజా బిల్లును దుర్వినియోగం చేసే ప్రసక్తి లేదంటూనే, అర్బన్ మావోయిస్టుల(పట్టణాల్లోని మావోయిస్టు సానుభూతిపరుల) సహా దేశ భద్రత సార్వభౌమత్వా లకు భంగకరంగా వ్యవహరించే ఎవరినీ దర్యాప్తు సంస్థలు ఉపేక్షిం చబోవనీ హెచ్చరించారు. నిర్దుండం, బెయిలు నిబంధనలోనే ఏ మార్పులూ చేయనందున ఏ వ్యక్తి ప్రాథమిక హక్కులకూ భంగం వాటిల్లబోదని మంత్రివర్యులు చెబుతున్నా కొన్ని మౌలిక ప్రశ్నలు తలెత్తక మానవు. కోర్టు నిర్ధారిస్తేగాని ఏ నిందితుడూ అపరాధి కాని దేశంలో వ్యక్తులపై దర్యాప్తు దశలో ప్రయోగించే ఉగ్రవాద ముద్ర వేయడం దేనికబుు. ప్రజాస్వామ్య దేశంలో భిన్నాభిప్రాయాలు కలిగి ఉండటమే మహోపరాధమై వ్యక్తిస్వేచ్ఛ నెత్తిన కత్తిలా కరకుచట్టం వేలాడుతుండటాన్ని జనస్వామ్యవాదులు జీర్ణించుకోలేకపోతున్నారు!

ఇండియాను మోకరిల్లజేయడం ఎవరివల్లా కాదన్న ఊక దంపుడు ఉద్ఘోషలతో కాంగ్రెస్ పార్టీయే ఒకటి కాదు రెండుసార్లు- ఉగ్ర వాద నిర్మూలన చట్టాలకు చాప చుట్టేసింది. ఉగ్ర నరవ్యామ్రాల కోరలు పెరికేలా 'టాడా' సమర్థ వినియోగంపై దృష్టి సారించాల్సిన కాంగ్రెస్ పార్టీ 1995లో దాన్ని మురిగిపోనిచ్చింది. దాని స్థానే 'పోటా'కు వాజ్‌పేయి సర్కారు ప్రాణప్రతిష్ఠ చేసినా, 2004లో దానికీ కాంగ్రెస్ పార్టీయే చెల్లుకొట్టింది. ఉగ్రవాదాన్ని ఉడ్చేయడానికి తెచ్చిన చట్టాలు అమాయకుల ఉసురుతీసుకొంటున్నాయంటూ 1967నాటి చట్టవ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టంలో ఉగ్ర నిబంధనలు చేర్చడం ద్వారా- నేరుగా సాగాల్సిన యుద్ధాన్ని నీరుగార్చింది. 2004, 2008, 2012 సంవత్సరాల్లో ముమ్మార్లు యూపీఏ ప్రభుత్వమే ఉగ్రనిబంధనలకు సవరణలు చేసినా, మన్మోహన్ సింగ్ జమానా అంతా నెత్తుటి కుంపట్ల సంతగానే తెల్లారిపోయింది. కేంద్రంలో ఎన్‌డీఏ రాక దరిమిలా సీమాంతర ఉగ్రవాదాన్ని గట్టిగా కట్టడి చెయ్యగలిగినా, దేశీయంగా మావోయిస్టు హింస సగం మాత్రమే తగ్గుముఖం పట్టింది. 2009-18 నడుమ 13,751 ఘట నల్లో భద్రతా సిబ్బంది సహా 4,647 మంది ప్రజలు కడతేరిపోయా రంటున్న కేంద్రం- అర్బన్ మావోయిస్టులను ఏ మాత్రం ఉపేక్షిం చేది లేదంటోంది. ఆర్థిక తోడ్పాటునూ ఉగ్రవాద పరిధిలోకి చేర్చ డంతో- బయట నుంచి ఎవరైనా డబ్బులు పంపినే, అవి ఉగ్ర కార్య క్రమాల కోసమేనని వారికి తెలిసే ఉంటుందన్న సందేహంతో దర్యాప్తు బృందాలు వేటాడే ప్రమాదాన్ని మానవ హక్కుల సంఘాలు శంకిస్తున్నాయి. ఏమైళ్లో శిక్ష విధించే స్థాయిలో చట్టాలకి పెట్టిన పదును వ్యక్తిస్వేచ్ఛను బలిపీఠం మీదకు నెట్టేయనుందన్న ఆందోళన కలవరకారకమవుతోంది!

అత్యుత్తమ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉగ్రవాదాన్ని ఎదు ర్కోవడంలో, జాతిభద్రతకు సంబంధించిన దర్యాప్తులో కొత్తపుం తలు తొక్కుడమే తన 'విజన్' అని పేర్కొన్న జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) 2009లో ఆవిర్భవించింది. పోనుపోను ఉగ్ర కేసుల దర్యాప్తు బాధ్యతలు పెరుగుతున్నా ఎన్‌ఐఏలో 57మంది డీఎస్పీలకు గాను 29మంది, 106మంది ఇన్‌స్పెక్టర్లకు 90మందే ఉండటం నిర్మాంతపరుస్తోంది. డీఎస్పీలపై కేసుల భారం దృష్ట్యా ఇన్‌స్పెక్టర్లకూ శిక్షణ ఇచ్చి వారిచేత కేసుల దర్యాప్తు సాగింపజేస్తా మని సర్కారు చెబుతోంది. ఉగ్రవాదంతో ముడివడి ఉన్న ఆస్తుల్ని స్వాధీనపరచుకోవాలంటే, దర్యాప్తు అధికారి ఆయా రాష్ట్రాల పోలీస్ డైరెక్టర్ జనరల్ అనుమతి పొందాల్సి ఉండేది. తాజా సవ రణతో ఎన్‌ఐఏ డైరెక్టర్ జనరల్ అనుమతి సరిపోతుందనడం- సమాఖ్య స్ఫూర్తిని కదలబార్చేలా ఎన్‌ఐఏ పరిధిని విస్తరించినట్ల భుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి! కరకు నిబంధనలు కూర్చిన ఏ చట్టమైనా మానవ హక్కులను కర్కశంగా తొక్కిపట్టిన దృష్టాంతాలెన్నో పోగపడిన దేశం మనది. 'ఎప్పుడు ఏ పొరుది స్వాభిమానం గాయపడినా, నాగరికత వెనకడుగు వేసినట్టే... అలాంటి ప్రతి సందర్భంలోనూ మానవతా పతాకాన్ని ఆవనతం చెయ్యాల్సిందే'నని రెండు దశాబ్దాల క్రితం సుప్రీంకోర్టు స్పష్టికరిం చింది. సైనిక దళాల ప్రత్యేక అధికారాల చట్టం వంటిది ఎంతగా దుర్వినియోగం అవుతున్నదీ నడుస్తున్న చరిత్రే! ఉగ్రవాద మూలా లపై వేటు పడాలన్న దాంట్లో మరోమాట లేకపోయినా, తాజా నిబంధనలు దుర్వినియోగమైతే భారత రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన మౌలిక హక్కులపై గునపం పోటు పడ్డట్లే! ఆ దుస్థి తిని, నిబంధనల దుర్వినియోగాన్నీ అరికట్టే పటిష్ఠ యంత్రాంగా నికీ చట్టంలో వేటుపెట్టడం నేటి అవసరం!

డాక్టర్ ఎన్.అనంత్

అప్పుల ఆర్థికం అభివృద్ధికి ఆటంకం

సార్వభౌమ బాండ్ల రూపంలో విదేశీ రుణాలు సేకరించాలని ఈ ఏటి బజ్జెట్‌లో భారత ప్రభుత్వం చేసిన ప్రతిపాదన దిన్న రాజకీయ వర్గాల విమర్శలకు గురవుతోంది. కొందరైతే ఈ పద్ధతిలో నిధులు సేకరించడం జాతి వ్యతి రేక చర్య అని విమర్శిస్తున్నారు. మరి కొందరు సార్వభౌమ బాండ్ల విషయంలో ఆరితూరి అడు గులు వేయాలని హితవు పలుకుతున్నారు. దేశాభివృద్ధికి ప్రభుత్వం రుణం తీసుకోక తప్పదు కాని, రుణ పరిమాణం పెరిగిపోతే ఎలా? ఇది ప్రతి శీయులా ఇక్కడ ముఖ్యం. వెనకాముుపూ చూసుకోకుండా ఎడా పెడా బారీ అప్పులు చేయడం మంచిదే కాదో తెల్సుకోవడం అంతకన్నా కీలకం. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇంతవరకు మనం తీసుకున్న స్వదేశీ, విదేశీ రుణాలు రూ. 84 లక్షల కోట్లను మించిపోయాయి. అందులో విదేశీ రుణాలు అయిదు లక్షల కోట్ల రూపాయలకు కాస్త ఎక్కువ. స్వదేశీ రుణాలు రూ. 70 లక్షల కోట్ల పైచి లుకు. ఇకపై తన వార్షిక రుణ సేకరణలో 10 శాతాన్ని విదేశీ బాండ్ల మార్కెట్ నుంచి సేకరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. తదవకు 300-400 కోట్ల డాలర్ల చొప్పున ఈ ఏడాది మొత్తంగా 1,000 కోట్ల డాల ర్లను (రూ. 70,000 కోట్లను) సేకరించ దలిచింది. ఈ నిబంధన 20 ఏళ్ల దీర్ఘ కాలిక బాండ్ల రూపంలో సేకరిస్తుంది.

భద్రతకు ప్రమాదం

ఇంతవరకు భారత ప్రభుత్వం బాండ్ల రూపంలో తీసుకున్న రుణాల్లో 13.33 శాతాన్ని 20 ఏళ్లు, అంతకు మించిన కాలావధిలో, 28.37 శాతాన్ని 5-10 ఏళ్లలో తీర్చవలసి ఉంది. అంటే మొత్తం బాండ్లలో 42 శాతాన్ని వచ్చే ఐదు మించిన కాలావధిలో తీసు కున్నట్లన్న మాట. ఇది కలవరపరిచే అంశమే. ప్రస్తుతం భారత్ తీసు కున్న రుణాల్లో 93 శాతం రుణాలు స్వదేశీయుల నుంచి తీసుకున్నవే. 2018 మార్చి నాటికి మన దేశానికి రుణాల స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 2.9 శాతానికి సమానం. ఈ తరహా రుణాల్లో 68.4 శాతం బహుళపక్ష సంస్థల నుంచి తీసుకోగా, 31.6 శాతం ద్వైపాక్షిక సంస్థల నుంచి తీసుకు న్నవి. ఇంతవరకు బాండ్ మార్కెట్ నుంచి తీసుకున్న రుణాలే లేవు. బహుళపక్ష ద్వైపాక్షిక రుణాలను దీర్ఘకాలికంగా తక్కువ వడ్డీ రేట్లకు సేక రించారు. 34 శాతం విదేశీ రుణాలను ఐబీఎఫ్ సెకండ్ క్వార్టర్ రైట్స్ (ఎస్డీఆర్) రూపంలో తీసుకుంటే, 36 శాతాన్ని డాలర్ రుణాలుగా, 25 శాతాన్ని జపనీస్ యెన్‌లుగా, 4.8 శాతాన్ని యూరోలలో, 0.2 శాతం రుణాలను ఇతర కరెన్సీలలో తీసుకున్నారు. ఇవి చీటికి మాటికి వడ్డీ పెరిగిపోయే కావు కాబట్టి వాటితో ప్రమాదం లేదు. కానీ, ఇకపై బాండ్ మార్కెట్ నుంచి రుణాలు తీసుకుంటే భద్రతకు సీల్లదులుకోవలసి వస్తుంది.

ప్రస్తుతం స్వదేశంలో కుబుంభులు, ప్రభుత్వ డ్రైవేటు సంస్థలు పొదుపు చేస్తున్న మొత్తంలో 80 శాతాన్ని ప్రభుత్వమే రుణాలుగా తీసుకొంటూ, అతిపెద్ద రుణ గ్రహీతగా నిలుస్తోంది. దీంతో డ్రైవేటు రంగ సంస్థలకు రుణాలు అందక కొత్త ప్రతిపాదనలు, వ్యాప కాల్లో పెట్టుబడులు పెట్టలేకపోతున్నాయి. కొన్నేళ్ల నుంచి డ్రైవేటు పెట్టుబడులు క్షీణించడానికి దారి తీస్తున్న కారణమిదే. పారు బాకీలతో వుుడి మునిగిన ప్రభుత్వ రంగ బ్యాంకులు మౌలిక వసతుల రంగానికి కాని, పారిశ్రామిక రంగానికి కానీ కొత్త రుణాలు ఇవ్వలేకపోతున్నాయి. పలితంగా జీడీపీ వృద్ధి రేటు మందగిస్తోంది. అందువల్ల ప్రభుత్వ అవసరాలకు విదేశీ రుణాలు తీసుకుంటే, స్వదేశంలో డ్రైవేటు రంగానికి నిధుల ల భ్యత మరుగుతుందని సర్కారు భావిస్తోంది.

ప్రస్తుతం విదేశాల్లో చాలా స్వల్ప వడ్డీకి రుణాలు దొరుకుతు న్నాయి కాబట్టి ఆఫ్రుడి నుంచి నిధులు తెచ్చుకోవడం మంచిదనే వాదన బలంగా వినిపిస్తోంది. దీనికితోడు అమెరికా ఫెడరల్ రిజర్వు తనకు వడ్డీరేటును పెంచే ఉద్దేశం లేదని ప్రకటించ డంతో చౌకగా డాలర్ రుణాలు లభిస్తున్నాయి. కాబట్టి సార్వభౌమ బాండ్ల ద్వారా నిధుల సమీకరణకు ఇదే సరైన సమయమని ప్రభుత్వం భావిస్తోంది. నేడు 3.5 నుంచి నాలుగు శాతం వడ్డీకి వచ్చే డాలర్ రుణాలపై కాండ్ల ద్వారా రుణ సమీకరణ చేయవచ్చు. కరెన్సీ రేటు హెచ్చుతగ్గులపై హెడ్జింగ్ (నష్టభయ నివారణ) చేస్తే మరి రెండు శాతం వడ్డీ

రెండంచుల కత్తి - విదేశీ రుణాలు

అదనంగా చెల్లించాల్సి వస్తుంది. ఏతావతా భారత ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితుల్లో అంతర్జాతీయ పిపణిలో విడుదల చేసే బాండ్లపై ఆరు శాతం దాకా వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. భారత్ ఇంతవరకు తీసుకున్న అప్పులపై సగటున 7.85 శాతం వడ్డీ చెల్లిస్తోంది కనుక సార్వభౌమ బాండ్ల ద్వారా ఇదే తగిన సమయమనే వాదన ఉంది. కానీ, విదేశీ రుణాలపై వడ్డీ రేట్లు ఎప్పుడు ఎలా మారతాయో ఊహించలేం. మరో విషయమే మంటే, విదేశీ రుణాలను తీసుకోవడంలో భారత్ ముందటి నుంచీ పాటిస్తూ వచ్చిన సంయమనం ఇటీవల సడలింది. ఉదాహరణకు 2011-12 నుంచి 2015-16 వరకు విదేశీ రుణ పరిమాణం పెద్దగా పెరగ లేదు. 2011-12లో 3.22 లక్షల కోట్లకు పైగా ఉన్న విదేశీ రుణాలు 2014-15నాటికి రూ. 3.66 లక్షల కోట్లకు మాత్రమే పెరిగాయి. రమురాం రాజన్, ఉర్జిత్ పటేల్ వంటివారు రిజర్వు బ్యాంకు గవర్నర్లుగా నియమి తులైనప్పుడు నుంచి ఈ రుణ పరిమాణం పెరగసాగింది. వారికి ముందు కేంద్ర ఆర్థిక శాఖ, రిజర్వు బ్యాంకులలోని విధానకర్తలు విదేశీ రుణాలకు దూరంగా ఉండేవారు. ముఖ్యంగా విదేశీ రుణాల వల్ల 1991లో ఆర్థిక యాసియాలో, 1997-98లో రష్యాలో దివుకుబడిన ఆర్థిక సంక్షోభాలను చూశాక స్వదేశంలోనే రుణ సేకరణకు అంతశుుమయ్యారు. ప్రైవేటు కంపెనీలు విదేశాల్లో తీసుకునే వాణిజ్య రుణాలను కట్టడి చేశారు. భారీ కంపెనీలనూ చాలా కొద్ది శాతం విదేశీ రుణాలు తీసుకోవడానికి అనుమతించే వారు. దానికీ ఎన్నో షరతులు విధించేవారు. విదేశీ కరెన్సీ మారక విలువ వల్లో హెచ్చుతగ్గుల వల్ల అనేక దేశాలు ఆతలాకుతలమైనా భారత్ మాత్రం ఆ దుస్థితి నుంచి తప్పించు కుందంటే కారణం- మన ప్రభుత్వం, సంస్థలు రూపాయల్లో రుణాలు తీసుకో వడమే. ఏదిఏమైనా విదేశీ వాణిజ్య రుణాల వల్ల దుష్ప్రభావం ఏడైనా ఉంటే, అది అయిదు నుంచి ఏడేళ్ల వరకు కనిపించదు. ఆలోపే మన ఇల్లు చక్కదిద్దుకోవడం మంచిది. ప్రస్తుతం ఆమోదిత ప్రభుత్వం 30 ఏళ్లకు మూడు శాతం వడ్డీకి మార్కెట్ నుంచి రుణాలు సేకరిస్తోంది. ఇతర ప్రధాన దేశాలూ అంతే. భారత్ ఇంతకన్నా ఎక్కువ వడ్డీ చెల్లిస్తుంది కాబట్టి, మన బాండ్లను విదేశీ సంస్థలు జోరుగా కొనుగోలు చేయవచ్చు.

నప్ప భయాలు

కరెన్సీ విలువలో హెచ్చుతగ్గులు దేవు అప్పులను తీర్చాల్సివచ్చేటప్పుటికి గుది బండెట్టి, మన ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఈ ముప్పు సరిగ్గా ఎప్పుడు వర్చిపడుతుందో అంచనా వేయడం కష్టం. భారత్ ప్రతి ఏటా కరెంటు ఖాతా లోటును ఎదుర్కొంటూనే ఉండటం, చమురు దిగు మతులపై భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని వెచ్చించాల్సి రావడం మన ఆర్థిక వ్యవస్థకు నిత్య సమస్యలుగా తయారయ్యాయి. పలితంగా దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను సరిగ్గా అంచనా వేయలేకపోతున్నాం. 2018-19లో ఆస్తి రూపాయి పెట్టో ఉత్పత్తుల దిగుమతులపై భారత్ దాదాపు తొమ్మిది లక్షల కోట్ల రూపాయలు వెచ్చించింది. చమురు ధర పెరిగినప్పుడల్లా భారత్ కరెంటు ఖాతా మూడా మిన్నంటుతుంది. మన దేశ ఆర్థిక ఆరోగ్యాన్ని చమురు ధరలు తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఇది విదేశీ రుణాల పెల్లింపు స్థోమతను అసిశ్చితం చేస్తోంది.

స్వదేశంలో జరిగిన పరిణామాలు కావవ్పు, విదేశీ పరిణామాలు కావవ్పు- ఏవైనా సరే రూపాయి విలువ పతనోన్ముఖతకి దారితీ యవచ్చు. అదే జరిగితే సార్వభౌమ బాండ్ల రూపంలో మనం తీసుకున్న అప్పు భారం విపరీతంగా పెరిగిపోతుంది. ప్రస్తుతం మన జీడీపీలో అప్పుల శాతం తక్కువే అయినా, అది ఎల్లకాలం కొనసాగకపోవచ్చు. మన ఆర్థికవిపత్తి రేటు మందగించినప్పుడు స్థానిక కరెన్సీ విలువ పతనమై జీడీపీలో రూపాయ శాతం కట్టుక పుంటుంది. 1997లో ఆగ్నేయాసియా దేశాల్లో జరిగింది ఇదే. చేసిన అప్పులు తీర్చలేక ఎగవేసే దేశాలు అంతర్జాతీయంగా అంజలుు గురవుతాయి. 2010లో ఆర్థికవేనకు ఇలాంటి అనుభవమే ఎదు రైంది. కాబట్టి మోదీ సర్కారు ఎడాపెడా అప్పులు చేయడం మాని, క్రమంగా వాటిని తగ్గించే మార్గం చూడాలి. కేవలం ఓట్ల కోసం రాయితీలు ఇచ్చే అలవాటు వదిలించుకోవాలి. ఈ ప్రమంచంలో ఏదీ ఉచితంగా రాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలూ గ్రహిం చాలి. ఏ దేశమూ అప్పులతో అభివృద్ధి సాధించలేదు. అప్పులను ఆస్తులుగా మార్చుకున్నప్పుడు మాత్రమే విజయం సిద్ధిస్తుంది.

(రచయిత- ఆర్థిక, సామాజిక రంగ నిపుణులు)

కఠిన నిబంధనలతో కష్టాలు

అంతర్జాతీయ బాండ్ మార్కె ట్లలో పెట్టుబడులు పెట్టేవారు తమ సొమ్ము విషయంలో చాలా కరాఖండీగా ఉంటారు. బాండ్ల రూపంలో తమ నుంచి అప్పు తీసుకున్న ప్రభుత్వ విత్త లోటును గట్టిగా నియం త్రించి తమ బాకీని చెల్లించాల ని పట్టుబడతారు. ప్రభు త్వాలు సామాజిక సంక్షే మంపై, మౌలిక వసతులపై వ్యయాన్ని తగ్గించైనా విత్తలోటును అదుపు చేయా లంటారు. పొరులను మాట్లి అయినా తమ అప్పు తీర్చాలని డిమాండ్ చేస్తారు. గడచిన ఇరవై ఏళ్లలో అర్జెం టీనా, గ్రీస్, ఐబలీలు ఇలాంటి చేదు అను భవాలను చవిచూశాయి. భారత్ దీన్ని గుర్తెరిగి ప్రవర్తించాలి.

అప్పుల భారంపై అర్జెంటీనా ప్రజల నిరసన

అడుగడుగునా క్రియాశీల దార్శనికత

ప్రధాని మోదీ యాభై రోజుల పాలన

అభివృద్ధి పథంలో భారత్‌ను కొత్త మలుపు తిప్పేం దుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ప్రభుత్వం విలక్షణ చర్యలతో పురోగమిస్తోంది. యాభై రోజుల మోదీ పాలన తీరును విశ్లేషిస్తే, జాతి నిర్మాణ క్రతువులో ఎన్డీయే-2 సర్కారు కనబరిచిన తిరుగులేని చొరవ ప్రస్ఫుటమవుతుంది. పురోభివృద్ధి సాధనలో దేశాన్ని మరో మెట్టు పట్టించగల ప్రభుత్వ దార్శనికత తేటతెల్లమవుతుంది. యాభై రోజుల వ్యవధి లోనే అనేక అంశాలపై చేగంగ స్పందించి వందలాది నిర్ణయాలు వెల్లడించిన మనత ఈ సర్కారుకు దక్కు తుంది. 'జనప్ర భుత్వం-గరిష్ఠ పాలన' సూత్రానికి అడుగడుగునా కట్టుబాటు దాటుతూ ప్రభుత్వం అడు గులు వేస్తోంది. మోదీ ప్రభుత్వం 2022, 2024 సంవ త్సరాలను కీలకమైన మైలురాళ్లుగా నిర్దేశించుకొంది. భారత్ స్వాతంత్ర్యం సాధించి 2022నాటికి 75 ఏళ్లు నిండుతాయి. 2024 అన్నది సార్వత్రిక ఎన్నికల్లో ప్రజావి ళ్ల ప్రభుత్వానికి ఇచ్చిన అయిదేళ్ల గడువు ముగిసే ఏడాది. భారతమని పూర్తిస్థాయిలో అన్ని వర్గాలకూ సమధిక భాగస్వామ్యం కల్పించాలని, ఆ క్రమంలో వెలివిరిసే అవకాశాలను ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది. దేశంలోని పేదలు, రైతులు, కార్మికుల ఉన్న రణ, యువతకు ఉపాది అవకాశాల విస్తరణ ద్వారా సామాజక భద్రతకు అమిత ప్రాధాన్యమివ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. శాంతి భద్రతలను సవ్వడపలలో నడిపి; మధ్యతరగతి ప్రజలు, వ్యాపారుల జీవన స్థితి గతులను నాణ్యంగా పిరిచిడ్డి- దేశాన్ని అయిదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న మోదీ ప్రభుత్వ సమున్నతాశయం యాభై రోజుల పాలన ప్రతి చర్యలోనూ ప్రతిఫలించింది.

రైతు అనుకూల విధానాలు

రైతు సంక్షేమమే తొలి ప్రాధమ్యంగా ఈ సర్కారు ముందుకు సాగుతోంది. అందుకే ఏటా 'ఇన్‌పుట్ సబ్సిడీ' కింద ఆరు వేల రూపాయలు మంజూరు చేసే 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' యోజన పరిధిలోకి 14 కోట్ల రైతులను తీసుకువచ్చారు. రైతులందరినీ పింఛను పథకం లబ్ధిదారులుగా తీర్చాలందారు. ఉత్పత్తికి తగిన గిట్టుబాటు ధర అందించాలన్నది నలభై ఏళ్లగా రైతుల డిమాండ్. ఉత్పత్తి ఖర్చుకు అదనంగా 50శాతం జోడించి ప్రభుత్వం పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించింది. ఈ విధానాన్ని సవ్వంగా పట్టాలకు ఎక్కిం చింది. 24 వంటల విషయంలో ఉత్పత్తి ఖర్చుకు అదనంగా యాభైశాతం మొత్తం రైతులకు గిట్టుబాటయ్యే విధంగా చర్యలు చేపట్టింది. ఖర్చును తగిన ఉత్పత్తిని సాధించే క్రమంలో అన్నదాతలకు తోడ్పాటుగా దేశవ్యా ప్తంగా వచ్చే అయిదేళ్లలో పదివేల సూతన రైతు ఉత్పత్తి సంఘాలు ఏర్పాటు చేయాలని సంకల్పించింది. మత్స్యరంగ విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. సమగ్ర చర్చలతో 2022నాటికి రైతుల ఆదాయాల రెట్టింపు చేయాల న్నదే మోదీ సర్కారు లక్ష్యం. మరోవంక వచ్చే అయిదేళ్ల కాలావ ధిలో ఇంటింటికీ మంచినీటిని అందిం చాలన్నది ప్రధాని సంకల్పం. ఆ క్రమంలో ఎవు రయ్యే నవాళ్లను ఎదుర్కొని, పెద్దయె త్తున అవసరమైన పెట్టుబడుల సమీకరణకోసం ప్రత్యే కంగా జల్ శక్తి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశారు. అంతర్రాష్ట్ర జల వివాదాల పరిష్కారానికి ప్రత్యేక వ్యవ స్థలు రూపొందిస్తున్నారు.

ప్రధాని మోదీ యాభై రోజుల పాలన

అసంఘటిత రంగంలోని 40 కోట్లమంది కార్మికుల భాగీగులను దృష్టిలో పెట్టుకొని పందలాది కార్మిక చట్టాలను సర్దులాగా నాలుగు విభాగాలుగా వర్గీకరిం చారు. సామాజిక భద్రతకు సంబంధించి కార్మిక వర్గానికి భరోసా ఇవ్వడమే ఈ సంస్కరణల ముఖ్యోద్దేశం. ప్రతి కార్మికుడికీ నియామక ప్రమవత్రంతోపాటు నిర్దిష్ట కాలావధిలో వేత నాలు అందాలని ప్రభుత్వం తలపోస్తోంది. ఆ క్రమం లోనే 'ఈఎస్‌ఐ' విధానంలో సంస్కరణలు తీసుకువ చ్చారు. చిన్నపాటి దుకాణాలు నిర్వహించేవారికి, వ్యాపారులను సైతం పింఛను పరిధిలోకి తెస్తూ ప్రభుత్వం మొత్తమొదటిసారిగా ఒక పథకాన్ని ప్రవే శపెట్టింది. అయిదు లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్న మధ్యతరగతి వర్గానికి అనామతు బజ్జెట్‌లో ఆదాయపు మన్ను మినహాయింపులు ప్రకటిం చడం మరో కీలక చర్య. గృహ నిర్మాణ రంగ కార్య కలాపాలపై జీఎస్‌టీని తగ్గించడం, గృహ రుణాలపై వడ్డీకి కోతపెట్టడం వంటివి అత్యధిక ఉద్యోగావకాశాలను కల్పించే రంగాలకు ఊతమిచ్చే చర్యలు. దేశ రహదారులు, రైల్వే, నౌకా, విమాన, పారిశ్రామిక, సరకు రవాణా, జల మార్గ విభాస్, ఉడాన్, పీఎంజీ ఎస్‌వై-3 వంటి రంగాల్లో మోదీ అయిదేళ్లలో వంద లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించాలని మోదీ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది.

ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారోత్సవా నికి 'బిమ్స్‌టెక్' దేశాల నాయకులందరూ హాజ రయ్యారు. ప్రవాసాన్నిత్యమైన జీ-20కి కొత్త దృక్పథాన్ని రచించడంలో మోదీ కీలక పాత్ర పోషించారు. మాల్దీ వులు, శ్రీలంకల్లో ఆయన పర్యటనలు ఆ దేశాలతో భారత్ బంధాన్ని సుదృఢంగా మార్చాయి. చంద్రయాన్-2 విజయవంతం కావడం- 2022లో 'గగన్‌యాన్' ప్రయో కనలు జోరందుకోవడం మలిచి రోదసి కార్యకలాపాల్లో భారత్‌ను ప్రపంచంలోనే నాలుగో శక్తిమంతమైన దేశంగా నిలుపుతున్నాయి. ఉగ్రవాదం, అవినీతిపై ఈ ప్రభుత్వం రాజీలేని పోరు కొనసాగిస్తోంది.

వృథా వట్టాలపై వేటు

జమ్మూ కశ్మీర్‌లో చేర్పాటువాదులకు అందుతున్న నిధుల ప్రవాహాన్ని మోదీ సర్కారు సమర్థంగా నిర్వీ దించింది. అవినీతి ఆరోపణల కారణంగా దేశవ్యా ప్తంగా 27మంది సీనియర్ అధికారులను శాశ్వతంగా ఉద్యోగాలనుంచి తొలగించారు. దాంతోపాటు వారి బినామీ ఆస్తులపై తీవ్ర చర్యలకు ఉపక్రమించారు. ఎల్‌వీఐ సిలిండర్ దరలు వంద రూపాయల మేర కోసుకుపోవడం మధ్యతరగతి వర్గానికి ఊరట కలి గించే పరిణామం. వినియోగదారుల హక్కుల బిల్లు ఆమోదానికి రంగం సిద్ధమైంది. సౌర ఇంధన ఆవస రాలు నెరవేర్చే క్రమంలో నంపుటిత కృషి ప్రాధాన్యం గుర్తించిన భారత ప్రభుత్వం 122 దేశాలతో ఏర్పాటు చేసిన సౌర కూటమి బేషుగ్గా పనిచేస్తోంది. కాలంచె లిన 58 చట్టాలను రద్దు చేశారు. తద్వారా రద్దయిన అభ్యరుథ రూపు చట్టాల సంఖ్య వెయ్యి దాటింది. ఆ రకంగా మోదీ యాభై రోజుల పాలన ప్రభుత్వ క్రియా శీలతను, దార్శనికతను కళ్లకు కట్టిందన్నది వాస్తవం!

(రచయిత- పర్యావరణం, సమాచార ప్రసార శాఖల మంత్రి)

నిరాశ

ఈ మని ఎప్పటికీ జరిగేది కాదు. అది అసాధ్యం. అయుుంటి మాటలు- ఆ మనిషి స్వశక్తి మీద నమ్మకం కోల్పోయి నిరాశలో మాట్లాడుతున్నాడనడానికి తొలి సంకేతాలు. ఆత్మస్థైర్యానికి ఉన్న శక్తి అపారం. అది తెలి యకపోవడమే నిరాశ. భగవంతుడు ఎన్ని ప్రత్యామ్నాయాలు తన ముందుంచినా, మనసు నిరాశతో నిండి ఉన్నప్పుడు, ఈ పని జరిగే తీరుతుందని అతడికి అనిపించదు. అది జరిగేందుకు ఉన్న అవకాశాలు తన కళ్ల ముుందే ఉన్నా, నిరాశ వాటిని అత డికి కనపడనీయదు. తనకున్న బలాన్ని తెలియనివ్వదు.

అందరు అతిరథ మహారథులైన వానరసేన లున్నా రాముడు సీతాన్వేషణ బాధ్యతను హనుమంతుడికే అప్పజెప్పినప్పుడు- అతడు ఇది నా వల్ల కాగల కార్యమా అనుకుంటాడు. సందిగ్ధా వస్థల వేధుకుంటాడు. సంకోచంతో సతమతమ వుతాడు. హనుమంతుడిని సహచర వానరు లంతా నువ్వు మాత్రమే ఈ పని చెయ్యగలవా డని ఏకకంఠంతో అన్నప్పుడు, శతయోజనాలతో ఆవల నముద్రంలో ఉన్న లంకా ద్వీపానికి లంఘించి సీతమ్మ జాడ తెలుుకోవడం అత డికి కష్టమనిపించలేదు. నిరాశ తొలగిపోతే చేరే అత్యశక్తే అతడి దేహబలం కన్నా గొప్పది. ఆ విషయం గ్రహించిన తరవాత హనుమం తుడు చేసి చూపించినవన్నీ

భళా.. సౌర

- 715 కిలోవాట్ల సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటు
- గృహ సముదాయ యజమానుల సంఘం కృషి
- నగం కరెంట్ బిల్లు ఆదా

బండగూడ మున్సిపాలిటీ పీరంచెరువు ప్రాంతంలో బహుళ అంతస్తు భవనాలపైన ఏర్పాటు చేసిన సౌర పలకలు

వ్యయం ఇలా.. (రూ.కోట్లలో)

- ప్రాజెక్టు వ్యయం 3.76
- రాయితీ 1.16
- యజమానుల సంక్షేమ సంఘం భరించనది 2.60
- ప్లాంటు సామర్థ్యం (కిలోవాట్లలో) 715
- ప్రతినెలా ఉత్పత్తి (యూనిట్లు) 85,000

అది హైదరాబాద్‌లోని శివారు ప్రాంత గృహ సముదాయం. అక్కడ ఏ బహుళ అంతస్తుల భవనంపైనా చూసినా సౌర పలకలు కనిపిస్తాయి. తమకు వచ్చే కరెంట్ బిల్లు భర్తును తగ్గించుకునేందుకు అక్కడి యజమానుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పర్యావరణహితంగా విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవాలని భావించారు. అనుకున్నదే తడవుగా కార్యాచరణ ప్రారంభించారు. రూ.2.60 కోట్ల వ్యయంతో 715 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేసుకుని పంపుపురికి అదరుంగా నిలుస్తున్నారు.

ఈనాడు - హైదరాబాద్

హైదరాబాద్ శివారులోని బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ పరిధిలోని పీరంచెరువు ప్రాంతంలో గిరిధారి ఎగ్జిక్యూటివ్ పార్క్ గేటెడ్ కమ్యూనిటీ కొత్తగా ఏర్పాటైంది. పదెకరాల విస్తీర్ణంలో పది బహుళ అంతస్తుల భవనాలు నిర్మించారు. ఇక్కడ 518 కుటుంబాల వారు నివసిస్తున్నారు. వీరి వ్యక్తిగత, ఉమ్మడి అవసరాలకు కరెంటు ప్రతినెలా రూ.12 లక్షలకుపైగా విద్యుత్ బిల్లు వస్తోంది. ఈ భర్తును తగ్గించుకునేందుకు యజమానుల సంక్షేమ సంఘం ప్రతినిధులు తమ సంఘ కార్పస్ ఫండ్ సొమ్ముతో సౌర విద్యుత్ ప్లాంట్ పనులు ప్రారంభించారు. టీఎస్ ఎస్పీడీసీఎల్ నుంచి గేటెడ్ కమ్యూనిటీ తీసుకున్న లోడ్ 900 కిలోవాట్లు. కాబట్టి ఇందులో 80 శాతమే సౌర విద్యుత్ ద్వారా ఉత్పత్తి చేసుకోవచ్చని డిస్కం ఆనుమతించింది. ఆ మేరకు 715 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సౌర పలకలను 8 భవనాలపై ఏర్పాటు చేశారు. మూడు నెలల్లోనే పనులు పూర్తి చేసి మే నుంచి ఉత్పత్తి ప్రారంభించారు. ప్రతినెలా 85 వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తవుతోంది. గేటెడ్ కమ్యూనిటీ వాడే మొత్తం యూనిట్ల నుంచి గ్రిడ్‌కు కలిపిన యూనిట్లను తీసేస్తే మిగిలిన విద్యుత్‌ మాత్రమే బిల్లులు జారీ చేస్తున్నారు. వీరు సౌర విద్యుత్ వాడటం వల్ల ఏటా 600 టన్నుల కార్బన్ డయాక్సైడ్ కాలుష్య ఉద్గారాలు వెలువడకుండా చేసినవారవుతున్నారు.

రూ.6 లక్షల విద్యుత్ బిల్లు తగ్గింది

గుజరాత్‌లో ఇళ్లపైన ఎక్కువగా సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం మాలో ఆలోచనకు బీజం పడింది. గృహ సముదాయంలో సొంత భర్తులో ఇంత పెద్ద ఎత్తున చేయడం దేశంలోనే మా గేటెడ్ కమ్యూనిటీ మొదటిదని గర్వంగా చెబుతున్నాం. ఉత్పత్తి మొదలైన మే, జూన్ మూ ప్రతినెలా రూ.6 లక్షల కరెంట్ బిల్లు తగ్గింది. అదా అయిన సొమ్మును తిరిగి కార్పస్ ఫండ్‌లో జమ చేస్తున్నాం. నాలుగైదేళ్లలోనే పెట్టుబడి తిరిగి వస్తుంది.

-కె.యాదగిరిరెడ్డి, అధ్యక్షుడు, గిరిధారి ఎగ్జిక్యూటివ్ పార్క్ యజమానుల సంక్షేమ సంఘం

రేపు కొన్ని హౌరా రైళ్ల రద్దు

కాజీపేట, స్టూడెంటుడే: దక్షిణ తూర్పు రైల్వేలోని హౌరా, ఖరగ్‌పూర్ స్టేషన్ల మధ్య కాలినడక వంతెన పనుల కారణంగా, హైదరాబాద్-హౌరా (నంబరు 18646/18645) రైళ్లను ఆదివారం రద్దుచేస్తున్నట్లు శుక్ర వారం ప్రకటన వెలువడింది. నిర్మాణ పని కోసమే హౌరా-ఖరగ్‌పూర్ మార్గంలో పది గంటలపాటు రైళ్ల రాకపోకలను నిలిపివేస్తున్నారు. హౌరాతో పాటు 12663 నంబరు హౌరా-తిరుచిరాపల్లి ఎక్స్‌ప్రెస్‌ను కూడా 28వ తేదీన నిలిపివేస్తారు. చెన్నై-హౌరా ఎక్స్‌ప్రెస్ (12842/41) రైళ్లను శని, ఆదివారాల్లో రద్దు చేస్తున్నారు. శని వారం సికింద్రాబాద-హౌరా ఎక్స్‌ప్రెస్ (12704) రైలు ప్రయాణ సమయంలోనూ మార్పు చేశారు. యూనిట్‌లో 15.55 గంటలకు బదులు ఆ రైలు 18.55 గంటలకు బయల్దేరుతుందని ప్రకటన పేర్కొంది.

గైహోసెట్ మందుకి తాత్కాలిక నిషేధం

ఈనాడు, హైదరాబాద్ : కలుపు మొక్కలను చంపేందుకు వాడే గైహోసెట్ మందు అమ్మకాలపై వచ్చే ఆళ్లీలను వరకు నిషేధం విధిస్తూ వ్యవసాయశాఖ శుక్రవారం ఆదేశాలు జారీచేసింది. ఎలాంటి పంట లోనూ దీన్ని చల్లకుండా రైతులను చైతన్యపరచాలంటూ అధికారులకు సూచించింది. పురుగుమందుల దుకాణాల్లో వ్యవసాయాధికారి రాసి ఇచ్చిన రశీదు లేకుండా రైతులెవరికీ ఈ మందును విక్రయించరాదని స్పష్టం చేసింది. దీనికి కేంద్ర పురుగుమందుల నియంత్రణ మండలి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని శాఖ తెలి పింది. బీజీ-3 పత్తి విత్తనాల అమ్మకాలకు కేంద్రం ఆను మతి ఇవ్వలేదు. అవి గైహోసెట్ మందు చల్లినా తట్టు కుని బతుకుతాయని రైతులు సాగుచేస్తున్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోకుండా ఆ మందు చల్లితే మనుషు లకు, పశువులకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. పర్యా వరణంపైనా తీవ్ర ప్రభావం ఉంటుంది. అందుకే ఈ మందును అక్రమంగా ఎవరూ వాడకుండా వ్యవసాయా ధికారులు గట్టి నిఘా ఉంచాలని శాఖ పేర్కొంది.

అక్రమాల బాటలో విచారణల ఆట

- ఈఎస్‌ఐ ఆసుపత్రుల్లో అవకతవకలపై తాజాగా సీఓఐ దర్యాప్తు
- డైరెక్టర్ పేరును తప్పించే యత్నాన్ని పసిగట్టిన ప్రభుత్వం
- దస్త్రం తిప్పి పంపిన వైనం
- తుదకు డైరెక్టర్‌పై విచారణకు ప్రత్యేక ఆదేశాలిస్తామని ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ బీమా వైద్య సేవల పరిధిలోని ఈఎస్‌ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీల్లో అధిక ధరలకు మందులు, పరికరాలు కొనుగోలు చేసిన కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. నిబంధనలకు విరు ద్ధంగా వ్యవహరించి ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం చేకూర్చినట్లు విజిలెన్స్ విభాగం ఇచ్చిన నివేదికపై మళ్లీ మళ్లీ విచారణ పేరిట కార్యకళాపు కాలయాపన చేస్తోంది. ఈ కుంభకోణంలో డీఎంఎస్ డాక్టర్ సీహెచ్ దేవికా రాణి, ఈఎస్‌ఐ సాంచాల వైద్యులు డాక్టర్ కె.వసంత ఖండిర, పార్వాసిస్టు కె.నాగలక్ష్మి, డీఎంఎస్ జేడీ ఎం. వెంకటస్వామి, ఈఎస్‌ఐ తార్కాల డిస్పెన్సరీ ఫైమ్యాసిలు డాక్టర్ ఆళ రామయ్య, డీఎంఎస్ పార్వసిస్టు హెచ్. ఆర్.ఆరాదన దేవిపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ విభాగం సూచించిన విషయం తెలిసిందే. చర్యలు తీసు కోకుండా మోకాలడ్డాలని కొందరు ఉన్నతాధికారులు పన్నాగం పన్ని కాలయాపనే మార్గంగా ఎంచుకున్నారు. తొలుత శాఖాపరమైన విచారణ చేపట్టారు. దీనిపై మళ్లీ ఏసీబీ దర్యాప్తునకు ఆదేశించారు. తాజాగా కమిషనర్ ఆఫ్ ఎంప్లాయీస్ ఇన్సూరెన్స్ తెరపైకి తెచ్చారు.

సీఓఐ ఉత్తర్వుల్లోనూ మతలబులు

ఆరుగురు అధికారుల పాత్ర ఉందని విజిలెన్స్ విభాగం పేర్కొన్నా కమిషనర్ ఆఫ్ ఎంప్లాయీస్ ఇన్సూరెన్స్ నియమించేందుకు కార్మిక శాఖ సిద్ధం చేసిన దస్త్రంలో బీమా వైద్యసేవల విభాగం డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ దేవికారాణి పేరును తప్పించనట్లు తెలిసింది. విజిలెన్స్ నివేదికలో ఆయనతో పాటు ఇతరులకూ సమాన పాత్ర ఉందని పేర్కొన్నా.. ఇవేవీ గురించి ఏమాత్రం పట్టించుకోకుండా.. ప్రభుత్వం డీఎంఎస్ పేరును చేర్చాలంటూ తిప్పి పంపింది. దీంతో తప్పని పరిస్థి తుల్లో కార్మికశాఖ.. ఆ అధికారి పేరును చేర్చాల్సి వచ్చినట్లు సమాచారం. కమిషనర్ ఆఫ్ ఎంప్లాయీస్ ఆదేశించిన ఉత్తర్వుల్లో ఆ అధికారి పేరును తరువాత ఆదేశాలు జారీచేస్తామని పేర్కొనడం గమనార్హం.

త్వరలో అనిశా ప్రాథమిక నివేదిక

ఈఎస్‌ఐ మందుల కొనుగోలు కుంభకోణంపై విచారణ చేపట్టిన అవినీతి నిరోధకశాఖ (అనిశా) త్వరలోనే ప్రాథమిక నివేదిక సమర్పించబోతోంది. అవకతవకలు జరిగినట్లు ఇప్పటికే విజిలెన్స్ విభాగం తేల్చి చెప్పింది. ఆ తర్వాత నియమించిన విచారణ కమిటీ కూడా దీన్ని నిర్ధారించింది. ఇవ్వుడు అనిశా దర్యాప్తులోనూ అవకత వకలు జరిగినట్లు గుర్తించి, ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు తేలే పక్షంలో ప్రభుత్వం ఆదేశిస్తే కేసు నమోదు చేసే అవకాశం ఉంది.

తెరాస, భాజపా ఒక్కటే: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, స్టూడెంటుడే: తెరాస, భాజపా ఒక్కటే నని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎంపీ రేవంత్ రెడ్డి ఆరోపించారు. భాజపా, మజ్లిస్ పార్టీల మధ్య ముఖ్య మంత్రి కేసీఆర్ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు ఏ విధమైన లాభం చేకూరుతుందని స.హ.చట్టం సవరణ బిల్లుకు రాజ్యస భలో తెరాస మద్దతు ఇచ్చిందో చెప్పాలని కేసీఆర్‌కు దిమాండ్ చేశారు. శుక్రవారం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ మీడి యాసమావేశంలో మాట్లాడారు. పారదర్శక పాలన అందించే లక్ష్యంతో యూపీఏ సర్కారు తీసుకువచ్చిన స.హ.చట్టం సవరణను మొదట వ్యతిరేకించిన తెరాస.. కేసీఆర్‌కు అమి త్‌షా ఫోన్ చేసిన వెంటనే ఎలా మనసు మార్చుకున్నా రని ప్రశ్నించారు. స.హ.చట్టం కమిషనర్లను గవిప్పుల్లో పెట్టుకోవడానికే కేంద్రం సవరణ చేసిందని ఆరోపించారు. పార్లమెంటు ప్రాంగణంలో తెరాస ఎంపీ సంతోష్ కుమార్, కేంద్రమంత్రి ప్రకాశ్ జావడేకర్‌లు హరితహారంలో భాగంగా మొక్కలు నాటడంతో రెండు పార్టీల మధ్య బంధం మరింత బలపడినట్లు అర్థమవుతోందన్నారు.

అన్యాయం జరిగితే ఫిర్యాదు చేయండి

- ఆగస్టు 10లోగా వార్షిక రుసుముల ఖరారు
- టీఏఎఫ్ఆర్ఏ చైర్మన్ జస్టిస్ స్వరూప్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ఇంజినీరింగ్ తది తర వృత్తి విద్య కళాశాలల్లో చనిచేసే బోధన, బోధనేతర సిబ్బంది తమకు చేతనా వియయంలో అన్యాయం జరు గుతుందని భావిస్తే ఫిర్యాదు చేయవచ్చని తెలంగాణ ప్రవే శాలు, రుసుముల నియంత్రణ కమిటీ(టీఏఎఫ్ఆర్ఏ) చైర్మన్ జస్టిస్ స్వరూప్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. సిబ్బందికి ఇచ్చే చేతనాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఆయా కళాశాలలకు వార్షిక రుసుమును నిర్ణయిస్తున్నామని చెప్పారు. యాజమా న్యాలు చెప్పే చేతనాలను తమకు ఖచ్చితం లేదని ఉద్యో గులు భావిస్తే మాపటీవ్యాంకులోని టీఏఎఫ్ఆర్ఏ కార్యా లయంలో ఫిర్యాదు చేయవచ్చున్నారు. వృత్తుల కామన్ బోధన, బోధనేతర సంపాలు సైతం ఫిర్యాదు చేయవ చ్చున్నారు. తాము విచారణ జరిపి యాజమాన్యాలపై తగిన చర్య తీసుకుంటామని చెప్పారు. బీఈడీ కళాశాలల్లో ప్రిన్సిపాళ్లకు సైతం రూ.12 వేల వేతనమే ఇస్తున్నారని, అధ్యాపకులకు ఏడెనిమిది వేల రూపాయలే అందిస్తున్నా రన్నారు. దీనిపై ప్రశ్నిస్తే బీఈడీ వార్షిక రుసుము చాలా తక్కువగా ఉందని, దాంతో వేతనాలు ఎక్కువ ఇవ్వలేక పోతున్నామని యాజమాన్యాలు చెబుతున్నాయన్నారు. అందుకే ఈసారి మిగతా వాటి కంటే బీఈడీ కళాశాల లకు పెంపున రుసుము శతం ఎక్కువగా ఉండాలని తెలిపారు. ఆగస్టు 10వ తేదీలోపు అన్ని రకాల కళాశాల లకు వార్షిక రుసుములను ఖరారు చేస్తామని చెప్పారు.

బీఈడీకి వార్షిక రుసుము రూ.25 వేలు?

రాష్ట్రంలో ప్రస్తుతం బీఈడీ వార్షిక రుసుము రూ. 16,500 ఉంది. దీనిని 2013-14 విద్యా సంవత్సరంలో నిర్ణయించారు. 2016-17లో పెంచాల్సి ఉండగా... పాత రుసుములను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణ యించింది. దాంతో ఈసారైనా పెంచాలని యాజమా న్యాలు కోరాయి. సిబ్బంది వేతనాలను తమ దృష్టిలో ఉంచుకొని మొత్తం రుసుము కనీసం రూ. 25 వేలు ఉండాల్సిన సమాచారం.

సూపర్ స్పెషాలిటీ వైద్యానికి మందులు ఇవ్వాలి

ఈఎస్ఐసీని కోరిన రాష్ట్ర అధికారులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న ఈఎస్‌ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీలకు అవసరమైన భవనాలు సమకూర్చుకోవాలని ఈఎస్ఐసీ ప్రాంతీయ బోర్డు సమావేశం గుర్తించింది. ఇప్పటికే తొమ్మిది వరకు కొత్త ఆసుపత్రుల ఏర్పాటుకు కేంద్ర కార్యాలయం అంగీకరించింది. వీటికి అవసరమైన భవనాల గుర్తింపు, నిర్మాణంతోపాటు వైద్యుల నియామకం చేపట్టాల్సి ఉంది. కొత్తగా వచ్చే ఆసుపత్రుల్లో వైద్యుల పోస్టుల భర్తీకి ప్రతిపాదనల్ని రాష్ట్ర మంత్రిమండలి ముందుకు తీసుకొస్తామని కార్మిక, వైద్యఆరోగ్యశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఈఎస్ఐసీ హైదరాబాద్ ప్రాంతీయ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వ ఈఎస్ఐసీ పరిధిలోని సనత్‌నగర్ ఈఎస్ఐసీ ఆసుపత్రిలో సూపర్‌స్పెషాలిటీ వైద్యానికి అవసరమైన పరికరాలు, మందులపై చర్చ జరిగింది. ప్రత్యేక నిధి కింద అందుబాటులోని రూ.210కోట్లతో క్యాన్సర్‌కు అవసరమైన మందులు కొనుగోలు చేయనున్నట్లు ఈఎస్ఐసీ అధికారులు చెప్పారు. క్యాన్సర్ కాకుండా సూపర్‌స్పె షాలిటీ విభాగాలకు అవసరమైన మందులు అందుబాటులో పెట్టాలని ప్రభుత్వ అధికారులు కోరారు. రాష్ట్ర ప్రతిపాదనల మేరకు కేంద్రం ఆమో దించింది. కేంద్ర కమిటీ నిర్ణయిస్తేనే మిగతా మందులు కొనుగోలు చేస్తామని ఈఎస్ఐసీ అధికారులు స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లిన ప్రతిపాదనల్లోనే లోపాలు ఉన్నాయని, వీటిని సవరించి మళ్లీ పంపించాల్సిన అవసరముందని రాష్ట్ర అధికారులు నిర్ణయించారు.

గీత కార్మికులకు అండగా సర్కారు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ఈనాడు, హైదరాబాద్: గీత కార్మికులకు సర్కారు అండగా నిలుస్తోం దని ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. వారి సహకార సొసై టీలపై ఉన్న మన్ను బకాయిలు రూ.7.98 కోట్లను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. తద్వారా 2.20 లక్షల మంది లబ్ధి పొందుతారన్నారు. సచివాలయంలో శుక్రవారం ఆయన తన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌తో కలిసి బిలేకరులతో మాట్లాడారు.

మీ అధికారాలను దిల్లీ సుల్తానులకు అప్పగించారు

- జగన్, కేసీఆర్, నవీన్‌కు శ్రీధర్ ఆచార్యులు లేఖ
- సహ చట్టం బిల్లు సవరణకు మద్దతుపై నిలదీత

ఈనాడు, దిల్లీ: సమాచార హక్కు చట్టం(సవరణ) బిల్లు-2019కు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, ఒడిశా ముఖ్యమంత్రులు తమ ఎంపీల ద్వారా మద్దతు తెలపడాన్ని కేంద్ర మాజీ సమాచార కమిషనర్ ఎం.శ్రీధర్ ఆచార్యులు తీవ్ర ఆసంతృప్తి వ్యక్తం చేశారు. సమాచార కమిషనర్ల స్వాతంత్ర్యాన్ని హరించే.. రాష్ట్రాల సారస్వతాధికార హక్కునం లాక్కునే ఆ బిల్లుకు మద్దతు ఇవ్వాలో వివరణాత్మక ప్రకటన చేయాలంటూ సీఎంలు జగన్‌మో హన్‌రెడ్డి, కేసీఆర్, నవీన్ పట్నాయక్‌కు లేఖలు రాశారు. ఆ బిల్లు ఎలా వారి హక్కులను ఎలా హరిస్తుందో ఇప్పటికైనా తమ న్యాయ బృందాలను అడిగి తెలుసుకోవాలని ఆయన సూచించారు. తాజా బిల్లు స.హ.కమిష నర్లతో పాటు మీ రాష్ట్రాల్లోని సమాచార హక్కునంలో పనిచేస్తున్నవారికి ఉండాలా లేదా అనే విషయంపై అవగాహన ఉందా? అని ప్రశ్నించారు. ఆన్యాయమైన, రాజ్యాంగ విరుద్ధమైన బిల్లుకు మద్దతుతో దిల్లీ సుల్తాన్‌ల వద్ద మీ అధికారాలను అప్పగించడం ప్రారంభమైందనే విషయం గ్రహించారా అని నిలదీశారు. "చార్టిషీట్లు పెండింగ్‌లో ఉన్న ముఖ్యమంత్రి గారూ..మీకు కేంద్రం నుంచి ఏమైనా భయం ఉందా..? మిగిలిన ఇద్దరు సీఎంలూ.. మీ అధికా రాలు దిల్లీ సుల్తాన్‌ల వద్ద లొంగిపోయేటట్లు చేసేందుకు ఏ శక్తి మన చేసింది తెలుపో" అని శ్రీధర్ ఆచార్యులు కోరారు.

ఏ మతాన్నీ కించపరిచేలా ప్రసంగించలేదు

ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ

అదిలా్, స్టూడెంటుడే: కరీంనగర్‌లో జరిగిన ఎంఐం సభలో తాను ఏ మతాన్నీ కించపర్చేలా, ఎవరి మనోభావాల్నీ దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయ లేదని ఎంఐం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ శుక్రవారం ఓ ప్రక టనలో తెలిపారు. కరీంనగర్ బహిరంగసభలో తాను నేరపూరిత చుపూర్వ వక్తీకరించి దుష్పచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఒక మతాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసినట్లు పోలీసులను ఆశ్రయిస్తూ తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అక్బరుద్దీన్ పేర్కొన్నారు.

చరిత్ర తెలుసుకుంటేనే మనుగడ

- గవర్నర్ నరసింహన్ వ్యాఖ్య
- వేడుకగా బిర్లా పరిశోధన సంస్థ స్వర్ణోత్సవాలు
- ఇస్రో భాగస్వామ్యంతో అంతరిక్ష ప్రదర్శనశాల ప్రారంభం

అంతరిక్ష ప్రదర్శనశాల ప్రారంభ కార్యక్రమంలో నిర్మలా బిర్లాతో ముచ్చటిస్తున్న గవర్నర్ నరసింహన్. చిత్రంలో సీకే బిర్లా తదితరులు. ★ అంతరిక్ష ప్రదర్శనశాలను ఏలకిస్తున్న విద్యార్థులు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: చరిత్ర, పురాతన కాలం నాటి పరిస్థితులను తెలుసుకుంటేనే మనుగడ ఉంటుందని గవర్నర్ నరసింహన్ పేర్కొన్నారు. పిల్ల లకు శాస్త్రీయ విషయాలు నేర్పించడంలో ప్రస్తుత విద్యా వ్యవస్థ, తల్లిదండ్రులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిర్లా పురావస్తు పరిశోధన, సాంస్కృతిక సంస్థ(బీఏసీఆర్ఏ) ఏర్పాటై 50ఏళ్ల పూర్తయిన సంద ర్భంగా హైదరాబాద్‌లో శుక్రవారం స్వర్ణోత్సవాల ప్రారం భమయ్యాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా గవర్నర్ నరసింహన్ హాజరయ్యారు. బిర్లా మ్యూజియంలో భార తీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) భాగస్వా మ్యంతో దేశంలోనే తొలి అంతరిక్ష ప్రదర్శనశాలను ప్రారంభించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. గడిచిన కాలంలో జరిగిన విషయాలను తెలుసుకునికి బిర్లా సంస్థలు ఎలుపుదూ కృషి చేస్తున్నాయని అభినం దించారు. బిర్లా శాస్త్రీయ పురావస్తు కేంద్రం నగరానికి నాలెక్చ్ హబ్‌గా మారిందని పేర్కొన్నారు. బీఏసీఆర్ఏ అధ్యక్షురాలు నిర్మలా బిర్లా మాట్లాడుతూ.. దేశంలోని పురావస్తు పరిశోధనలు, ప్రచురణలు, దేవాలయాల పరి రక్షణ, అధ్యయనాలను సామాన్యులకు అందించడమే లక్ష్యంగా సంస్థను నడుపుతున్నామని వెల్లడించారు. ముఖ్యంగా యువతరానికి శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీకే బిర్లా గ్రూప్ ఛైర్మన్ సీకే బిర్లా మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం అవసరాన్ని గుర్తించే జేకే బిర్లా సంస్థను స్థాపిం చారన్నారు. ఇప్పుడున్న షెనిరోయాన్ని అధునికీకరించి విశ్వాన్ని అన్ని కోణాల్లో చూసే డిజిటరీయం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్వర్ణోత్సవాల సందర్భంగా అంతరిక్ష పురావస్తు కేంద్రాన్ని సామాన్యులకు అందుబా టులోకి తీసుకొచ్చామన్నారు. ఈ ఏడాదంతా విజ్ఞాన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్ర మంలో సీకే బిర్లా గ్రూప్ కో ఛైర్మన్ అమితా బిర్లా, ఖగోళ శాస్త్రవేత్తలు డాక్టర్ జయంత్‌విష్ణు, డాక్టర్ బీజీ సిద్ధార్థ, డాక్టర్ కమలాకర్, బిర్లా బటుంబ సభ్యులు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

7 రోజుల్లో 13 లక్షల ఇళ్లకు

- ఆగస్టు మొదటి వారంలో ఇంటింటికీ భాజపా శ్రేణులు
- పార్టీ సభ్యత్వ నమోదుపై అమిత్‌షా ప్రత్యేక దృష్టి

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో పార్టీ సభ్యత్వ నమోదుపై భాజపా జాతీయ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు సభ్యత్వ వారంగా చేపట్టాలని స్పష్టం చేసింది. ఇంటింటికీ వెళ్లి పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కోర లని.. తెలంగాణలో 13 లక్షల ఇళ్లకు వెళ్లాలని కము దలకం లక్ష్యంగా పెట్టుకుంది. భాజపా జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు జె.పి.నడ్డా గురువారం రాత్రి తెలంగాణ నేతలతో దిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జులై 6వ తేదీ నుంచి 25 వరకు తెలంగాణలో 4.8 లక్షల కొత్త సభ్యత్వాలు చేయించి నట్లు ఆయనకు పార్టీ సభ్యత్వ నమోదు రాష్ట్ర ఇన్‌ చార్జి ధర్మారావు, సహ ఇన్‌చార్జి కాసం వెంకటేశ్వర్లు వివరించారు. సభ్యత్వ నమోదు ఆగస్టు 11వ తేదీకి పూర్తవ్వనుండగా.. 7వతేదీ నాటికే లక్ష్యాన్ని చేరుకో వాలని నడ్డా పార్టీ శ్రేణులకు సూచించారు.

హైదరాబాద్‌పై నజర్

మొత్తం 18 లక్షల కొత్త సభ్యత్వాల్లో 4.5 లక్షలు హైదరాబాద్ నుంచే చేయించాలని భాజపా లక్ష్యంగా పెట్టుకుంది. రానున్న గ్రేటర్ ఎన్నికలలో భాజపా జెండా ఎగురవేయాల్సిందేనని అమిత్‌షా రాష్ట్ర పార్టీకి నిర్దేశించారని భాజపా నేత ఒకరు తెలిపారు. హైద రాబాద్ తర్వాత ఆదిలాబాద్, కరీంనగర్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. "ఇప్పటివరకు జరిగిన 4.8 లక్షల సభ్యత్వాల్లో 1.6 లక్షల మంది స్వచ్ఛం దంగా భాజపాలో చేరారు. 6,800 మంది పూర్తి స్థాయి కార్యకర్తలు వారంపాటు సభ్యత్వ నమోదుకు 13 లక్షల ఇళ్లకు వెళ్తారు. ఒక్కో కుటుంబంలో 15 నిమిషాలు మాట్లాడి పార్టీలో చేరాలని విన్నవిస్తారు." అని సభ్యత్వ నమోదు రాష్ట్ర ఇన్‌చార్జి ధర్మారావు 'ఈనాడు'తో పేర్కొన్నారు.

యడియూరప్ప నేతృత్వంలో కర్ణాటక అభివృద్ధి: లక్ష్మణ్



కర్ణాటక ముఖ్యమంత్రిగా యడియూరప్ప ప్రమాణం చేయడంపై తెలంగాణ భాజపా హర్షం వ్యక్తం చేసింది. ఆయన నేతృత్వంలో భాజపా ప్రభుత్వ పాలనతో కర్ణాటక అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఆ రాష్ట్రంలో పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని పార్టీ రాష్ట్రాధ్యక్షుడు కె.లక్ష్మణ్ శుక్రవారం ఓ ప్రకటనలో ఆకాంక్షించారు. దక్షిణాదిలో కర్ణాటక తర్వాత భాజపా లక్ష్యం తెలంగాణేనని, రాష్ట్రంలోనూ అధి కారంలోకి వస్తామని యడియూరప్ప వ్యక్తం చేశారు.

ఐఐటీల్లో హైదరాబాద్‌ష

- 2008లో ప్రారంభమైన ఐఐటీలతో పోల్చితే ముందంజ
- అత్యుత్తమ ర్యాంకర్ల ఎంపికనే ఇందుకు నిదర్శనం

ఈనాడు, సంగారెడ్డి : జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకులను సొంతం చేసుకున్న విద్యార్థులు ఐఐటీ హైదరాబాద్ బాటపట్టారు. పరిశోధనల దిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తుండటం, హైదరాబాద్ చుట్టుపక్ల ప్రాంతాల్లోని వారు మంచి ర్యాంకులు సాధిస్తుండ టంతో పలువురు ఇక్కడ ప్రవేశాలు పొందారు. జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) ద్వారా జరు గుతున్న సీట్ల కేటాయింపు ఇటీవల పూర్తయింది. 2008 సంవత్సరంలో హైదరాబాద్ ఐఐటీతో పాటే కార్యకలా పాలు మొదలుపెట్టిన భువనేశ్వర్, గాంధీనగర్, రోపర్, జోధ్‌పూర్, పట్నా, భువనేశ్వర్ ఐఐటీల్లో ప్రారంభ ర్యాంకులు ఇక్కడ వరుసగా 398, 234గా ఉన్నాయి. పాత ఐఐటీలతో పోటీ పడుతూ అత్యుత్తమ స్థాయికి ఎది గేలా ఐఐటీ హైదరాబాద్ చేస్తున్న కృషికి ఇది నిదర్శనం.

ఐఐటీ హైదరాబాద్‌తోపాటు ప్రారంభమైన 5 ఐఐటీల్‌ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో అత్యు త్తమ ర్యాంకర్ (జనరల్ కేటగిరీ) ప్రవేశాలు ఇలా..

ఐఐటీ	ప్రారంభ ర్యాంకు	ముగింపు ర్యాంకు
హైదరాబాద్	203	616
గాంధీనగర్	1,110	1,548
రోపర్	1,082	2,049
పట్నా	1,127	2,617
భువనేశ్వర్	1,246	2,088
జోధ్‌పూర్	2,209	3,110



విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేలా ఐఐటీ హైదరాబాద్‌లో గతేడాది అందుబాటులోకి టింకరర్స్ ల్యాబ్

అక్రమాల కేసుల దర్యాప్తులో ఆలస్యం తగదు

సత్వర చర్యలకు మాడాపూర్ ఏసీపీకి ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆదేశం

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: అక్రమాల కేసు నమోదైనప్పుడు వాటి దర్యాప్తులో ఆలస్యం తగదని ఎస్సీ, ఎస్టీ కమిషన్ స్పష్టం చేసింది. అన్యాయం జరిగినప్పుడు స్

ఆరు పంపులు.. నీటి పరవళ్లు

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్నపల్లి పంపుహౌస్ ఆరు పంపులు శుక్రవారం కూడా వని చేశాయి. మొత్తం పన్నెండు పైపుల నుంచి జలాలు గ్రావిటీ కాలువలోకి చేరాయి. బుధవారం సాయంత్రం నుంచి వరుస క్రమంలో ఉన్న 1 నుంచి 6 పంపులు ఏకకాలంలో పని చేస్తున్నాయి. 7వ పంపును శనివారం ప్రారంభించనున్నట్లు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీలో 5.20, అన్నారం బ్యారేజీలో 7.87 టీఎంసీల నీటి నిల్వ ఉందని పేర్కొన్నారు.

- కాళేశ్వరం, మహదేవపూర్ - న్యూస్‌టుడే

ఉప్పొంగుతున్న బొగత జలపాతం

బొగత జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తోంది. చత్తీస్‌గఢ్ రాష్ట్రంతోపాటు ములుగు జిల్లా వాజేడు మండలంలో గురువారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో చీకుపల్లి వాగులోకి వరద నీరు భారీగా చేరుతోంది. వాగు ఎగువ ప్రాంతం నుంచి ఉద్ధృతంగా వస్తున్న వరద నీటితో బొగత జలపాతం ఉరకలెత్తుతోంది. నీటి కొలులలో పర్యాటకులు శుక్రవారం ఉత్సాహంగా గడిపారు. దీని నమీ పంలో ఏర్పాటు చేసిన రక్షణ తీగ ప్రవాహ ఉద్ధృతికి కొట్టుకుపోయింది.

- వాజేడు, న్యూస్‌టుడే

తాలిపేరు ప్రాజెక్టుకు 13 గేట్లు ఎత్తివేత

భద్రాద్రి జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టుకు శుక్రవారం సాయంత్రం భారీగా వరద నీరు చేరుకుంది. ఎగువ చత్తీస్‌గఢ్‌లో కురుస్తున్న వర్షాలతో వరద ఉద్ధృతి పెరిగింది. అధికారులు ఉదయం మూడు గేట్లు ఎత్తి 4,200 క్యూసెక్కుల వరద నీటిని గోదావరిలోకి వదిలారు. సాయంత్రానికి రిజర్వాయర్‌లో పూర్తి స్థాయి నీటిమట్టానికి (74 మీటర్లు) వరద చేరుకోవడంతో అవసరమైన అధికారులు 13 గేట్ల ద్వారా 24 వేల క్యూసెక్కులను కిందికి విడుదల చేస్తున్నారు.

- చర్ల, న్యూస్‌టుడే

ఎన్‌ఐటీల్లో సీట్లు మిగిలాయ్

- ట్రిపుల్‌ఐటీల్లోనూ బీటెక్ సీట్ల పరిస్థితి ఇదే
- వాటి భర్తీకి రెండు విడతల ప్రత్యేక కౌన్సెలింగ్

ఈనాడు, హైదరాబాద్: దేశంలో ఐఐటీల తర్వాత ఇంజినీరింగ్ విద్యకు ప్రతిష్ఠాత్మకంగా భావించే ఎన్‌ఐటీలు, ట్రిపుల్‌ఐటీలతోపాటు కేంద్ర ఆర్థిక సహకారంతో నడిచే విద్యాసంస్థ(సీఎఫ్‌టీఐ)ల్లో వందల సంఖ్యలో సీట్లు భర్తీకాకుండా మిగిలిపోయాయి. దేశవ్యాప్తంగా ఉన్న 23 ఐఐటీలతోపాటు 31 ఎన్‌ఐటీలు, 25 ట్రిపుల్‌ఐటీలు, 28 సీఎఫ్‌టీఐలకు కలిపి సీట్ల భర్తీకి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) ద్వారా సంయుక్త కౌన్సెలింగ్ నిర్వహించారు. ఐఐటీల్లో సుమారు 12,500, ఎన్‌ఐటీల్లో దాదాపు 18 వేల సీట్లు ఉన్నాయి. ఏంసెట్ తరహాలో ఒకటే రౌండు విడతల కౌన్సెలింగ్ కాదు...మొత్తం ఏడు విడతల్లో కౌన్సెలింగ్ జరిపారు. ఐఐటీల్లో సీట్లు మొత్తం భర్తీకాగా...ఇతర సంస్థల్లో మాత్రం వందల సంఖ్యలోనే మిగిలిపోయాయి. ఆత్యధిక డిమాండ్ ఉన్న కంప్యూటర్ సైన్స్ లోనూ ఎన్‌ఐటీల్లో స్వల్ప మొత్తంలో సీట్లు మిగలడం గమనార్హం. వరంగల్ ఎన్‌ఐటీలో సీఎస్‌ఈలో ఆయిదు, ఏవీ ఎన్‌ఐటీలో ఏరు సీట్లు భర్తీకాలేదు. బయోటెక్నాలజీ, టెక్స్‌టైల్, ఫుడ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్, కెమికల్ సైన్స్ లాంటి బ్రాంచీల్లో ఒక్కో దాంట్లో పదుల సంఖ్యలో సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇక ట్రిపుల్‌ఐటీల్లో దాదాపు అన్ని బ్రాంచీల్లో ఎక్కువ సంఖ్యలో ఖాళీలు ఉన్నాయి. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాల్లోని విద్యాసంస్థల్లో అధికంగా మిగిలిపోయాయి. ఏపీలోని చిత్తూరు ట్రిపుల్‌ఐటీ, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో పదుల సంఖ్యలో సీట్లు అందుబాటులో ఉన్నాయి. 'ఐఐటీలతో కలిపి కౌన్సెలింగ్ జరిపినందున వాటిల్లోనే చేరుతుంటారు. దాంతో ఎన్‌ఐటీలు, ట్రిపుల్‌ఐటీల్లో సీట్లు ఖాళీగా ఉంటాయి. ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌లో చాలా వరకు ఎన్‌ఐటీల్లో భర్తీ అవుతాయి' అని వరంగల్ ఎన్‌ఐటీ సందాలయపు ఆచార్య ఎన్‌వీ రమణారావు తెలిపారు.

ప్రత్యేక కౌన్సెలింగ్ మరూ...

సీట్ల భర్తీకి సెంట్రల్ సీట్ అలకేషన్ బోర్డు(సీశాబ్) ఆధ్వర్యంలో రెండు విడతల ప్రత్యేక కౌన్సెలింగ్‌కు శ్రీకారం చుట్టారు. జేఈఈ మెయిన్స్‌లో ఉత్తీర్ణులైన వారు ఈ నెల 27వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ నెల 28న మొదటి విడత సీట్లు కేటాయిస్తారు. రెండో విడత కౌన్సెలింగ్ ఈ నెల 29వ తేదీ నుంచి ప్రారంభమవుతుంది. ఆగస్టు 1వ తేదీన సీట్లు కేటాయిస్తారు. వారు ఆగస్టు 2 నుంచి 5వ తేదీ వరకు సీట్లు పొందిన విద్యాసంస్థల్లో ప్రవేశం పొందాల్సి ఉంటుంది.

ఒక్కరోజు మోజు

- గడువు కన్నా రెండ్రోజుల ముందు ఉన్నతాధికారి పదవీ విరమణ
- వెనువెంటనే మరొకరి పదోన్నతికి వ్యూహం?
- అటు తర్వాత రోజు వ్యవధిలో ఆయనా రిటైర్‌మెంట్
- ఆగమేఘాలపై పదోన్నతుల కమిటీ సమావేశానికి ఏర్పాట్లు
- పీసీబీలో చిత్ర విచిత్రాలు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ)లో ఆయనో ఉన్నతాధికారి. మెతగ్గా ఉంటారని పేరు. జులై 31న ఆయన పదవీ విరమణ పొందాలి. అందుకు తగిన ఏర్పాట్లు కూడా ఆయన సిద్ధం చేసుకున్నారు. అనూహ్యంగా సదరు అధికారి రెండు రోజుల ముందు స్వచ్ఛంద పదవీ విరమణ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నిజానికి అంత అవసరం ఆయనకు లేదు. ఆ దిశగా కొన్ని శక్తులు ఒత్తిడి తెచ్చిన మీదట ఆయన ఆ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని సమాచారం. దాని వెనుక పెద్ద కథే నడిచినట్లు ఆ శాఖ ఉద్యోగులు చెప్పుకొంటున్నారు.

ఒక్కరి కోసం..

పీసీబీలోని ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న వివిధ విభాగాల అధిపతి అనూహ్యంగా వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఆంతే వేగంగా శనివారం (27న) ఆయన పదవీ విరమణకు కార్యక్రమానికి ఏర్పాట్లూ జరిగిపోయాయి. ఆదేరోజు శాఖపరమైన పదోన్నతుల కమిటీ సమావేశం జరిపేందుకు కసరత్తు ముమ్మరంచేసినట్లు సమాచారం. పదవీ విరమణకు ముందే పదోన్నతి కోసం కొంతకాలంగా ప్రయత్నం చేస్తున్న ఓ అధికారికి ప్రయోజనం కలిగించేందుకే ఈ తంతు జరుగుతున్నట్లు ఆ శాఖ వర్గాలు కోడై కూస్తున్నాయి. అంతా అనుకున్నట్లుగా జరిగితే పదోన్నతుల కమిటీ శనివారమే సదరు అధికారికి వివిధ విభాగాల అదిపతిగా పదోన్నతి కల్పిస్తుంది. అది వారం సెలవు కావడంతో 29న సోమవారం ఆయన పదోన్నతి పొందే అవకాశం ఉంటుంది. 31న బుధవారం ఆయన ఆ హోదాలో పదవీ విరమణ పొందుతారు. 'పలానా హోదాలో నేను పదవీ విరమణ పొందానని చూసుకోవడంతోపాటు..ఆ హోదా వేతన శ్లేబు ప్రకారం ఆర్థిక ప్రయోజనాలు పొందేందుకు ఆయనకు వీలుంటుంది. అందుకే ఇదంతా' అని ఆ శాఖ వర్గాలు ఆరోపిస్తున్నాయి. కాలువ పరిశ్రమల కట్టడికి నిర్ణయాలు తీసుకుంటే ఫలాలేవీ గానీ, ఒక అధికారి ప్రయోజనం కలిగించేందుకు ఇంత హడావడి చేయడం ఏమిటని ఆ శాఖ ఉద్యోగులే ముక్కున వేలేసుకుంటున్నారు.

రూ.100 కోట్లు మించిన పనులపై న్యాయ సమీక్ష: ఏపీ సీఎం జగన్

ఈనాడు, అమరావతి: పనుల్లో పారదర్శకతకు ఉద్దేశించిన 'ముందస్తు న్యాయ సమీక్ష' అనే బీజం మహా వృక్షమై, దేశానికి దిశ-దశ ఆపాదిస్తుందని ఏపీ సీఎం జై ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల పనులపై న్యాయపరమైన ముందస్తు సమీక్ష ద్వారా పారదర్శకత తీసుకువచ్చే బిల్లుపై శాసనసభలో శుక్రవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. 'రూ.100 కోట్లు, ఆపైన ఏ టెండరైనా న్యాయమూర్తి పర్యవేక్షణ సమీక్షకు పంపనున్నాం. ఓ పని మూడు నాలుగు భాగాలుగా కలిపి రూ.100 కోట్లు అయితే ఆటీ సమీక్షకు వెళ్తుంది. దీనికోసం ఓ న్యాయమూర్తిని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియమిస్తారు. ఆయన వద్దకు టెండరు దస్తూలు వెళ్తాయి. అయన వాటిని ప్రజలందరికీ అందుబాటులో ఉంచుతారు. వారం పాటు ఆ వివరాలను పరిశీలించి, ఎవరైనా సూచనలు ఇవ్వొచ్చు. సాంకేతిక అంశాలు పరిశీలించేందుకు ప్రభుత్వం తరఫున ఓ సాంకేతిక బృందం ఉంటుంది. వీళ్ల కామంత ఇతరులు కావాలని న్యాయమూర్తి అడిగితే వారినీ ఇస్తాం. న్యాయమూర్తి ఏవి సరైనవి అనుకుంటారో ఆ మేరకు మార్పులు, చేర్పులకు ఆదేశిస్తారు. మార్పులు చేశాకే ప్రభుత్వం టెండరు పిలుస్తుంది.' అని జగన్ తెలిపారు. ఆ బిల్లుతోపాటు లోక్‌యుక్త సవరణ బిల్లు, మార్కెట్ కమిటీలకు స్థానిక ఎమ్మెల్యేలను గౌరవ ప్రెస్టుగా నియమించే బిల్లుకు శాసన సభ ఆమోదం తెలిపింది.

ఏపీలో 1,28,589 పోస్టుల భర్తీకి ప్రకటన

గ్రామసచివాలయాలు, వార్డు సచివాలయాల్లో ఉద్యోగాల నియామకానికి ఏపీ ప్రభుత్వం శుక్రవారం ఆర్ధరాత్రి విడుదిమీ నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఆన్ని రకాల విభాగాల్లో మొత్తం 1,28,589 పోస్టులను భర్తీ చేయనుంది. గ్రామ సచివాలయాల్లో 13 విభాగాలకు సంబంధించి 95,088 పోస్టులు, వార్డు సచివాలయాల్లో 9 విభాగాలకు సంబంధించి 33501 పోస్టులు భర్తీ చేయనుంది. నేటినుంచి ఆగస్టు 8 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు.

తెలంగాణలో 3,969 ఆహారశుద్ధి పరిశ్రమలు: కేంద్రం

ఈనాడు, దిల్లీ: ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 3,969 ఆహారశుద్ధి పరిశ్రమలు ఉన్నాయని కేంద్ర మంత్రి హర్‌సిమ్రత్‌కౌర్ బాదల్ తెలిపారు. ఈ మేరకు ఆమె రాజ్యసభ సభ్యుడు బి.లింగయ్య యాదవ్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు. రూ.50 కోట్లతో ఖమ్మం జిల్లాలో మెగా ఫుడ్ పార్క్‌ను 2016లోనే ఆమోదం తెలిపామన్నారు. రూ.4.29 కోట్లతో మేడ్చల్ జిల్లాలో ఆహార శుద్ధి పరిశ్రమను గతంలోనే ఇన్‌క్యుబేట్ చేశామన్నారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

ఫ్లాట్ నెం. 9, సర్వే నెం. 49, IT పార్క్, మంగళగిరి-522 503, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. e-మెయిల్: ce.aphmidc@gmail.com

టెండరు నోటీసు నెం. 1/APMSIDC/2019-20 తేదీ: 25-7-2019

దిగువ పనుల కొరకు e- ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండర్లు కోరబడుతున్నవి. 1) సివిల్ పనులు, పనుల సంఖ్య 5, పనుల రచనావధి వివరాలు రూ. 1569.70 లక్షలు. 2) ఎలక్ట్రికల్ పనులు, పనుల సంఖ్య 1, పనుల రచనావధి వివరాలు రూ. 37.00 లక్షలు. ఇతర వివరాలు వెబ్‌సైట్: http://msidc.ap.nic.in చూడగలరును.

DIPR No. 67PP/CL/Adv1/1/2019-20 సం/- మేనేజింగ్ డైరెక్టర్

TELANGANA STATE POWER GENERATION CORPORATION LIMITED
VIDYUT SOUDHA :: HYDERABAD – 500 082

T.No.e-74/CE/O&M/KTPS-V&VI/SE(A&P)/DEP1/S&S/Pur-21/19-20

KTPS - V & VI Stages - Procurement of 18W LED Tube Lights and LED 120-130W & 70W Luminaries for street lighting for utilisation at TSGENCO Housing Colony, KSP Dam, and Power House Areas of KTPS-V&VI Stages, Bhadradri Kothagudem Dist. Value of work ₹.17,35,000/-. Scheduled open and Closing Date:17.07.2019 at 17:00 Hrs & 31.07.2019 at 15:30 Hrs.

T.No.e-12/CGM(IS&ERP)/RC/TSGENCO/2019-20

Fixing of Rate Contract for Supply of consumables required for Computers, Networks and Telecom related items for Corporate Office and Generating Stations of TSGENCO for a period of two years from the date of award of contract to 31.02.2021. Value of work ₹.32,47,739/-. Scheduled open and Closing Date: 23.07.2019 at 19:00 Hrs & 08.08.2019 at 14:00 Hrs.

For further Details: www.tsgenco.co.in https://tender.telangana.gov.in

THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM – 507101, Telangana

e-Procurement TENDER NOTICE

Tenders have been published for the following Services / Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in -or- http://www.scclmines.com

NIT/Enquiry No. - Description/Subject - Last date and time for Submission of bid(s)
E0419O0129 - Procurement of A4 size copier paper of 75 GSM of TNPL/APPM/Ballarpur/ ITC/West Coast/ Hammermill/JK/Bindal/Kuantum brands make on RC Basis for a period of 1 Year for use at all areas of SCCL through Open enquiry- reg. - 01/8/2019 - 17:00 hrs.
E1319O0122 - Procurement of Calcium Nitrate Melt for use in SMS Support plant at Ramagundam area for a period of 24 months. - 06/8/2019 - 17:00 hrs.
E1319O0120 - Procurement of Electronic detonators for use in OB blasting at different Open cast projects of SCCL for a period of 6 months. - 14/08/2019 - 17:00 hrs.
E0519O0108 - Procurement of Capital instruments to meet the requirement of 3rd party sampling coal analysis and mine air samples analysis - 16/08/2019 - 17:00 hrs.
NIT No., Date – Name of the work – ECV- Last date & time for Submission of bids
CW/RD/e-23/2019-20, Dt. 22-07-2019 – Construction of conference hall at JVR OC-I, Sathupally, Kothagudem Area – Rs. 29,55,444/- up to 4.30 pm on 06-08-2019.
CW/SRP/32/2019-20 - Providing Ceramic tiled flooring of size 400x400mm in place of CC/Shahabad stone/Mosaic flooring and other connected works in C-type quarters at CCC Township and RK-5 colony in Srirampur area, Mancherial (Dist), T.S - Rs. 49,51,843/- - up to 4.30 PM on 09-08-2019.
CW/SRP/33/2019-20 - Providing Ceramic tiled flooring of size 400x400mm in place of CC/Shahabad stone /Mosaic flooring and other connected works in C-type quarters at Nasput colony in Srirampur area, Mancherial (Dist), T.S - Rs. 37,84,864/- - up to 4.30 PM on 09-08-2019
CW/KGM/e-18/2019-20 - Tender for- Repairs to existing parking sheds and improvements to sheds in transit guest house, Kothagudem Corporate, Bhdradri Kothagudem District, T.S – Rs. 25,18,313/- - up to 5.00 PM on 09.08.2019.

PR/2019-20/MP/CVL/DRS/41 GM, (MP) – GM, KGM – GM, SRP – GM (CIVIL)

కాసుల కొద్దీ కరెంటు

- రాష్ట్రం నెలకు రూ. వెయ్యి కోట్లు కట్టాల్సిందే
- ఒకటో తేదీ నుంచి అమల్లోకి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర అవసరాల కోసం కొనుగోలు చేసిన కరెంటుకు సొమ్ము చెల్లించడానికి ఇప్పటి దాకా ఆరవై రోజులు గడువు ఉండేది. ఇవ్వడిక ఆలా కుదరదు. ముందుగా డబ్బు జమకావాల్సిందే లెక్కేసుకొని ఆ మొత్తాన్ని బ్యాంకులో జమ చేయాలి. బ్యాంకు తమ వద్ద కరెంటు కొనుగోలు కోసం ఇంత మొత్తం సిద్ధంగా ఉందని లేఖ(లెటర్ ఆఫ్ క్రెడిట్-ఎల్‌సీ) జారీ చేస్తుంది. దానిని విద్యుత్ సంస్థలకు సమర్పించి కరెంటు కొనాలి. విద్యుత్ సరఫరా చేయగానే బ్యాంకు నేరుగా సంబంధిత విద్యుదుత్పత్తి సంస్థకు సొమ్ము చెల్లిస్తుంది. ఇందుకోసం నెలకు రూ.వెయ్యి కోట్లు అవసరమని రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు(డిస్కంలు) లెక్కలేశాయి. దక్షిణాది రాష్ట్రాల డిస్కంలు చేసిన మిన్నపంతో 'రాష్ట్ర ప్రభుత్వ సొంత విద్యుత్కేంద్రాల్లో(జెన్‌కో) ఉత్పత్తి చేసి, కొనుక్కునే కరెంటుకు ఎల్‌సీ వర్తించదంటూ' కేంద్ర విద్యుత్ శాఖ మినహాయింపు ఇచ్చింది. తెలంగాణలో జెన్‌కో, సింగరేణి కూడా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉన్నందున ఈ రెండింటి నుంచి డిస్కంలు కొనే కరెంటుకు కూడా మినహాయింపు లభించినట్లైంది. సౌర విద్యుత్ కేంద్రాల నుంచి కొనే కరెంటుకు కూడా మినహాయింపు ఉండని తెలంగాణ డిస్కంలు తెలిపాయి. ఈ మూడు కలిపినా రాష్ట్రంలో వాడుతున్న మొత్తం కరెంటులో 50 శాతం లోపే ఉంది. మిగిలిన సగం కరెంటును తెలంగాణ డిస్కంలు ఎన్టీపీసీ, భద్రీనాథ్ జెన్‌కోతో పాటు ప్రైవేటు విద్యుత్కేంద్రాల నుంచి రోజూ కొంటున్నాయి. వాటి నుంచి నిరంతర విద్యుత్ సరఫరా కావాలంటే నెలకు రూ.1000 కోట్ల వరకూ ముందుగా ఎల్‌సీ రూపంలో కట్టాలి. ఈ నిబంధన వల్ల నెల ఒకటో తేదీ నుంచి అమల్లోకి రావొంది. వెంటనే నిధులు విడుదల చేయకపోతే కరెంటు సరఫరా రాకు ఇబ్బందులు వస్తాయని ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకరరావు ప్రభుత్వానికి లేఖ రాశారు.



రూ.600 కోట్లు ఇచ్చినా చాలు

వివిధ వర్గాలకు రాయితీపై కరెంటు సరఫరా చేస్తున్నందున ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వం రూ.415 కోట్లను డిస్కంలకు విడుదల చేస్తోంది. అదనంగా మరో రూ.600 కోట్లు ఇచ్చినా సర్దుబాటు చేసుకుంటామని డిస్కంలు ప్రభుత్వానికి తెలిపాయి. ఇప్పటికిచ్చిన సొంత వనరుల నుంచి చెల్లించే ఆర్థిక సహాయం తీసుకుంటామని ప్రభుత్వం చెప్పినట్లు సీఎండీ ప్రభాకరరావు 'ఈనాడు'కు చెప్పారు. ఎల్‌సీ నిబంధన వల్ల కరెంటు కొనుగోలు, చెల్లింపులకు ఇబ్బందులు తప్పవని ఆన్ని రాష్ట్రాల డిస్కంలు ఆందోళన చెందుతున్నాయని ఆయన వివరించారు. ఈ అంశంపై ఈ నెల 29న మరోసారి ఎస్‌ఆర్‌డీపీ సమావేశం జరగనుంది. ఆ తరువాత తదుపరి కార్యాచరణ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

హైదరాబాద్ అభివృద్ధిపై ఆకృతులను రూపొందించండి

ఏఈసీఓఎం ప్రతినిధులను కోరిన సీఎస్ ఎస్‌కే జోషి

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: హైదరాబాద్ నగర అభివృద్ధికి సంబంధించిన ఆర్కిటెక్చర్ డిజైన్(ఆకృతి)లను రూపొందించాలని ఏఈసీఓఎం ప్రతినిధులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌కే జోషి కోరారు. సచివాలయంలో శుక్రవారం హాంకాంగ్‌కు చెందిన ఆ సంస్థ ఆసోసియేట్ డైరెక్టర్ సీనీ సీ. ఎస్ చియావో, సీనియర్ ఫైస్ ప్రెసిడెంట్ నాన్సీలిస్ ఏఏతో సీఎస్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దారిద్రత నేపథ్యం ఉన్న హైదరాబాద్ మంచి చాతావరణంలో బలీ హాబ్‌గా అభివృద్ధి చెందుతోందన్నారు. ఏఈసీఓఎం సంస్థకు నగరాలకు సంబంధించి మాస్టర్‌ప్లాన్ డిజైన్ రూపకల్పనలో ఉన్న అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని సలహాలు ఇవ్వాలని కోరుతున్నామని ముగ్గురిలో శాఖ ముఖ్యకార్యదర్శి అర్వింద్‌కుమార్ తెలిపారు. హైదరాబాద్‌లో ఇప్పటికే వివిధ ప్రాంతాలను సందర్శించామని, అభివృద్ధికి సంబంధించిన అభ్యర్థులను అందించడానికి సిద్ధంగా ఉన్నామని సీనీ సీ.ఎస్ చియావో తెలిపారు. నగరాభివృద్ధిలో పాటు ట్రాఫిక్ నిర్వహణ, ఉపాధి కల్పన, సరస్సుల సుందరీకరణ తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

శిక్షణతో 3895 మందికి ఉపాధి

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అనంతరం..ఇప్పటికే 3895 మందికి ఉద్యోగాలు లభించాయని ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఆయన శుక్రవారం ఎస్సీ కార్పొరేషన్, టెక్నాలెజీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ ఆదారిత కోర్సులను పూర్తిచేసిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. కొత్తగా చేరిన శిక్షణుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్న కోర్సులను ఎంపిక చేసి 12 సంస్థల ద్వారా 4211మందికి శిక్షణ ఇప్పిమని మంత్రి చెప్పారు. సభలో కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ లచ్చిరాం, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

9 మంది గిరిజనులకు విదేశీ విద్య

ఈనాడు, హైదరాబాద్: అంబేద్కర్ విదేశీ విద్య పథకం కింద తొమ్మిదిమంది గిరిజన యువతను ఎంపిక చేశామని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి బెన హర్ మహేష్‌దత్ ఎక్కా తెలిపారు.సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన మౌఖిక పరీక్షలకు 25 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. వీరికి రూ.20లక్షల మేరకు ఉపకార వేతనం ఇస్తామన్నారు. ఇంటర్వ్యూలు జరిపిన అధికారుల బృందంలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ క్రిస్టినా, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ ఆంజనేయ ప్రసాద్, ఉస్మాన్ విద్యామండలి కార్యదర్శి శ్రీనివాస్, ఎస్సీ-ఎస్టీ సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు శ్రీని వాస్‌రెడ్డి, నవీన్ నికోలస్ ఉన్నారు.

'సాధారణ' పుస్తకావిష్కరణ

గిరిజన సంక్షేమ శాఖ చేపట్టిన పథకాల అమలు, తదితర అంశాలతో రూపొందిన పుస్తకాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి ఆవిష్కరించారు. కార్యక్రమానికి కమిషనర్ క్రిస్టినా, టీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం హాజరయ్యారు.

హైదరాబాద్‌లో డెంగీ కేసులు అత్యధికం

రాష్ట్రవ్యాప్తంగా 1256.. రాజధానిలో 338 నమోదు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో డెంగీ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఈ ఏడాదిలో. ఈనెల 22వరకూ 1256 డెంగీ జ్వరాలు నమోదు కాగా.. గత 25 రోజులలోనే 316 మందిలో డెంగీని నిర్ధారించారు. అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 338 కేసులు నమోదు కాగా, ఆ తర్వాత స్థానంలో రంగారెడ్డి(165), మేడ్చల్(111) జిల్లాలున్నాయి. ఇవి ప్రభుత్వ గణాంకాలు కాగా, ప్రైవేటులో నమోదవుతున్న కేసుల సంఖ్యను పూర్తి స్థాయిలో పరిగణనలోకి తీసుకుంటే.. ఇంకా రెట్టింపు డెంగీ కేసులు నమోదవుతున్నట్లు తెలుస్తోంది. గతేడాది ఇదే సమయానికి(తొలి ఏడు నెలల్లో) సుమారు 525 కేసులు నమోదు కాగా, ఈ ఏడాదిలో ఇప్పటివరకూ రెట్టింపు 1256 కేసులు నమోదవ్వడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. జ్వరం, ఒళ్లునొప్పులు, తలనొప్పి, నీరసం వంటి లక్షణాలు కనిపించగానే రోగులు ఆసువత్రులకు పరుగులు పెడుతున్నారు. వాన నీరు ఏదో ఒక వస్తువులోనో, పాత సామగ్రిలోనో.. ఇంటి పరిసరాల్లోని గుంతల్లో నిల్వ ఉండటం.. వెరసి డెంగీ దోమ పెరగడానికి అనువైన వాతావరణం ఏర్పడుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

డెంగీ ముప్పు అధికంగా ఉన్న జిల్లాలు

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, ఖమ్మం, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్, పెద్దపల్లి, కరీంనగర్.

16 విభజన అంశాలు అపరిష్కృతం

సభకు సమర్పించిన ఏపీ ప్రభుత్వం • తాజా పరిస్థితిపై నివేదిక

ఈనాడు, అమరావతి: విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఇంకా ఆపరిష్కృతంగా ఉన్న అంశాల తాజా పరిస్థితిని తెలియజేసే పత్రాన్ని (స్టేటస్ నోట్) రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం శాసనసభకు సమర్పించింది. అనగాని సత్య ప్రసాద్ తదితర తెదేపా సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా 60 పేజీల పత్రాన్ని ప్రభుత్వం సభకు సమర్పించింది. తొమ్మిది ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఇంకా పరిష్కారం కాని 16 అంశాల గురించి ప్రభుత్వం ఆ నోట్‌లో వివరించింది. విభజన చట్టం షెడ్యూల్ 9లోని 89, షెడ్యూల్ 10లోని 142 సంస్థల తాజా పరిస్థితిని ప్రత్యేక అనుబంధాల రూపంలో ప్రభుత్వం పొందుపరిచింది. దిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ విభజన, ఏపీజెన్‌కోకు తెలంగాణ విద్యుత్ సంస్థలు చెల్లించాల్సిన బకాయిలు, విద్యుత్ రంగానికి చెందిన 1,157 మంది ఉద్యోగుల విభజన, షెడ్యూల్ 9లోని ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్‌లు, షెడ్యూల్ పదిలోని ప్రభుత్వ సంస్థలు, ఈ రెండు షెడ్యూళ్ల పరిధిలోకి రాని ఇతర సంస్థల విభజనతో పాటు, ఇతర శాఖలకు సంబంధించిన తాజా పరిస్థితిని వివరించింది. ఏపీ భవన్ ఆస్తుల విభజనకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన రెండు బిల్లుకాలు(ఆప్షన్లు) తమకు ఆమోదయోగ్యం కాదని కోర్టుకి సమర్పించిన రిట్‌పిటిషన్‌లో తెలంగాణ ప్రభుత్వం పేర్కొన్నట్లు తెలిపింది. ఏపీ భవన్ ఆస్తుల విలువ రూ.7,110 కోట్లుగా పేర్కొంది. రాష్ట్ర కేడర్‌కు చెందిన 713 మంది ప్రభుత్వ ఉద్యోగుల విభజన ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపింది.

ఈనాడు
విజేత
sports@eenadu.in

శనివారం జులై 27, 2019 | కరీంనగర్ | 7

ఒంటి చేతో ఓడించేస్తుంది

టేబుల్ టెన్నిస్‌లో రెండు చేతులకు చాలా పని ఉంటుంది. బంతి ఎటు వెళితే అటు వైపు హస్తాలను మెరుపు వేగంతో తిప్పగలగాలి...! ఇలాంటి ఆటలో ఆమె ఒక చేయి లేకుండానే ఆడుతోంది. అలాగని ఆమె ఆట తక్కువేమీ కాదు. రెండు చేతులు సక్రమంగా ఉన్న వారిని మించి ఆడగలదు.. వారిని ఓడించగలదు.. బైటివ్ళ కొట్టగలదు.. ఆ ధీరవనిత పేరు మెలిస్సా టాపర్.. ఒక చేయి మాత్రమే పని చేస్తున్నా టీటీలో అద్భుతంగా రాణిస్తోంది ఈ 29 ఏళ్ల ఆస్ట్రేలియా అమ్మాయి.

నిబంధనలు మార్చి: టీటీలో సర్వీస్ చేసేటప్పుడు అరచేతిలో బంతిని ఉంచి, ఆ తర్వాత దాన్ని ఎగరేసి మరో చేతితో కొట్టాలి. అయితే ఎడమ చేతితో ఆడే మెలిస్సా విషయంలో అలా చేయడం సాధ్యపడదు. కుడి చేతిని తిప్పడానికి వీలుండదు. దాంతో కుడి చేతి మొదట వేలు, ప్రధాన వేలు మధ్యలో బంతిని పట్టుకొని, అలాగే దాన్ని ఎగరేసి ఆమె సర్వీస్ చేస్తోంది. ఆ విషయంలో నిబంధనలను మినహాయించి ఆమెకు ప్రత్యేక అనుమతినిచ్చారు. ఆమె సర్వీస్ విషయంలో అంపైర్లు అభ్యంతరాలు లేవనెత్తిన సందర్భాలూ ఉన్నాయి. ఓ పైపు ఆటలో మెరుపులు మెరిపిస్తూనే.. మరోపైపు తన మాటలతో దివ్యాంగుల్లో స్ఫూర్తి నింపుతోందిమెలిస్సా. వివిధ కార్యక్రమాల ద్వారా తనలాంటివారికి మార్గదర్శిగా నిలుస్తోంది.

మెలిస్సాకు చిన్నతనం నుంచే కుడిచేయి పనిచేయదు. చూడడానికి రెండు చేతులు ఉన్నట్లు కనిపించినా.. పని చేసేది ఎడమ చెయ్యి మాత్రమే. జనన సమయంలో మెలిస్సా తల్లి గర్భం నుంచి సగం మాత్రమే బయటకు వచ్చి ఇరుక్కుపోయింది. దాంతో వైద్యులు తన కుడిచేయిని మధ్యకొని బయటకు లాగాల్సి వచ్చింది. అందువల్ల ఆమె మెడ కుడి భుజం మధ్య నరాలు తెగిపోయాయి. తొలి నాలుగు నెలల వరకు ఆమె చేయిని కదిలించలేకపోయింది. ఆ తర్వాత వైద్యులు పిక్క నరాలను తీసి భుజంలోని నరాలను అతికించడంతో కొద్దిగా కదుపగలిగింది. భుజం సాయంతో చేయిని కదిలించగలదు కానీ మణికట్టును మాత్రం తిప్పలేదు. ఆ చెయ్యి పెరుగుదల అక్కడితోనే ఆగిపోయింది. అయినా ఆమె తన వైకల్యాన్ని చూస్తూ దిగులు పడుతూ కూర్చోలేదు. ఎడమ చేతినే అస్త్రంగా మార్చుకుంది. టీటీ రాకెట్ చేతబట్టింది. ఆటలో సంచలనాలు సృష్టిస్తూ దూసుకెళ్తోంది. ఇప్పుడు ఆమె లక్ష్యం టోక్యో ఒలింపిక్స్ స్వర్ణం.

ఒలింపిక్స్, పారాలింపిక్స్‌లో..

కుడి చేయి పని చేయకున్నా.. ధైర్యంతో ముందడుగు వేసిన మెలిస్సా ఎనిమిదేళ్ల వయసులో టీటీ ప్యాడిలను చేతబట్టి.. ఈ ఆటలో ఆరి తేరింది. ఆస్ట్రేలియాలో నంబర్‌వన్ టీటీ క్రీడాకారిణి అయ్యింది. అండర్-18 ఒసియానియా ఛాంపియన్ అయిన ఆమె.. ఆస్ట్రేలియా సీనియర్ జట్టు తలుపూ తట్టింది. ఆమెకు వైకల్యం ఉండడంతో పారా క్రీడల్లోనే ఆడాలనే బత్తిడి ఎదురైంది. అయితే ఒకవైపు పారా క్రీడల్లో ఆడుతూనే సకలాంగుల క్రీడల్లోనూ పాల్గొనేది. వివిధ పోర్టీల్లో ప్రాతినిధ్యం వహించి మామూలు క్రీడాకారులపై విజయాలతో బ్రిటిష్ సొంతం చేసుకొని స్థాయికి ఎదిగింది. 2012 లండన్ పారాలింపిక్స్‌లో ఆస్ట్రేలియా తరపున ప్రాతినిధ్యం వహించింది. 2014 కామన్వెల్త్ క్రీడల్లో టీమ్ కాంస్యం సొంతం చేసుకుంది. అదే ఏడాది ప్రపంచ పారా టీటీ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యంతో ఆస్ట్రేలియా నుంచి ఆ మనత సాధించిన తొలి క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. ఆ ప్రదర్శనతో 2016 రియో ఒలింపిక్స్, పారాలింపిక్స్‌లో దేశం తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికై సరికొత్త రికార్డు నమోదుచేసింది. నిరుడు కామన్వెల్త్ క్రీడల స్ఫూర్తంతో పాటు ప్రపంచ పారా ఛాంపియన్‌షిప్‌లో మరో కాంస్యాన్ని ఖాతాలో వేసుకుంది.

హూహా.. హూహా.. హమ్‌బీ రగ్బీ!

రగ్బీ చూస్తుంటేనే భయమేస్తుంది. ఒకరినొకరు బలంగా ఢీకొంటారు. తోసుకుంటారు..! బంతి కోసం బాహాబాహీకి దిగుతారు. వామ్మో అలా ఆడితే దెబ్బలు తాకవా.. అనిపిస్తుంది. ఇలాంటి ఆటలు అమ్మాయిలు ఆడితే..! అందులోనూ తెలుగమ్మాయిలు ఈ ఆటను కెరీర్‌గా మార్చుకున్నారని.. జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నారంటే ఆశ్చర్యమే కదా. అవును.. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడిప్పుడే ఆదరణ చూరగొంటున్న రగ్బీ క్రీడలో అమ్మాయిలు సత్తా చాటుతున్నారు. జాతీయ సాయి టోర్నీల్లో మెరుస్తూ జేజేలు కొట్టించుకుంటున్నారు. ఇంతకీ మనమ్మాయిలేంటి.. రగ్బీ లాంటి కఠినమైన క్రీడను కెరీర్‌గా ఎంచుకుని అందులో రాణించడమేంటి? చూద్దాం పదండి.

రగ్బీ మ్యాచ్ చూస్తే.. క్రీడాకారులు ఆట ఆడుతున్నారా లేదా గొడవ పడుతున్నారా అనే భావన కలగక మానదు. ఇలాంటి ఆటలో అడుగుపెట్టడానికి అబ్బాయిలే ఆలోచిస్తారు. అలాంటిది మరి అమ్మాయిల సంగతి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అమ్మాయివి అలాంటి ఆటలాడవు ఏమిటీ అని మొదటి ప్రశ్న ఇంటి నుంచే మొదలవుతుంది. ఆ ఎగరడాలు, డీకొట్టడాలు.. మహిళలు ఇలాంటివి చేయొద్దా అని అడిగేవాళ్లు ఎంతోమంది. వాటన్నింటినీ దాటి ఆటలో మెరుగైన ప్రదర్శనతో సమాధానమిస్తున్నారు తెలంగాణ క్రీడాకారిణులు. సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో సాధన చేస్తూ జాతీయ స్థాయికి ఎదిగారు. భారత జట్టుకు ఎంపికవ్వాలనే లక్ష్యంతో సాధన చేస్తున్నారు.

ముందు తల్లిదండ్రులతో ఆడించి..: ఇంతకుముందు రగ్బీ జట్టు చెప్పుకోదగ్గ ప్రదర్శన చేసినా పెద్దగా వెలుగులోకి రాలేదు. 2016 తర్వాత చేపట్టిన చర్యల కారణంగా పరిస్థితిలో గణనీయ మార్పు వచ్చింది. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రగ్బీ క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారిణులను కొంతమందిని తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. మారుమూల గ్రామాల్లోని అమ్మాయిల్లో ఉన్న నైపుణ్యాలను గుర్తించేందుకు పాఠశాల, కళాశాలకు వెళ్లి ఆట గురించి అవగాహన కల్పించారు. అయితే రగ్బీ అంటే కొట్టుకోవడం అని మాత్రమే తెలిసిన తల్లిదండ్రులు తమ పిల్లల్ని పంపడానికి నిరాకరించారు. దాంతో ముందు తల్లిదండ్రులకు ఆట గురించి అవగాహన కల్పించాలని, వాళ్లతో ఓ సారి ఆడిస్తే ఫలితం ఉండే అవకాశం ఉందని తలంచి ప్రత్యేకంగా వాళ్ల కోసమే గత ఏడాది "అమ్మానాన్న హల్‌చల్" పేరుతో కార్యక్రమం ఏర్పాటు చేసి రగ్బీ ఆడించారు. తాము చూసినదానికి, ఆడించినదానికి చాలా తేడా ఉందని తమ అభిప్రాయాన్ని మార్చుకొని పిల్లల్ని క్రీడ వైపు ప్రోత్సహించారు. అలా మొదలైన తెలంగాణ రగ్బీ ప్రస్థానం అనతికాలంలోనే మంచి ఫలితాల దిశగా సాగుతోంది. "తమ కూతుళ్లను ఆటలోకి పంపించడానికి ముందు తల్లిదండ్రులు చాలా భయపడ్డారు. కానీ ఒక్కసారి వాళ్లు ఆ ఆట ఆడిన తర్వాత తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు. పిల్లల్ని ప్రోత్సహించడం మొదలెట్టారు" అని తెలంగాణ రగ్బీ సంఘం కార్యదర్శి దోసపాటి రాము తెలిపాడు.

సినిమాల్లో మాపించినట్లు కాదు: రగ్బీ అనగానే ఆటగాళ్లు ఒకరికొకరు తోసుకుంటారు.. కొట్టుకుంటారు.. గాయాలు ఎక్కువగా అవుతాయి అనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. దానికి కారణం సినిమాల్లో ఆటను అలా చూపించడమే. అదే ఒక్కసారి ఆటలోని నియమాలు, నిబంధనలు తెలిసి ఆడడం మొదలెడితే ఎలాంటి ఇబ్బంది లేకుండా సాఫీగా సాగిపోవచ్చు. అలాగే రగ్బీ.. చాలా క్రీడల సమ్మేళనంగా ఉంటుంది. వెయిట్‌లిఫ్టింగ్‌లో బరువులెత్తినట్లు.. రగ్బీలో క్రీడాకారుల్ని ఎత్తాల్సి ఉంటుంది. రెజ్లింగ్‌లో తలపడినట్లే.. రగ్బీలోనూ ప్రత్యర్థి క్రీడాకారుణిని ఎదిరించాల్సి ఉంటుంది. ఓ స్ప్రింటర్ లాగా పరుగెత్తాలి.. ఓ కబడ్డీ ప్లేయర్ లాగా ప్రత్యర్థికి చిక్కకుండా ఉండాలి.. ఫుట్‌బాలర్ తరహాలో ప్రత్యర్థి డిఫెన్స్‌ను చేదించే వేగంగా చూసుకొనే సామర్థ్యం అలవరచుకోవాలి.

ఇప్పుడిలా: ప్రస్తుతం పురుషుల, మహిళల రగ్బీ జట్లు క్రమంగా మెరుగవుతూనే ఉన్నాయి. ఇటీవల పట్నాలో జరిగిన జాతీయ రగ్బీ (7s7) ఛాంపియన్‌షిప్‌లో పురుషుల జట్టు ఆకట్టుకొనే ప్రదర్శన చేసింది. మలేషియా వేదికగా గత నెలలో జరిగిన ఆసియా మహిళల ఛాంపియన్‌షిప్ (15s15) డివిజన్-1 టోర్నీలో సింగపూర్‌పై గెలిచిన భారత జట్టు తొలి అంతర్జాతీయ విజయాన్ని ఖాతాలో వేసుకొని చరిత్ర సృష్టించింది. ఆ విజయం స్ఫూర్తి రగిల్చింది అమ్మాయిలు చెబుతున్నారు. అయితే సాధన చేసేందుకు సరైన మైదానాలు లేకపోవడం క్రీడాకారిణులకు సమస్యగా మారింది. "మాకు ప్రత్యేకంగా మైదానమంటూ లేదు. ప్రస్తుతం ఉస్మానియా మైదానంలో సాధన చేస్తోన్నాం. ఇప్పుడు పరేడ్ మైదానంలో సాధన చేస్తున్నాం. మన దగ్గర ఎంతో ప్రతిభ ఉంది. దాన్ని సానబెడితే అద్భుత ఫలితాలు వస్తాయి. ప్రభుత్వం నుంచి సహకారం లభిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. త్వరలో జిల్లాల్లోని పాఠశాలలకు వెళ్లి రగ్బీపై అవగాహన కల్పించబోతున్నాం. శిక్షణ శిబిరాలు నిర్వహిస్తాం" అని రాము పేర్కొన్నారు.

చూడగానే నచ్చేసింది

"రగ్బీ అంటే చాలా ఇష్టం. మొదటిసారి ఓ మైదానంలో అబ్బాయిలు ఆడుతూంటే చూశా. అప్పుడే తెగ నచ్చేసింది. సవాళ్లను ఎదుర్కోవడం అంటే నాకిష్టం. అందుకే ఆటలో అడుగుపెట్టా. ఏడాది నుంచి ఆడుతున్నా. రోజూ మిడ్‌ఫీల్డర్ నుంచి పరేడ్ మైదానానికి సాధన కోసం ప్రయాణం చేస్తుంటా. ఆ తర్వాత మళ్లీ కళాశాలకు వెళ్లాలి. అమ్మానాన్నలు ఎవ్వరూ నన్ను ప్రోత్సహిస్తూనే ఉంటారు. వాళ్ల మద్దతుతోనే ఈ స్థాయికి చేరుకోగలిగా. ఆట మొదలెట్టిన తొలి రోజుల్లో బాగా ఇబ్బంది పడ్డా. కింద పడడంతో దెబ్బలు తగిలేవి. కానీ పట్టుదలతో ప్రయత్నించి మెరుగయ్యా. గత ఏడాది జాతీయ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రం తరపున బరిలో దిగా. ఈ ఆట వల్ల పోరాటతత్వం అలవడుతోంది. ఏ సమస్యనైనా ఎదుర్కోగలమనే ధీమా కలుగుతోంది. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాలన్నదే నా లక్ష్యం"

– కొనిరెడ్డి అరుణ జ్యోతి

అమ్మ భయపడుతోంది

"మాది వరంగల్ జిల్లా. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నాం. చిన్నప్పటి నుంచి ఆటల్లో చురుగ్గా ఉండేదాన్ని. బాగా పరుగెత్తేదాన్ని. ఆరి మాసీ మా పాఠశాలలో రగ్బీ వైపు ప్రోత్సహించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని మంచి ప్రదర్శన చేశా. రాష్ట్ర జట్టుకు ఎంపిక కీశాను. నాన్న ప్రోత్సహిస్తూనే ఉన్నా కూడా.. దెబ్బలు తగులుతాయేమోనని అమ్మ తెగ భయపడుతోంది. గత ఏడాది అండర్-18 జాతీయ ఛాంపియన్‌షిప్‌లో ఆడా. మిగతా జట్లను చూస్తే ముందు భయమేసినా. ఆత్మవిశ్వాసంతో ఆడి రాణించాం. రోజూ కొత్త కొత్త టెక్నిక్‌లు నేర్చుకుంటూనే ఉంటాం. వీలైన సమయాల్లో యూట్యూబ్‌లో చూసి ఆటపై పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తా"

– బానోత్ శిరీష నాయక్

ఎలా ఆడాలి..

సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో ఈ ఆటను ఆడతారు. టెన్నిస్‌లో మాదిరిగా ఆటగాడు కోర్టు బయట ఉండి బమాలకు కొట్టాలి. ప్యాడిల్‌ను తాకే సమయంలో బంతి సడుము కంటే కింద ఉండాలి.

ఆ బంతి బమాలగా ఉన్న సర్వీస్ ప్రాంతంలో పడితేనే సర్వీస్‌ను సరైందిగా భావిస్తారు. లేదంటే దాన్ని ఫాల్ట్‌గా లెక్కిస్తారు.

నెట్‌కు ఆటు, ఇటు ఉన్న ఏడు అడుగుల దూరాన్ని కిచెన్‌గా పిలుస్తారు. ఆట సమయంలో ఆ ప్రాంతంలో అడుగుపెడితే ఫాల్ట్ కింద పరిగణిస్తారు. ఒకవేళ బంతి కిచెన్‌లో పడితే దాన్ని రిటర్న్ చేయడంకు ఆ ప్రాంతంలో అడుగుపెట్టవచ్చు. వెంటనే సర్వీస్ ప్రాంతానికి తిరిగి వెళ్లిపోవాలి.

సర్వీస్ చేశాక మొదట బంతి అవతలి కోర్టులో బౌన్స్ అయ్యాకే దాన్ని రిటర్న్ చేయాలి. సర్వీస్ రిటర్న్ కూడా మొదట ప్రత్యర్థి కోర్టులో బౌన్స్ అవ్వాలి. ఆ తర్వాత బౌన్స్ కాకముందే బంతిని అందుకోవచ్చు.

ఫాల్ట్ అయ్యేవరకు సర్వీస్‌ను కొనసాగించొచ్చు. సింగిల్స్‌లో ఫాల్ట్ అవ్వగానే ప్రత్యర్థికి సర్వీస్ వెళ్తుంది. డబుల్స్‌లో ఇద్దరు ఆటగాళ్ల సర్వీస్‌లు ఫాల్ట్ అయ్యాకే ప్రత్యర్థి బృందానికి సర్వీస్ వెళ్తుంది.

సాధారణంగా 11 పాయింట్లకు ఓ గేమ్ పూర్తవుతుంది. కొన్ని టోర్నీల్లో 15, 21 పాయింట్లకు ఓ గేమ్‌గా నిర్ణేశిస్తారు. రెండు పాయింట్ల అంతరంతో మొదట 11 పాయింట్లు సాధించిన ఆటగాడు లేదా జట్టుకు గేమ్ దక్కుతుంది. మూడు గేమ్‌ల్లో తొలత రెండు గెలిస్తే విజయం సొంతమవుతుంది.

ఆ మూడు ఆటలు పికిల్ బాల్‌లో..

ఈ ఆట మీకు తెలుసా..!

నాలుగు స్కోర్లలు, నాలుగు కాన్సాలు భారత అతిగొప్ప మనీత ఇది. జర్మన్ ఓపెనర్‌లో సాధించారు. ఇంతకీ ఏ ఆటలో అంటారా..? పికిల్ బాల్‌లో..! అవును.. పికిల్ బాల్..! వినడానికి కొత్తగా ఉంది కదూ..! నిజానికి ఈ ఆట కొత్తగా పుట్టుకొచ్చిందేం కాదు.. 1960ల్లో కనిపెట్టారు. పిల్లలు ఆడుకోవడంకు వీలుగా మొదలైన ఈ ఆటను ఇప్పుడు పెద్దల మధ్య నిర్వహిస్తున్నారు. మరి దీని గురించి తెలుసుకుందామా..!

టెన్నిస్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ తెలుసా..? అయితే ఈ పికిల్ బాల్ గురించి తెలుసుకోవడం పెద్ద కష్టమేం కాదు. ఈ మూడు ఆటల కలయికే పికిల్ బాల్ అనుకోవచ్చు.

బ్యాడ్మింటన్ కోర్టు కొలతలో ఉండే కోర్టులో దీన్ని ఆడతారు. కాకపోతే నెట్ టెన్నిస్‌లో మాదిరిగా కింద కట్టి ఉంటుంది. ఆట టెన్నిస్‌ను పోలి ఉంటుంది. బంతి టెన్నిస్ బంతి కాదు. ఇబ్బడి రంధ్రాలుండే ప్లాస్టిక్ బంతిని ఉపయోగిస్తారు. అయితే ఆ బంతిని కొట్టేందుకు రాకెట్ కాకుండా ప్యాడిల్‌ను ఉపయోగిస్తారు. టేబుల్ టెన్నిస్ ఆడతారు కదా.. అలాంటిదే కాస్త పెద్ద పరిమాణంలో ఉంటుంది.

ఈ ఆటను ఇండోర్, ఔట్‌డోర్‌లో ఆడతారు. వివిధ వయసుల వీళ్లాగాల్లో మ్యాచ్‌లు, టోర్నీలు నిర్వహిస్తారు. అమెరికా, ఐరోప దేశాల్లో ఎక్కువగా ఇష్టపడతారు. భారత్‌లోనూ ఈ మధ్య గుర్తింపు లభిస్తోంది. దీనికి జాతీయ సమాఖ్య కూడా ఉంది. అయితే ఇది ఒలింపిక్ క్రీడ కాదు.

బంతి

ప్లాస్టిక్‌తో తయారు చేస్తారు. 2.75 అంగుళాల చుట్టుకొలతతో రంధ్రాలతో ఉంటుంది.

ప్యాడిల్

గట్టిగా ఉంటుంది. చెక్క, మెటల్, గ్రాఫైట్‌లతో రూపొందిస్తారు.

ఈనాడు సినిమా



మాస్ పాండే

అక్షయ్‌కుమార్‌కు సినిమాయే లోకం. ఈ ఏడాది 'కేసరి'తో విజయాన్ని అందుకున్నారు. ఆయన కమర్షియల్ చిత్రాల్లో మెప్పిస్తూనే నందేశాత్మక చిత్రాలతోనూ ఆకట్టుకుంటున్నారు. ఆయన నుంచి మరో మాస్ మసాలా ఎంటర్‌టైనర్ రాబోతుంది. అదే 'బచ్చన్ పాండే'. 'రౌడీ రాథోడ్' తరహాలో మాస్ అంశాలతో వినోదాత్మకంగా సాగుతుందని చిత్రవర్గాలు చెబుతున్నాయి. తాజాగా 'బచ్చన్ పాండే'లో అక్షయ్ వర్షన్‌లుక్ విడుదలైంది. కుడలు తిరిగిన శరీరంపై లుంగీ, మెడలో బంగారు గొలుసులు, నుదుట బొట్టుతో ఉన్న అక్షయ్ లుక్ ఆకట్టుకుంటుంది. వర్షన్ సామ్‌జీ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సాజిద్ నడియాడ్‌వాలా నిర్మాత. 2020 క్రిస్మస్‌కి ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు ట్విటర్ ద్వారా ప్రకటించారు అక్షయ్. అక్షయ్ నటించిన 'హౌస్‌ఫుల్ 4', 'గుడ్‌న్యూస్' చిత్రాలు ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. వచ్చే ఏడాది కూడా అక్షయ్ షెడ్యూల్ ఖాళీ లేదు. అయన నుంచి 'సూర్యవంశీ', 'లక్ష్మీబాంబ్' రానున్నాయి.

క్రిస్మస్‌కు పోటీ తప్పదా! : 'బచ్చన్ పాండే'తో పాటు క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల్ని అలరించడానికి ఆమీర్‌ఖాన్ 'లాల్ సింగ్ చడ్డా', ఎన్ రంజన్ దర్శకత్వంలో అజయ్‌దేవగణ్, రణ్‌బీర్‌కపూర్ నటిస్తున్న చిత్రం కూడా రానున్నాయి. 2020 క్రిస్మస్‌కి బాక్సాఫీసు వద్ద అగ్ర హీరోల మధ్య పోటీ తప్పేలా లేదు.

స్నేహ

కలియుగ 'కురుక్షేత్రం'

అర్జున్, సోనూసూద్, దర్శన్, అబిల్ గౌడ్, రవిచంద్రన్, స్నేహ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం 'కురుక్షేత్రం'. నాగన్న దర్శకుడు. మునిరత్నం నిర్మాత. రాకోలిన్ వెంకటేష్ సమర్పకుడు. త్రీడీలో రూపొందించిన చిత్రమిది. హైదరాబాద్‌లో ప్రచార చిత్రాన్ని, పాటల్ని ప్రముఖ నిర్మాత టీపీఎస్‌ఎన్ ప్రసాద్ విడుదల చేశారు. అర్జున్ మాట్లాడుతూ "నిర్మాత ఖర్చుకు వెనుకాడకుండా తీర్చిదిద్దిన చిత్రమిది. నేను కర్ణుడిగా నటిస్తున్నా. అన్ని రసాలూ ఉన్న పాత్ర ఇద"న్నారు. "పౌరాణిక పాత్ర చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంద"న్నారు సోనూసూద్. "మన దేశంలో రూపొందిన మొట్టమొదటి మైథలాజికల్ త్రీడీ సినిమా ఇదే. ఇలాంటి చిత్రాన్ని నిర్వించడానికి చాలా ధైర్యం ఉండాల"న్నారు దర్శకుడు. నిర్మాత మాట్లాడుతూ "ఈ తరానికి మహాభారతాన్ని పరిచయం చేయాలన్న ఉద్దేశంతోనే ఈ చిత్రాన్ని రూపొందించాం. అయిదు భాషల్లో ఒకేసారి విడుదల చేస్తున్నాం. అంబరీష్ ఈ చిత్రంలో టీమ్యుడిగా నటించార"న్నారు. "తెలుగు తెరపై ఇదో గొప్ప అనుభవమ"న్నారు రాక్‌లైన్ వెంకటేష్. ఈ కార్యక్రమంలో వెన్నెలకంటి, దర్శక తదితరులు పాల్గొన్నారు.

ఇలాంటి సినిమా చేయకూడదనుకున్నాను

'ఖాన్‌దానీ షఫాఖానా'లో నేను సెక్స్ క్లినిక్ నడిపే అమ్మాయిగా నటించడంపై చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తొలుత ఈ కథ నా దగ్గరకొచ్చినప్పుడు ఇలాంటి సినిమా అస్సలు చేయకూడదు అనుకున్నాను. అయితే పూర్తి స్క్రిప్ట్ చదివాక కచ్చితంగా చేయాలని నిర్ణయించుకున్నాను. సమాజంలోని సమకాలీన పరిస్థితులను ప్రస్తావిస్తూ, వాటిని హేతుబద్ధంగా ప్రశ్నించేలా ఈ సినిమా ఉంటుంది. 'మనం లైంగిక విషయాల గురించి ఎంతసు బహిరంగంగా మాట్లాడుకోవడం లేదు' కొంతమంది పురుష వైద్యులు గైనకాలజిస్టులుగా ఉన్నప్పుడు ఎవరూ ఆశ్చర్యపోరు. కానీ ఓ మహిళ సెక్స్ క్లినిక్ నడుపుతానంటే సొంత అన్నే 'నువ్వు అమ్మాయి ఉండి అలాంటి పని చేస్తావా' అని అంటారు. ఎందుకీ ద్వంద్వ స్వభావం' లైంగిక విజ్ఞానం ఎందుకంత రహస్యం' అనే విషయాలపై ఈ చిత్రం చర్చ లేవనెత్తుతుంది. ప్రజలు లైంగిక విషయాల గురించి మాట్లాడుకోవాలి. వారికి లైంగిక విజ్ఞానంపై అవగాహన పెరగాలనే ఉద్దేశంతోనే ఈ సినిమా చేశా.

● ఇటీవలి కాలంలో ఆగ్రతారలు కూడా సామాజిక కోణాలను ఆవిష్కరించే చిత్రాలను ఎంచుకునే సాహసం చేస్తుండటం శుభ పరిణామం. దీంతో దర్శకులు కూడా ప్రయోగాత్మక కథల వైపు వైర్యంగా అడుగులు వేస్తున్నారు. ఈమధ్య ఆ తరహా చిత్రాలు ప్రేక్షకుల మెప్పు పొందుతుండటం సంతోషకరం. అయితే సందేశాత్మక కథలకు వినోదం జోడించి చెబితేనే సరైన ఫలితం దక్కుతుంది.

● 'ఖాన్‌దానీ షఫాఖానా' సెక్స్ కామెడీ చిత్రమైనా ఎక్కడా హద్దు దాటదు. నిజానికి అన్ని తోనర్ల కన్నా కామెడీ చిత్రం చేయడమే చాలా కష్టం. నటీనటుల టైమింగ్ దగ్గర్నుంచి దర్శకుడి టేకింగ్ వరకూ అన్నీ సవ్యంగా ఉండాలి. లేకపోతే అభాసుపాలు అవుతుంది. సున్నిత హాస్యానికి, ఏవగింపుకు మధ్య ఓ చిన్న గీత ఉంటుంది. అది కథ రాసే విధానంపైనే ఆధారపడి ఉంటుంది. అందుకే కామెడీ పండించడం కష్టం.

● నా గత చిత్రం 'కళంక్' ఆశించిన ఫలితాన్ని పొందలేదు. అయినా నిరుత్సాహపడలేదు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండానే నా ప్రయాణం కొనసాగుతోంది. నిజానికి ఇప్పుడు నేను చాలా సినిమాలతో బిజీగా ఉన్నాను. ఓ నటిగా నేను చేసిన పాత్రకు ఎంతవరకూ న్యాయం చేశానన్నదే పరిశ్రమ గుర్తిస్తుంది. సినిమా ఫలితం మా చేతుల్లో లేదు.

● సినిమాల ఎంపిక విషయంలో నేను చాలా జాగ్రత్తగా ఉంటున్న మాట నిజమే. అది అవసరం కూడా. నా దగ్గరకు వచ్చిన ప్రతి సినిమాను అంగీకరించడం సాధ్యం కాదు. ఆ సమయానికి నాకు ఏ కథ నచ్చితే, అందులోని పాత్ర నా మనసుకు దగ్గరైతే తప్ప నేను ఆ సినిమాకు ఓకే చెప్పలేను.

నా తొమ్మిదేళ్ల సినీ ప్రయాణంలో నేను పోషించిన పాత్రలను చూస్తే గర్వంగా ఉంటుంది. నేను ఇప్పటికే పరిశ్రమలో ఉండగలుగుతున్నానన్నా, నా సినిమాల కోసం ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తున్నారన్నా తొలి నాళ్లలో నేను చేసిన పాత్రలే కారణం. వాటి వల్లే 'ఆకిర' లాంటి నాయికా ప్రాధాన్య యాక్షన్ చిత్రంలోనూ చేయగలిగాను. తొలినాళ్లలో ఎలాంటి సినిమా చేయాలో అన్న ఆలోచన ఉండేది. కానీ ఇప్పుడు వరుసగా వస్తున్న అవకాశాల్లో దేన్ని ఎంచుకోవాలో అని ఆలోచిస్తున్నా.

ఘరానా మోసగాళ్లు

ధృవ కరుణాకర్ హీరోగా నటించిన చిత్రం 'అశ్వమేధం'. నితిన్ జి. దర్శకుడు. సోన్యా శివంగి కేడీకర్ కథానాయికలు. ఆగస్టు 9న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. దర్శకుడు మాట్లాడుతూ "సైబర్ క్రైమ్ నేపథ్యంలో సాగే కథ ఇది. ఘరానా మోసగాళ్ల ఆగడాలని చూపిస్తున్నాం. ప్రియదర్శి వెన్నెల కిషోర్ పాత్రలు నవ్విస్తాయి. యాక్షన్ ఘట్టాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం. చరణ్ అర్జున్ మంచి పాటల్ని అందించారు. ప్రవర చిత్రాలకు మంచి స్పందన వచ్చింద"న్నారు. ప్రియా నాయర్, వందన యాదవ్, ఐశ్వర్య యాదవ్, రూపేష్, శుభ మల్లోత్రా ఈ చిత్రాన్ని నిర్మించారు.

శివంగి, ధృవ

నోనాక్షి సిన్హా

'ఖాన్‌దానీ షఫాఖానా'లో నోనాక్షి సిన్హా కథానాయికగా అడుగుపెట్టి తొమ్మిదేళ్లు అవుతోంది. ఈ ప్రయాణంలో విభిన్నమైన చిత్రాలెన్నో చేసింది. అయితే ఇప్పటివరకూ చేయని ఓ సరికొత్త చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అదే 'ఖాన్‌దానీ షఫాఖానా'. ఇందులో సెక్స్ క్లినిక్ నడిపే అమ్మాయిగా నటించింది సోనాక్షి. వచ్చే నెల 2న ఈ చిత్రం విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి సోనాక్షి చెప్పిన ముచ్చట్లివీ.



సమయం ఉంది మిత్రమా...

- నిదానమే ప్రధానం అంటున్న తెలుగు చిత్రసీమ
- ముందస్తు, నిర్మాణానంతర కార్యక్రమాలకు పెరిగిన ప్రాధాన్యం

ప్రీ ప్రొడక్షన్.. ప్రొడక్షన్... పోస్ట్ ప్రొడక్షన్...

సినిమా చిత్రీకరణ ఇలా మూడు దశల్లో సాగుతుంటుంది. కథ, స్క్రిప్ట్, నటులు, సాంకేతిక వర్గం, లొకేషన్ ఎంపిక... తదితర పనులన్నీ తొలి దశలో పూర్తవుతాయి. రెండో దశలో చిత్రీకరణ జరుగుతుంది. మూడో దశలో డబ్బింగ్, ఎడిటింగ్, నేపథ్య సంగీతం, విజువల్ ఎఫెక్ట్స్ లాంటి పనులు జరుగుతుంటాయి. ప్రతి దశ ప్రణాళిక ప్రకారం నడిస్తేనే సినిమా అనుకొన్నట్టుగా తెరపైకొస్తుంది. కానీ తెలుగు చిత్ర పరిశ్రమలో ఇదివరకు ఆ ప్రణాళిక అంతగా కనిపించేది కాదు. సెట్‌కి వెళ్లాక కథలో మార్పు చేయడం, దాంతో చిత్రీకరణ జాప్యం కావడం ఇంతలో విడుదల తేదీ దగ్గరపడటం... సినిమా విడుదల అలస్యమైతే బడ్జెట్ పెరిగిపోతుందని నిర్మాత భయంతో పనులన్నీ హడావుడిగా సాగేవి. ఆఖరి నిమిషంలో జరిగే తప్పులు, ఒత్తిళ్ల మధ్య సినిమాలు విడుదలయ్యేవి. ఆలాంటి తప్పులకు భారీ మూల్యమే చెల్లించాయి చాలా సినిమాలు. అందుకే ఇప్పుడు ఆలాంటి హడావుడికి దూరంగా, ప్రతి విషయంలోనూ పక్కా ప్రణాళికతో సినిమా నిర్మాణం జరుగుతోంది. సినిమా సెట్స్‌పైకి వెళ్లడానికి ముందే ప్రీ ప్రొడక్షన్ పనుల్లో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మెజారిటీ సినిమాలు పక్కా ప్రిప్రణతోనే సెట్స్‌పైకి వెళుతున్నాయి. నిర్మాణానంతర పనుల విషయంలో అయితే మరింత పక్కాగా వ్యవహరిస్తున్నారు. సినిమాకి సంబంధించిన ప్రతి దశలోనూ కావల్సినంత సమయం తీసుకొని నాణ్యతకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. అనుకున్న సమయానికి నిర్మాణానంతర పనులు పూర్తికాకపోతే మరికొన్ని సమయం తీసుకుని చిత్రానికి మెరుగులు దిద్దుతున్నారు. అవసరమైతే సినిమాని వాయిదా వేయడానికి కూడా ఎక్కడా వెనుకాడటం లేదు.

రీ షూట్లకు కూడా సిద్ధమే

ప్రభాస్ కథానాయకుడిగా నటించిన 'సాహో'ని ఆగస్టు 15న విడుదల చేయాలనుకొన్నారు. కానీ అనుకొన్నట్టుగా విజువల్ ఎఫెక్ట్స్ రావడం కోసం మరో 15 రోజులు అదనంగా సమయం తీసుకొని కొత్త విడుదల తేదీని ఖరారు చేశారు. చిరంజీవి కథానాయకుడిగా నటించిన 'సైరా నరసింహారెడ్డి' విషయంలోనూ అంతే. ముందుగానే విడుదల తేదీని ఖరారు చేయకుండా, నిర్మాణానంతర పనులకి కావల్సినంత సమయం తీసుకొంటున్నారు. ఈ విషయంలో కథానాయకుడు నాగార్జున మరింత పక్కాగా వ్యవహరిస్తుంటారు. విడుదలకి ముందు పూర్తి స్థాయిలో సినిమా చూసుకోవాల్సిందే అంటారాయన. అవసరమైతే రీ షూట్లు కూడా చేయాల్సిందే అంటారు. "సినిమా తీసేశామంటే చాలదు. అది అనుకొన్నట్టుగా వచ్చిందా లేదా అనేది చూసుకోవాలి. రీ షూట్లు చేయడం తప్పనట్టుగా భావిస్తుంటారు చాలా మంది. సినిమా నాణ్యతని మరింత పెంచడంలో బాగమే అది. అందుకే సినిమా చూసుకుని తృప్తి చెందాకే నా సినిమాల్ని విడుదల చేయాలనుకొంటా" అనేది నాగార్జున అభిప్రాయం. 'మన్మథుడు 2' కూడా ఆలాంటి ప్రణాళిక మధ్యే ముస్తాబైంది. '1.. నేనొక్కడినే' పరాజయానికి నిర్మాణానంతర కార్యక్రమాలకి తగిన సమయం లేకపోవడమే కారణమని మహేష్‌బాబు తరచూ చెబుతుంటారు.

ఏళ్లతరబడి స్క్రిప్టుపైనే...

సినిమా పూర్తయ్యాకే కాదు... ముందస్తు నిర్మాణ పనుల విషయంలోనూ కథా నాయకులు, దర్శకనిర్మాతలు ప్రణాళికతో వ్యవహరిస్తున్నారు. పక్కా స్క్రిప్టుతో పాటు ప్రీ విజువలైజేషన్ పనులు కూడా పూర్తి చేసుకొన్నాకే రంగంలోకి దిగుతున్నారు. అందుకోసం ఏళ్ల తరబడి సమయం తీసుకోవడానికి వెనకాడటం లేదు. రానా కథా నాయకుడిగా నటించబోతున్న 'హిరణ్య' ముందస్తు నిర్మాణ పనులు రెండేళ్లుగా సాగుతున్నాయి. "అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కబోతున్న ఆ సినిమా గురించి చేసిన ఈ రెండేళ్ల ప్రయాణంలో చాలా కొత్త విషయాలు తెలిశాయి. ఇవ సినిమా తీయడమే మిగిలుంది అన్నట్టుగా ముందస్తు నిర్మాణ పనులు సాగాలి. నిర్మాతల దగ్గర్నుంచి, సాంకేతిక బృందం వరకు ప్రతి ఒక్కరూ సినిమా నిర్మాణాన్ని నేర్చుకొని రంగంలోకి దిగినప్పుడే సినిమాని అనుకొన్నట్టుగా తీయగలుగుతాం" అంటారు నిర్మాత డి.సురేష్ బాబు. ఇటీవల చిత్ర పరిశ్రమలోకి విద్యా వంతులు వస్తున్నారు. ప్రతి విభాగంలోనూ వారి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. హీరోలు కూడా బౌండెడ్ స్క్రిప్టుల్నే ఎంచుకొంటున్నారు. సినిమా చిత్రీకరణ పూర్తవ్వగానే తమ పనైపోయిందని కాకుండా, నిర్మాణానంతర పనుల్ని పర్యవేక్షిస్తూ చిత్రబృందాలకి సూచనలు ఇస్తున్నారు.

సిద్ధేశ్వరరావు, మానస

కొత్త... కొత్తగా

పూల సిద్ధేశ్వరరావు కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'రథేరా'. మానస కథానాయిక. రమేష్ దర్శకుడు. సిద్ధేశ్వరరావు, నరేష్ యాదవ్, వై.ఎస్. కృష్ణమూర్తి నిర్మాతలు. హైదరాబాద్‌లో ప్రముఖ దర్శకుడు వి.వి.వినాయక్ క్లైలర్‌ని ఆవిష్కరించారు. వినాయక్ మాట్లాడుతూ "క్లైటిల్, క్లైలర్.. రెండూ కొత్తగా ఉన్నాయి. సిద్ధేశ్వరరావుకి ఇదే తొలి చిత్రం. కానీ అనుభవం ఉన్నవాడిలా నటించాడ"న్నారు. "మాలాంటి కొత్త దర్శకులకు వినాయక్ ఆదర్శం. ఆయన చేతుల మీదుగా క్లైలర్ విడుదల కావడం ఆనందంగా ఉంది. క్లైటిల్ లాగానే సినిమా కూడా ఉంటుంద"న్నారు దర్శకుడు. త్వరలో చిత్రాన్ని విడుదల చేస్తామని నిర్మాతలు తెలిపారు.

వసుంధర

రక్షించుకోవడం నేర్పిద్దాం

కంటికి రెప్పలా కాపాడుకుంటోన్న పాపాయికి అనుకోని కష్టం ఎదురైతే...! అమ్మో తలచుకోవడానికే భయంగా ఉంది కదూ! నిన్నటివరకూ మండపేటలో చిన్నారి జశ్విత్ అపహరణ సంఘటనని చూసిన అందరిదీ ఇదే పరిస్థితి. నాలుగురోజుల తరువాత ఆ అబ్బాయి తిరిగొచ్చాడు. ఎలా ఉన్నాడో, ఏం బెంగపెట్టుకున్నాడో అని కంగారు పడిన అందరి మనస్సుల్నీ తన మాటలతో తేలికపరిచాడు. అజేయుడిగా తిరిగొచ్చిన ఆ బుడ్డోడికి అంత మనోధైర్యం ఎక్కడిది... అలాంటి పరిస్థితే మన చిన్నారికి ఎదురైతే... ధైర్యంగా ఉండగలడా... ఇవే అందరి ప్రశ్నలు... మరి మన పిల్లలూ అలా మారాలంటే...

చిన్నప్పటి నుంచీ జశ్విత్‌కి స్నేక్ ఫియర్ లేకుండా చూశాం. దానివల్ల ఎంతమందిలో ఉన్నా తాను చెప్పాలనుకున్నది ఏ జంకూ లేకుండా చెప్పగలుగుతుడు. అందువల్లే ఏ ఆధారం లేని చోట పోలీసులకి కీలక సమాచారం ఇవ్వగలిగాడు. పిల్లలు తప్పిపోయిన బాధలోనూ మాకో నమ్మకం, ధైర్యం ఉండేది. ఏ చిన్న అపాయం రాకుండా... వాడు కిడ్నాపర్ల నుంచి తప్పించుకుని ఇంటికి వచ్చేయగలడని. కిడ్నాపర్ల వదిలేశాక తనను గుర్తించని కూలీలకు మా వివరాలన్నీ చక్కగా చెప్పగలిగాడు. మా వాడే కాదు... ఏ పిల్లలైనా ప్రతిదీ తెలుసుకోవాలనుకుంటారు. కొట్టివేయడమంటే వారికి అర్థమయ్యేలా చెప్పాలి. మా అబ్బాయి తరహా ఏవో ప్రశ్నలు వేస్తూనే ఉంటాడు. వాటికి మేమిద్దరం ఓమ్గా సమాధానాలు చెబుతాం. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ గురించి చెప్పడమే కాదు... నువ్వు అబ్బాయివి... అమ్మాయిలకు సాయం చేయాలి. ఇంటికి పెద్దోడివి బాధ్యతలు పంచుకోవాలి అంటూ ఏం చెప్పినా చక్కగా అర్థం చేసుకుంటారు. పసుత్తికైనా పోలీస్ కావాలనేది వాడి కల. దాన్ని చేరుకునేందుకు తప్పిదంప్రులుగా మేం దారి చూపిస్తాం' అంటారామె.

ఆధారపడేలా చేస్తాయి...

జశ్విత్ సంగతి సరే! మిగిలిన పిల్లల మాటేంటి! చిన్న కుటుంబాలు, భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేయడం, పిల్లలతో గడిపే సమయం లేకపోవడం వంటి పరిస్థితులు ఈ రోజుల్లో మామూలే. ఆ చిన్నారులు గ్యాడ్జెట్‌లకే ప్రపంచంగా బతుకుతున్నారు. ఇంకొందరేమో అతి గారాబంతో పిల్లల్ని ముద్ద చేస్తుంటారు. వారికి సంబంధించిన ఏ విషయాలను పెద్దవాళ్లే నిర్ణయిస్తారు. ఇవన్నీ పిల్లల్ని వాస్తవిక ప్రపంచానికి దూరం చేస్తాయి. ఇతరులపై ఆధారపడే తత్వాన్ని అలవాటు చేస్తాయి. ఇలాంటి ఏ చిన్న సమస్య వచ్చినా వారు తుర్రగా కుంగిపోయే ప్రమాదం ఉంది. అలా కాకూడదంటే...

జీవన నైపుణ్యాలు నేర్పాలి...

మనందరి జీవితాల్లో క్లిష్టతరమైన సందర్భాలు ఎప్పుడో ఒక్కప్పుడు ఎదురవుతూనే ఉంటాయి. దాన్నుంచి బయటపడే విధానం ఒక్కొక్కరిదీ ఒక్కోరకంగా ఉంటుంది. కొందరు సులువుగానే ఆ ట్రామా నుంచి బయటపడతారు. ఇంకొందరు కొంత సమయం తీసుకుంటారు. మరికొందరు... కుంగుబాటుకి గురవుతారు. ఇప్పుడు దొరికిన బాబు జశ్విత్ తుర్రగానే భయం నుంచి బయటపడ్డాడు. తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగస్తులు కావడం, నానమ్మ పెద్దవయసు వారు కావడంతో తాను సొంతంగా పనులు చేసుకోవడం, ఆలోచించడం మొదలుపెట్టాడు. సమస్యల్లో ఇరుక్కున్నా ఆర్థం చేసుకోగలిగాడు. తల్లిదండ్రులు ఇద్దరూ అన్యోన్యంగా ఉండటం, కుటుంబ జీవన విధానం క్రమశిక్షణతో ఉండటం... పిల్లల మానసిక అభివృద్ధిపై ప్రభావం చూపిస్తుంది. సొంతంగా ఆలోచించే శక్తిని, తమ పనుల్ని తాము చేసుకునే స్థైర్యాన్ని ఇవ్వాలి. ఒత్తిడిని సరైన పద్ధతిలో అధిగమించేలా చూడాలి. ఇవన్నీ, ఫీలింగ్‌ండ్ మీద దేశాల్లో పిల్లలకు సాధారణ పాఠశాల చదువుకంటే జీవన నైపుణ్యాలను ముందు నేర్పుతారు. ఇల్లు శుభ్రం చేయడం, వంట చేయడం... వంటి ప్రతి పనీ వారు నేర్చుకుంటారు. ఇవన్నీ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనే శక్తిని అందిస్తాయని వారి నమ్మకం. దాన్ని శాస్త్రవేత్తలూ సమర్థిస్తున్నారు.

డా. పూర్ణిమ నాగరాజు
సైకియాట్రిస్ట్

మంచి చెడులు వివరించాలి...

పెద్దవాళ్ల అండలు పెడతారే తప్ప ఎందుకలా చేయకూడదో చెప్పరు. మంచి చెడుల విశ్లేషణ వారి ఊహాశక్తిని పెంచుతుంది. ఆపదను ముందే పసిగట్టి తప్పించుకోగలుగుతారు. లేదంటే మానసికంగా కుంగిపోతారు. అందుకే మంచి చెడు తెలుసుకునేలా వారిని పెంచాలి. పిల్లల్ని ఎంత గారాబంగా పెంచినా ఎప్పుడూ మీరు వారి వెంటే ఉంటారని అనుకోవద్దు. సామాజిక దొరవ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరూ పిల్లలకు ముందుగానే అలవాటు చేయాలి. అప్పుడే వారూ, మీరూ ధైర్యంగా ఉండగలుగుతారు.

మాట వినేలా...

పిల్లలు మీ మాట వినాలంటే...దానికంటే ముందు మీరు వారి మాట వినాలి. ఏ చిన్న కష్టమైనా, సంతోషమైనా అన్నీ మీతో ధైర్యంగా పంచుకునేలా చూడండి. అప్పుడే మీరు వారికి తగిన పరిష్కారాల్ని సూచించగలుగుతారు. ముఖ్యంగా అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవడం, ఇతరులు పెట్టిన తినుబండారాలను తీసుకోవడం వంటివి మీ అనుమతి లేకుండా చేయొద్దని చెప్పండి. ఒకవేళ బలవంతంగా ఎవరైనా అలా చేస్తుంటే గట్టిగా అరవడమో, దగ్గర్లో ఉన్నవారికి సమాచారం ఇవ్వడమో తప్పనిసరని సూచించండి. ఆపద నుంచి తక్షణం తప్పించుకోగలుగుతారు.

చిరునామా చెప్పండి...

ఎదిగే పిల్లలకు ఇంకా లోకం పోకడ తెలియదు. బయటికి వెళ్లినప్పుడు ఆసుకోకుండా తప్పిపోనూవచ్చు. అలాంటి సందర్భాల్లో వారు ఇంటికి క్షేమంగా తిరిగి రావాలంటే మీ చిరునామా పిల్లలకు తెలిసుండాలి. వారికి అర్థమయ్యేలా దారి చూపించి చెప్పండి. ఫోన్ నంబర్‌ని కంఠతా పట్టేలా చేయండి. వారు వేసుకునే దుస్తులపై అంటే... కాలర్ దగ్గర, లోపలి మడతల్లో ఫోన్ నంబర్, అడ్రస్‌లను ఎంబ్రాయిడరీ రూపంలో చేయించండి. ఒకవేళ వారు చెప్పలేకపోయినా దాన్ని చూపిస్తే సులువుగా ఇల్లు చేరగలుగుతారు.

కోడ్‌వర్డ్ పెట్టండి

వ్యాకు, మీకు మాత్రమే తెలిసేలా ఓ కోడ్‌వర్డ్ పెట్టుకోండి. మీ భార్యాభర్తలు కాకుండా ఇతరులెవరైనా మీ పేరు చెప్పి చిన్నారుల్ని తీసుకెళ్లరు. అన్నిసార్లు అపరిచితుల నుంచే ముప్పు ఎదురవుతుందనుకుంటే పొరబాటు. ఒక్కోసారి తెలిసిన వారూ ఇబ్బంది పెట్టొచ్చు. జాగంటప్పుడూ ఈ కోడ్‌వర్డ్ సాయపడుతుంది.

వ్యతిరేక దిశలో...

ఎవ్వుడైనా పిల్లల్ని అపరిచితులు ఎత్తుకెళ్లాలంటే వేరేవైపు కొంచెం దూరం పారిపోవాలని, వాహనాలతో వెంబడిస్తే...వ్యతిరేకదిశలో పరుగెత్తాలని సూచించండి. జనసమూహం దగ్గరికి వెళ్లి విషయం చెప్పమనండి. ఇలా చేస్తే తమని తాము రక్షించుకోగలుగుతారు.

దాడుల్ని ఆపేలా...

పిల్లలపై దాడులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా లైంగిక వేధింపులూ ఎక్కువవుతున్నాయి. అలాంటివాటిని గుర్తించి మీకు చెప్పేలా వారికి మీరు ధైర్యాన్ని ఇవ్వండి. వ్యక్తిగత, రహస్య భాగాలను తాకుతుంటే... ధైర్యంగా ఎలా వారించాలో తెలియజేయండి.

ఫిట్స్ వస్తాయి... ప్రసవం ప్రమాదమా?

నాకు 29 సంవత్సరాలు. చిన్నప్పటి నుంచీ ఫిట్స్ వస్తాయి. వాటికి ఇప్పటివరకూ ఒకే తరహా మందులు వాడుతున్నా. ఇప్పుడు రెండోసారి గర్భం దాల్చా. ఫిట్స్ ఉండి గర్భం దాల్చితే... ప్రసవ సమయంలో సమస్యలొస్తాయని అందరూ భయపెడుతున్నారు. పం చేయమంటారు?

– ఓ సోదరి

మీకు గతంలోనే ఫిట్స్ వచ్చాయని అంటున్నారు. ఈ ప్రభావం గర్భధారణపై ఎంతో కొంత ఉంటుంది. ముఖ్యంగా వృద్ధుడోయే పాపాయి ఎదుగుదల, ఆరోగ్యంపై ఈ ఫిట్స్ తీవ్ర ప్రభావం చూపొచ్చు. మీరు ఆ సమస్యకు మందులు వాడుతున్నారని అంటున్నారు. కొన్నిసార్లు వాటివల్ల పాపాయికి సమస్యలు ఎదురుకావొచ్చు. మీరు న్యూరాలజిస్ట్, గైనకాలజిస్ట్ పర్యవేక్షణలో ఉండటం మంచిది. వాళ్ల అన్నీ గమనించి, పరిస్థితులకు తగినట్టుగా ఎప్పటికప్పుడు మీరు తీసుకునే మందుల్లో మార్పులు చేస్తారు. ఈ సమయంలో క్రమం తప్పకుండా ఫోలిక్ యాసిడ్ తీసుకోవడం చాలా అవసరం. కాన్పు సైతం నిపుణులైన వైద్యులు, ఆస్పత్రుల సదుపాయాలు ఉన్న ఆసుపత్రిలో చేయించుకుంటే మంచిది. ముందు భయపడకుండా వైద్యుల్ని సంప్రదించి మీ పరిస్థితిని తెలియజేయండి.

– మీ సందేహాలను, సమస్యల్ని vasuhealth@eenadu.net కు పంపించగలరు.

నజరానా

బూట్లను వదిలిన తరువాత వాటి నుంచి దుర్వాసన వస్తోందా... రాత్రిపూట వాటి లోపల కొద్దిగా బేకింగ్‌సోడా చల్లి చూడండి.

బంగారం వెండి

26న ముగింపు-క్రితం

తమిళనాడు (రూ. లలో)		
ఆర్నమెంట్ (గ్రా)	3,330	3,345
వెండి (కి)	44.80	45.00

	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	రాజమహేంద్రవరం	విశాఖపట్నం
బంగారం(24క్యా)	34,900	36,160	35,970	36,170	34,850	34,850	35,990	36,210	35,820	35,820
ఆర్నమెంట్	33,620	33,780	33,330	33,500	32,200	32,210	33,300	33,470	33,320	33,320
వెండి(కిలో)	42,180	42,310	42,400	42,700	41,000	41,200	42,300	42,600	42,500	42,500

చూంగుభళా అవకాశం అలా!

ఓ బేబీ! సినిమా ఎంత హిట్టో... అందులో పాటలూ అంతే ప్రాచుర్యం పొందాయి. మూడు పాటలు వేర్వేరు జోనర్లలో పాడటం అంటే మాటలేం కాదు... వాటిని సునాయ మోహన్ అలవోకగా పాడేసింది. ఇప్పటికే బెంగాల్ టైగర్, కాటమరాయుడు, సోగ్గాడే చిన్నినాయనా వంటి సినిమాల్లోని పాటలతో హిట్ కొట్టింది. మరోసారి మన ముందుకి వచ్చింది.

✦ మీ సొంతూరు ఎక్కడ? ఏం చదువుకున్నారు?

నేను పుట్టి పెరిగింది ఖమ్మం. నాన్న రామ్మోహన్, అమ్మ లక్ష్మి మహేశ్వరి. ఎనిమిదో తరగతి వరకు ఖమ్మంలోనే చదువుకున్నా. తరువాత నాన్న వ్యాపారం నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడ్డాం. బజాజ్ కళాశాలలో బీకాం కంప్యూటర్స్ పూర్తి చేశా.

✦ సంగీతంపై ఆసక్తి ఎలా?

చిన్నప్పటి నుంచి అమ్మకు నా గొంతంటే ఇష్టం. నాతో సినిమా పాటలు పాడించేది. పదో తరగతిలో ఉన్నప్పుడు జీ తెలుగు ఛానల్ వారు సరిగమప లిటిల్ ఛాంప్స్ సెలక్షన్స్ ఖమ్మంలో నిర్వహిస్తున్నారని తెలిసి అమ్మ వెళ్లమని చెప్పింది. పాటల క్యాసెట్ తీసుకొచ్చి 'సీవలేక మీ' నేర్పించింది. ప్రైమరీ సెలక్షన్స్‌లో చోటు సంపాదించా. హైదరాబాద్‌లో టాప్ 40లో నిలిచా.

✦ సంగీతంలో శిక్షణ ఎవరి వద్ద తీసుకున్నారు?

హైదరాబాద్ వచ్చాక రామానంది లిటిల్ మ్యూజీషియన్స్ అకాడమీలో మొదటిసారి శిక్షణ తీసుకున్నా. పదో తరగతిలో ఉన్నప్పుడు పాడుతా తీయగా సెలక్షన్స్ జరుగుతున్నాయని తెలిసి వెళ్లా. ఐదు జోనర్లలో ఎపిసోడ్ మిస్సర్‌గా నిలిచా. కార్యక్రమంలో ఫైనల్ వరకు వెళ్లి రెండో రన్నరప్‌గా నిలిచా. అప్పుడే సినిమాల వరకు రాగలమనే నమ్మకం వచ్చింది. 2013లో ఆమెరికాలో నాట్స్ వారు నిర్వహించిన కార్యక్రమానికి నన్ను పిలిపించారు. ఇలాంటి కార్యక్రమాలకు వెళ్తూనే చదువుకున్నా.

✦ అవకాశాలకోసం కష్టపడ్డారా?

అవకాశాల కోసం ప్రత్యేకంగా ఎవరినీ అడగలేదు. పాడుతా తీయగాలో నా పాటల వీడియోలు చూసి కార్తిక్ కొడగండ్ల అనే మ్యూజిక్ డైరెక్టరు 2015లో బంధువుల్ అనే సినిమాలో పాడటానికి అవకాశం ఇచ్చారు. ఈ సినిమాలోని 'కారే కన్నీరే' నా మొదటి పాట. తరువాత మంచి అవకాశాలు వచ్చాయి. బెంగాల్ టైగర్, కాటమరాయుడు, సోగ్గాడే చిన్నినాయనా... తాజాగా ఓబేబీ కలిపి చాలానే పాడా.

✦ ఒకే సినిమాలో మూడు పాటలకు అవకాశం ఎలా వచ్చింది? వీటి కోసం ప్రత్యేక సాధన చేశారా?

మిక్కీ జే మేయర్ సంగీతం నాకు మొదటి నుంచీ ఇష్టం. అప్పుడప్పుడు అయనవి కొన్ని ఆడియో ట్యూన్స్ పంపించి వినమని చెప్పేవాన్ను. ఓసారి ఆయన ఫోన్ చేసి 'ఛాంగుభళా...' పాట ట్యూన్ ఇచ్చి పాడమన్నారు. తరువాత ఆకాశంలో, మహర్షుతం పాటలు ట్యూన్లనూ ఇచ్చి పాడమన్నారు. చిన్న తరువాత ఓకే చేశారు. ఈ మూడు పాటలు ఒకే సినిమాలోవని అప్పుడు నాకు తెలియదు. ఓ బేబీలోని ఆ మూడు పాటలూ నాకు బ్రేక్ ఇచ్చాయని చెప్పవచ్చు.

పడ్డెనిమిది పల్లలోపు అమ్మాయిల్లో చాలామంది ఏవీ తినకుండా సన్నగా ఎలా ఉండాలా అని ఆలోచిస్తారు. ఈ వయసులో బరువు కన్నా ఆరోగ్యంపై దృష్టిపెడితే... భవిష్యత్తులో కొన్నిసమస్యల్ని రాకుండా చూసుకోవచ్చు.

అమ్మాయిలకు 5 చిట్కాలు

- ఈ వయసులో చాలామంది పాలు తాగడం మానేస్తారు కానీ తాగాలి. క్యాల్షియం అందుతుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. పాలతోపాటు పాల పదార్థాలు, పెరుగు, వీట్ వంటివీ తప్పనిసరిగా తీసుకోవాలి. భవిష్యత్తులో ఆస్టియోపోరోసిస్ రాకుండా దండించండి... ఇప్పటినుంచీ జాగ్రత్త పడటం మంచిది.
- ఇవ్వుడే వ్యాయామం మొదలుపెట్టారా... ఆ పలితం పూర్తిగా పొందడానికి, కండరాలు దృఢంగా ఉండేయుకు మీకు మాంసకృత్తులు అవసరం. ఇందుకోసం పప్పుదాన్యాలు, గుడ్డు, మాంసాహారం, ఆకుకూరలు వంటివన్నీ అందేలా చూసుకోవాలి. శరీరానికి సరిపడా మాంసకృత్తులు అందితే... తేలికగా సన్నబడతారు. తుర్రగా బరువు పెరగరు. జుట్టు రాలే సమస్యా ఎదురుకాదు.
- నెలసరి ప్రారంభమైనవారిలో రక్తహీనత సమస్య ఎంతోకొంత ఉంటుందనేది అధ్యయనాలు చెబుతున్నాయి. ఇవే కొనసాగితే... భవిష్యత్తులో గర్భం దాల్చాలన్నా, పిల్లల్ని కనాలన్నా శరీరానికి సరిపడా ఐనుము ఉండదు. ఆ సమస్యను ఈ వయసులోనే పరిష్కరించుకోవడం మంచిది. ఇనుము ఆధారిత పదార్థాలు తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, రాగులు... వంటివన్నీ ఎంచేలా చూసుకోవాలి.
- చర్మం పొడిబారకుండా ఆరోగ్యంగా ఉండాలంటే... నీ విటమిన్ తప్పనిసరి. బొప్పాయి, నిమ్మజాతి పండ్లు, ఉసిరి, జామకాయతోపాటు కాలానుగుణంగా అందే పండ్లు ఎంచుకోండి. చర్మం పొడిబారదు. గోళ్లూ తాజాగా ఉంటాయి.
- వీటన్నింటితోపాటు అవసరం అనుకుంటే వైద్యుల సలహాతో ఓ మల్టీవిటమిన్ మాత్ర కూడా వేసుకోవడం మొదలుపెట్టండి. ఈ జాగ్రత్తలు తీసుకుంటూ మీరు వ్యాయామం చేస్తేనే అనుకున్న ఆకృతిలో ఉంటారు. చురుగ్గానూ పనిచేయగలుగుతారు.

కళ తెచ్చే కెలాడియం!

బృందావనం

తెలుపు, ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, గులాబీ వంటి వివిధ రంగుల్లో లభ్యమయ్యే కెలాడియం మొక్క. ఇది కాలానుగుణంగా ఆకర్షణీయంగా ఎదుగుతుంది. దీన్ని ఎలా పెంచుకోవాలంటే...

కెలాడియం... అందమైన ఆకులు... వివిధ వర్ణాలతో కూడిన ఈ మొక్కులు ఆరు బయట ప్రాంతాల్లో, తోటల్లో కట్టు దాలు, స్తూపాలపై పెంచుకోవడానికి అనువైనవని. గుంపులుగా పెంచితే ఆకర్షణీయంగా కనిపిస్తాయి. బ్యాక్‌గ్రౌండ్ మొక్కలు ఉన్న చోట పీటిని నాటినా చూడ్డానికి బాగుంటాయి. ఇంటీరియర్ ల్యాండ్ స్కేపింగ్‌లో వివిధంగా వీటిని వాడతారు.

చలికాలంలో ఈ మొక్కు నిద్రావస్థలో ఉంటాయి. ఆ కాలంలో ఆ మొక్కు దుంపలను ఆదే కుండీల్లో ఉంచాలి. లేదా బయటకు తీసి రుంపు పొట్లు లేదా ఇసకలో పెట్టాలి. ఆ తరువాత వాటిని మరో కాలంలో ఎక్కువైనా నాటుకోవచ్చు. ఈ మొక్కుల్ని విడివిడిగా కుండీల్లో పెంచాలా లేదా గుంపులుగా బార్డర్‌లా పెంచుకోవాలో ముందే నిర్ణయించుకుని నాటుకోవడం మేలు.

ఏటా కొత్తదుంపలు...

పరీక్షగుగా సూర్యరశ్మి లభించే చెట్ల ప్రాంతాలలో వీటిని పెంచుకోవాలి. సేలల్లో డెబ్బై డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నప్పుడు దుంపలు నాటితే పిలకలు వస్తాయి. ఆపుబయట నాటుకోవాలనుకుంటే మూడు నాలుగు ఆకులు వచ్చిన తరువాత వీటిని నాటాలి. పాక్షికంగా ఎండ తగిలితే ఆకురంగు బాగా వృద్ధి చెందుతుంది. సారవంతమైన నేల దీనికి ఆపుకూలం. నెలకోసారి వర్మీకంపోస్ట్ మట్టి పై భాగంలో వేయాలి. పెద్ద ఆకులు వస్తాయి. నేలలో తేమ ఉండాలి కానీ నీరు నిల్వ ఉండకూడదు. మల్చింగ్ చేసుకోవడం ఆవసరం. కెలాడియంను పురుగులు, తెగుళ్లు పెద్దగా ఆశించవు. ఏటా కొత్త దుంపలు వాడితే శిలీంధ్రాల సమస్య తగ్గుతుంది. పేనుబంకు, తామర పురుగు, ఆకులు తినే గొంగళి పురుగులు వంటివి ఇబ్బంది పెడితే వేపనూనెతో అరికట్టాలి.

– సూరం నింధూజ, అసిస్టెంట్ ప్రొఫెసర్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం, హైదరాబాద్

తక్కువ సమయంలో తళుక్కు

అందానికి మెరుగులు దిద్దాలంటే అదేపనిగా పూతలు వేయాలని లేదు. ఈ జాగ్రత్తలు తీసుకుని చూడండి.

- అలంకరణ చేసుకుంటున్నారా... అంతకన్నా ముందు పెదవులపై పాలల్లో వెంటా తేనె కలిపి ముఖానికి రాసి మృదువుగా మర్దన చేయండి. ఐదు నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో కడిగేసి అప్పుడు ఫౌండేషన్ మొదలు ఇతర అలంకరణ చేసుకోండి. మీ చర్మం ఎక్కువసేపు తాజాగా ఉంటుంది.
- బరం, కొబ్బరినూనె, ఆముదాన్ని సమాన పరిమాణాల్లో తీసుకుని అన్నింటినీ కలపాలి. ఇందులో మస్కారా బ్రష్‌ని ముంచి దాంతో కనురెప్పల్ని దిద్దుకోండి. కనురెప్పలు అందంగా, శక్తిగా, నిండుగా కనిపిస్తాయి. ఆదే నూనెను కనుబొమలకు రాసినా మంచిదే.
- పెదవులు నిర్జీవంగా కనిపిస్తున్నారూ... వెంటా చొక్కిని నీళ్ల, యాపిల్ సీడర్ వెనిగర్ కలిపి ముఖానికి రాసి మర్దన చేయండి. కాసేపు ఆగాక కడిగేస్తే చాలు.
- ఐబ్బు చివరు చిట్టితే... ఎండుగడ్డిలా కనిపిస్తుంది. ఆలాంటి సమస్య ఉన్నప్పుడు రెండు చుక్కలు జోజోబా నూనె తీసుకుని చివరు చిట్టినచోట రాయండి. జుట్టు ఆరోగ్యంగా కనిపిస్తుంది.

క్రియేటివ్ క్యాంపస్!

కళాత్మకం..

కాలేజీలోకి వెళ్లగానే ఏం కనిపిస్తాయి?

విద్యార్థుల గుంపులు.. వారి కేరింతలు.. పరుగా చెప్పు.. బాకులుగా తరగతి గదులు.. అంతేనా? ఏం కాదు.. ఒడిశాలోని ప్రహ్యువర జడీల కళాశాలలో చెళ్లి చూడండి. ఓ వైపు పెద్ద జింక.. గోడపై ఆరడుగుల బుల్లి.. హెలికాప్టర్.. యుద్ధ విమానం.. 70 అడుగుల గిటార్.. ఇంకా ఎన్నో కనిపిస్తాయి. అవన్నీ విద్యార్థులు వ్యర్థాలతో చేసిన బొమ్మలు.

ఒడిశా రాష్ట్రానికి నిత్యం ప్రళయ వైపరీత్యాల తాకిడే. ఓ తుపాను వచ్చిందంటే ఎంత నష్టాన్ని మిగులుస్తుందో అంచనా వేయలేం. అలాంటిది ఈ కళాశాల విద్యార్థులు అది చేసిన నష్టాన్ని సైతం అందంగా చెప్పారు. నిరుపయోగంగా మిగిలిపోయిన వస్తువులతో వ్యర్థాల వనం సృష్టించారు. దీనికి కారణం బటీష ప్రధానోపాధ్యాయులు రజత్ కుమార్ పాణిగ్రాహి. ఈ ఆచరణ వెనమన్న ఆలోచనలు ఆయన మాటల్లోనే.

నిర్మాణంలో ఉన్న గిటార్..

"మేం తయారు చేసిన వాటితో 'ప్రాప్ పార్క్స్', 'ప్రాప్స్ మ్యూజియం' ప్రారంభించాలనుకున్నాం. ఆకృతుల నిర్మాణంపై పరిశోధనలు చేశాం. కళాశాలలో శిక్షణ పొందుతున్న పెయింటింగ్, వెల్డింగ్, ఎలక్ట్రీషియన్, ఫిట్టింగ్, ఫ్రంటింగ్ తదితర విభాగాల నుంచి సుమారు 120 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. అలా 70 ఆకృతులు తయారు చేశాం. వీటిలో ఒకటి నుంచి ఐదడుగుల ఎత్తున్నవి మ్యూజియంలో, 15-20 అడుగుల ఎత్తున్నవి పార్కులో పొందుపరిచాం. ఇలా కళాశాల ఆవరణని శుభ్రం చేసుకుని పర్యావరణ హిత ఆకృతులు చేశాం. స్వచ్ఛభారత్ మిషన్ కింద పార్క్, మ్యూజియంను ప్రధాని మోదీకి అంకితం ఇవ్వనున్నాం.

70 అడుగుల గిటారు

చత్తీస్‌గఢ్‌లో జనరల్ స్టోర్స్ తప్ప ట్రైల్స్ ఉద్యోగులు 32 అడుగుల ఎత్తైన 'మేక్ ఇన్ ఇండియా' ప్రతిమను రూపొందించారు. దీన్ని గమనించి ఒడిశా స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనర్ శుక్రవారం బాగ్పి 70 అడుగుల గిటారు చేయమని ప్రతిపాదించారు. విద్యార్థులతో సమావేశమై తనని సూచనలిచ్చి వారిని గిటారు తయారు చేసేందుకు ప్రోత్సహించారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది.

– పి.కృష్ణ నిఖాశ్రీత, ఒడిశా డెస్క్
ఫొటోలు: ఆర్.శ్రీనివాస్

మరిన్ని ఫొటోల కోసం www.eenadu.net చూడండి

పర్యావరణానికి పచ్చని తరంగమై

విశాఖ నగరానికి చెందిన అనిల్‌కుమార్‌కు పర్యావరణం అంటే ఎనలేని మక్కువ. హైదరాబాద్‌లో కెమికల్ ఇంజినీరింగ్ చదివిన అనిల్... ఆ తరువాత విశాఖలోని గీతం విశ్వవిద్యాలయంలో పర్యావరణశాస్త్రంలో ఎమ్మెస్సీ పూర్తిచేశాడు. తరువాత న్యూజిలాండ్ వెళ్లి 'ఆస్టార్ మేనేజ్‌మెంట్'లో మాస్టర్స్ పూర్తి చేశాడు. సహజ వనరులను ఎలా కాపాడుకోవాలి. పర్యావరణానికి హానిచేసే ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రత్యామ్నాయ ఆవనరాలకు ఎలా ఉపయోగించుకోవచ్చు? ఈ విషయాల్లో ప్రజల్లో చైతన్యం కల్పించాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలి? ఈ విషయాలన్నీ ఔపోసన పట్టాడు. మంచి వేతనంతో ఉద్యోగం పొందే అవకాశం ఉన్నా పర్యావరణ పరిరక్షణకు నేరుగా తానే రంగంలోకిి దిగాలనుకున్నాడు. 2014లో తన మిత్రులు ప్రవీక్‌కర్మ, రేవతిల భాగస్వామ్యంతో 'గ్రీన్‌వేవ్స్ ఎన్విరాన్‌మెంటల్ సొల్యూషన్స్' అనే సంస్థను స్థాపించాడు.

> **ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సాధారణ వ్యర్థాలతో కలిపి డంపింగ్ యార్డ్‌లకు తరలిస్తే అయా వ్యర్థాల నుంచి వెలువడే వాయువుల కారణంగా క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే ఈ-వ్యర్థాల నిర్వాహణకు శ్రీకారం చుట్టాం. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సాధ్యమైనంత భారీ పరిమాణంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించే అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో చాలా సంస్థలు మమ్మల్ని ఆశ్రయించి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఇస్తున్నాయి. విజాగ్, విజయవాడ, కర్నూలు, హైదరాబాద్ తదితర చోట్ల మా సేకరణ కేంద్రాలున్నాయి. సేకరించిన వ్యర్థాల్ని రీసైక్లింగ్‌కు పంపుతున్నాం.**
>
> – అనిల్

ఏ వ్యర్థాలు వేరుచేస్తారు...

వాస్తవానికి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వాహించడం చాలా సంక్లిష్టమైన ప్రక్రియ. పనికిరాని ఎలక్ట్రానిక్ ఉపకరణాల్లోని విడిభాగాలని జాగ్రత్తగా వేరుచేయాలి. ఇందుకోసం సుశిక్షితులైన నిపుణుల సేవలు చాలా అవసరం. అందుకే తనతోపాటు మరో ఐదుగురు నిపుణులను నియమించుకున్నాడు. ఎలక్ట్రానిక్ ఉపకరణాల్లో ఉపయోగించే లెడ్, మెర్క్యురీ, కాడ్మియం, ఆర్సెనిక్, నికెల్, కోబాల్ట్ వంటి వాటిని వేరుచేస్తారు. ఇవి వాతావరణంలో కలిస్తే వాటి కారణంగా క్యాన్సర్, నరాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. వీటితోపాటు ఎలక్ట్రానిక్ ఉపకరణాల్లో ఉండే ప్లాస్టిక్, ఇనుము, గ్లాస్, ఫైబర్, రబ్బరు, అల్యూమినియం, కాపర్ తదితరాలను వేరుచేస్తారు. ఆయా లోహాలని హైదరాబాద్, బెంగళూరుల్లో ఉన్న రీసైక్లింగ్ కేంద్రాలకు పంపిస్తారు.

రాష్ట్రవ్యాప్త అనుమతి.....

గ్రీన్‌వేవ్స్ ఎన్విరాన్‌మెంటల్ సొల్యూషన్స్ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అనుమతి సంపాదించింది. రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించడానికి అధీకృత సంస్థగా ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ -2016' ప్రకారం ప్రతి సంవత్సరం ఏ సంస్థ ఎంత పరిమాణంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నిర్వాహించిందన్న విషయాన్ని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు నివేదిక ఇవ్వాలి. ఆ నిబంధన ఆధారంగా అనిల్ పలు సంస్థల వద్దకు వెళ్లి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఇచ్చి పర్యావరణానికి మేలు చేసేలా సహకరించాలని చేస్తున్న విజ్ఞప్తులకు ఆ సంస్థలు సానుకూలంగా స్పందిస్తున్నాయి. ప్రస్తుతం గ్రీన్‌వేవ్స్ సంస్థ సంవత్సరానికి 240 టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయగలుగుతోంది.

జీవిత భాగస్వామి కూడా...

అనిల్ భార్య బ్రాహ్మజీకి పర్యావరణం అంటే ఎనలేని మక్కువ. పర్యావరణ శాస్త్రంలో ఎమ్మెస్సీ చేసి, అనిల్‌తోపాటే న్యూజిలాండ్‌లో ఎం.ఎస్.చేసింది. తరువాత ఆతని పనిలోనూ భాగస్వామిగా మారింది. కార్యాలయం వెలుపలి వ్యవహారాలు అనిల్ చక్కబెడుతుండగా.. పిల్లల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై అవగాహన కల్పించడం, అయా వ్యర్థాలను ఉపయోగించి అందమైన ఉపకరణాలను తయారుచేయడం వంటివి నేర్పిస్తూ పర్యావరణ పరిరక్షణకు తనవంతు కృషి చేస్తోంది బ్రాహ్మజి.

– జీఎస్ రామకృష్ణ
ఈనాడు - విశాఖపట్నం

ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపి తప్పు చేశానేమో!!

మనసులో మాట

డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నా. ఆ ఏడాది దసరా ఉత్సవాల్లో బతుకమ్మ ఆడుతున్న ప్రియను చూశా. ఆ క్షణం మన సంస్కృతి గొప్పదే కాదు.. చాలా అందమైంది అనిపించింది. తొలిచూపులోనే ప్రేమలో పడిపోవటం అంటే ఇదేనేమో! తననే మాస్తూ వాళింటి వరకూ వెళ్లా. ఎలాగైనా మాట్లాడాలనుకున్నా కుదరలేదు. తనతో మాట కలపాలి.. పరిచయం చేసుకోవాలి. కానీ ఎలాగ ఆలోచనలో పడ్డా. సోషల్ ట్రైఫర్ ఎంత వెతికినా తన జాడ దొరకలేదు. సరిగ్గా ఆ టైమ్‌లోనే ఓ చిన్న క్యూ. ప్రియ నా స్నేహితుడి వెర్షన్ ఫ్రెండ్ అని తెలిసింది. హాస్టల్‌లో ఉంటూ ఫైదరాబాద్‌లో చదువుకుంటోంది. అంతే.. నాలోని లవ్ సిమ్‌కి సిగ్నల్ అందడం మొదలైంది. ఫ్రెండ్ వెళ్లి ద్వారా ప్రియా ఫేస్‌బుక్ ప్రొఫైల్ తెలుసుకొని ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపాను. అట్నుంచి స్పందన లేదు. ఎట్టకేలకు మూడు నెలల తర్వాత నా రిక్వెస్ట్ ఓకే చేసింది. ఫేస్‌బుక్ రుణం ఎలా తీర్చుకోవాలో అర్థం కాలేదు. మా బర్రరికీ మీడియేటర్ ఎఫ్‌సీనే. కొద్ది రోజుల్లోనే దగ్గరయ్యాం. ఓ రోజు తన బర్రడే నోటిఫికేషన్ వచ్చింది. ఇదే సరైన టైమ్ అనుకుని ప్రపోజ్ చేశా. ఒప్పుకొంది. ఎఫ్‌బీకి గుడి కట్టేద్దాం అనుకున్నా. కొద్ది రోజులకే ఎఫ్‌బీ గేటు దాటి ఫోన్ నెంబర్లు మార్చుకున్నాం. ఇంకేంటి.. గంటల తరబడి కబుర్లే. ఇలా మా ప్రేమాయణం సంతోషంగా కొనసాగుతున్న సమయంలో నా లవ్ సిమ్‌కి ఓ స్పైవేర్ మెసేజ్ వచ్చింది.

ఓ ఫ్రెండ్ ప్రియ గురించి చెడుగా చెప్పడం.. నమ్మలేకపోయా.. స్నేహితుడితో విభేదించి గుడ్‌బై చెప్పేశా. మదిలో ఏదో ఆలోచన. ప్రేమ ఉన్న చోట అనుమానానికి తావుండదు. కానీ, నాలోని ప్రేమని అనుమానం ఓవర్ టేక్ చేసింది. దానికి ఫలితంగా తన ఫేస్‌బుక్ వివరాలు తెలివిగా సేకరించా. లాగిన్ అయ్యాక.. సైన్ ఆవుట్ చేయలేని పరిస్థితి! హాస్టలీలోకి వెళ్లి చూస్తే వేరే వ్యక్తితో నాకంటే చనువుగా మాట్లాడుతున్న మెసేజ్‌లు.. ఫొటోలు.. కామెంట్‌లు.. ఒళ్ళుపొరిగా నా ఎమోషన్ క్రాక్ ఇచ్చినట్లయింది. తెరుకుని తనని అడిగితే.. మా బంధువుల అబ్బాయని, వరసకి బావ అవుతాడని చెప్పింది. ప్రేమించా కదా.. నమ్మించేంతలా చెప్పింది. కానీ, గాయపడిన నా గుండెకి అప్పటికే నమ్మకం కుదరలేదు. ఎర్లర్ నోటిఫికేషన్‌లా అలర్ట్ మెసేజ్‌లు ఇస్తూనే ఉంది. దాన్ని నిజం చేస్తూ.. నేను ఎప్పుడో దూరం చేసుకున్న నా స్నేహితుడు ఓ వ్యక్తిని వెంటబెట్టుకుని వచ్చాడు. ఎవరని అడిగితే 'నీ ప్రియురాలు ఎవరినైతే బావ అని నీకు చెప్పిందో అతను' అన్నాడు. అసలు ఆ వ్యక్తి ప్రియ బావే కాదు. వాళ్ల అమ్మమ్మ ఇంటి పక్క కుర్రాడు. అతనితో కూడా ప్రియ ప్రేమాయణం సాగిస్తోందట. ఇదే విషయమై ఆమెని నిలదీశాను. 'నన్ను నువ్వు అర్థం చేసుకుంది ఇంతేనా, నన్ను అపమానిస్తావా' అంటూ ఏడుస్తూ వెళ్లిపోయింది. నాకేం అర్థం కాలేదు. చూస్తూ ఉండిపోయా. క్షణాల్లో అన్నీ గుర్తొచ్చాయి.. తనతో ఊసింతమున్న జీవితం.. కన్న కలలు.. చివరికి తన ప్రేమ కోసం నా ప్రియమిత్రుడితో గొడవపడడం. తనో పీడి, చేదు జ్ఞాపకం. అంతే.. దాన్నుంచి తేరుకునేలోపు ఏడాది కరిగిపోయింది. విలువైన సమయం వృథా చేసుకున్నా అనిపించింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో జీఐ చేస్తున్నాను. మన మంచి కోరే స్నేహితులు పక్కన ఉన్నంత వరకూ మనకి ఎలాంటి చెడు జరగదు అనిపించింది.

– సాయి వినీత్, హైదరాబాద్.

టైమింగ్ ఉండాలి

అంకుర సమరం

ఎక్కడ 'బ్రేక్' తీసుకోవాలి?

అన్నీ కరెక్టుగానే చేస్తున్నారు అంచుల్లో విజయం దోబూచులాడుతోంది. మీతో పాటు బృందం కూడా అలసటకి గురవుతున్నట్టు తెలుస్తోంది. అప్పుడో షార్ట్ బ్రేక్ తీసుకోండి. కొన్ని నిమిషాల పాటు.. అందర్నీ ఓ చోట చేర్చండి. రిలాక్స్ అని చెబుతూనే.. రీకార్డ్ అయ్యేలా బృందస్ఫూర్తిని రగిలించాలి. చేయా.. చేయీ కలిపేలా చేసి సక్సెస్‌కి షేక్ హ్యాండ్ ఇవ్వాలి. అప్పుడు.. మీ 'టైమింగ్'పై అందరికీ నమ్మకం కలుగుతుంది.

మీ 'టైమింగ్' ఎంత?

ప్రాధామ్యాల్ని గుర్తించి స్పందించినప్పుడే పని ముందుకు వెళ్తుంది. కంపెనీ నిర్వహణలో నాయకుడిగా మీ నిర్ణయాల కోసం కొన్నిసార్లు టీమ్‌లు, సహోద్యోగులు ఎదురు చూస్తుంటారు. బృందం అంతా వారి శక్తి సామర్థ్యాల్ని వెచ్చించి ప్రాజక్ట్‌ని సిద్ధం చేసి లాంచ్ ప్యాడ్‌పైకి తెస్తారు. నాయకుడిగా మీ టేబుల్‌పైనే స్పేస్ ఉంటుంది. మీరు ఆన్నుంటేనీ పరిగణనలోకి తీసుకుని సరైన టైమ్‌లో 'లాంచ్' చేయాలి. అప్పుడే మీ నిర్ణయం స్టార్టప్ భవిష్యత్తుకి పూల బాట వేస్తుంది.

– కోటిరెడ్డి సరివెల్లి
కేవీరీ గ్రూప్ ఛైర్మన్

'అంకురాలు' చిగురించేటప్పుడు.. రోజంతా తీరికుండదు.. అది చేయాలి.. ఇది చూడాలి.. ముఖాముఖీలు.. సమావేశాలు.. ఉరుకులు.. పరుగులు.. అలాంటప్పుడు మీ 'టైమింగ్' ఎంత? సరైన సమయంలో నిర్ణయాలు తీసుకుంటున్నారా? ప్రాధాన్యత దేనికి ఎలా ఇస్తున్నారు? ఒకసారి ఆగి ఇలా ఆలోచించండి. అడుగు ముందుకేయండి!

కంట కనిపెడుతున్నారా?

కంపెనీలో ఎంత మంది ఉన్నారనేది కాదు. ఉన్నవారి సామర్థ్యాన్ని ఏ మేరకు వాడుకుంటున్నాం అనేది చాలా ముఖ్యం. నాయకుడిగా మీకో స్పష్టమైన 'మానిటరింగ్ సిస్టం' ఉండాలి. ఎక్కడ ఎవరికి అవసరం ఎక్కువ ఉందో గుర్తించి, అక్కడే వారి పనితాన్ని ప్రదర్శించేలా చేయాలి. అప్పుడే.. మానవ వనరుల్ని సక్రమంగా వాడుకున్నట్టు.

'టాస్క్ లిస్ట్' ఉందా?

క్యాలెండర్‌లో వారాలు, నెలలు ఎన్ని ఉన్నా.. నేడు ఏం చేయాలో తెలుసుకోవడం అనివార్యం. అందుకే చేయాల్సిన పనుల్ని జాబితాగా పెట్టుకోవాలి. అందుకు జీమెయిల్‌లోని 'గూగుల్ టాస్క్స్' సర్వీసుని వాడుకోవచ్చు. లేదంటే వింధోస్‌లో అందుబాటులో ఉన్న 'స్టిక్కీ నోట్స్' టూల్‌ని ప్రయత్నించొచ్చు. వాటిల్లో చేయాలనుకున్న పనుల్ని జాబితాగా రాసుకోవాలి. నిత్యం అవి కళ్ల ముందు కనిపించాలి. దీంతో చేయాల్సినవి ఎన్ని ఉన్నాయి? ఏది ఎవరికి అప్పగించాలి?.. అనే అంశాలపై స్పష్టత వస్తుంది. నిర్ణయాల్ని త్వరగా తీసుకోగలుగుతారు.

'డెడ్‌లైన్స్' ఉన్నాయా?

ట్రైలింగ్ కోతే తప్ప ఎక్కువ శాతం స్టార్టప్ ప్రాజెక్టుల్లో డెడ్‌లైన్ ఉండకపోవచ్చు. కానీ, చెంద్రోనైనా కచ్చితంగా గమ్యాన్ని ముందే నిర్దేశించుకోవాలి. మీరో స్టార్టప్ నిర్వాహకుడిగా ఏదైనా ప్రాజెక్టుని చేపడితే బృంద నాయకుడిగా ముందే ఓ డెడ్‌లైన్‌ని పెట్టుకోవాలి. బృందంతో చర్చించి తగిన యాక్షన్ ప్లాన్‌ని సిద్ధం చేసుకుని పని ప్రారంభించాలి. కానీ, నాయకుడిగా మీరే డెడ్‌లైన్స్‌ని పెట్టేసి.. మీరే ఆమాంతయానికి లోనైతే బృందం మొత్తం దీలా పడుతుంది. పని ముందుకు కదలదు.

ఏది ముఖ్యం? ఏది ముందు?

చేయాల్సిన పనులేంటో తెలిశాక ఏం ఆలోచిస్తాం? వెంటనే ముఖ్యమైనవి టిక్ పెట్టేస్తాం. కానీ, స్టార్టప్‌ల నిర్వహణలోగానీ.. చెంద్రోనైనా సరే.. ముఖ్యమైన వాటి కంటే తక్షణమే చేయాల్సినవి గుర్తించడం అనివార్యం. ఎలాగంటే... ఉదయం చేయాల్సిన ఆర్డెంట్ వర్క్‌ని పక్కన పెట్టి, మధ్యాహ్నం చేయాల్సిన ముఖ్యమైన పని గురించి ఆలోచించడం మానేయాలి. తక్షణం పూర్తి చేయాల్సిన వాటిపై యాక్షన్ ప్లాన్‌ని సిద్ధం చేయాలి.

మరో ముస్తఫా!

ఎప్పుడో ప్రేమదేశం సినిమాలో 'ముస్తఫా.. ముస్తఫా..' అంటూ స్నేహంపై రెహమాన్ పాడితే ఇప్పటికీ మనం హమ్ చేస్తూంటాం. అదే తరహాలో ఆ మ్యూజిక్ మాంత్రికుడి కొడుకు ఏఆర్ అమీన్ ఈ తరాన్ని అలరించేస్తున్నాడు. 'సాగే.. ఎన్నేదువా' అంటూ ఆడి పాడుతూ అందరి దృష్టినీ తనవైపు తిప్పుకొన్నాడు. తన గాత్రం, హావభావాలతో తండ్రికి తగ్గ తనయుడిగా ప్రశంసలు అందుకుంటున్నాడు. తన తండ్రి ఓ గొప్ప మ్యూజిక్ డైరెక్టర్ అనే కారణంతోనే ఈ రంగంలోకి రాలేదని, చిన్నప్పటి నుంచి మ్యూజిక్‌పై ఇష్టంతోనే పాడుతున్నానని ఈ టీనేజర్ ఆత్మవిశ్వాసంతో చెబుతున్నాడు. రెహమాన్ కాన్సర్ట్, టూర్లలో యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేస్తూంటూ మ్యూజిక్ ఓనమాలు దిద్దిన అమీన్‌కి మొదటిసారి వేదికపై పాడినప్పుడు సంగీతంలో ఉన్న కిక్ ఏంటో తెలిసిందట. తండ్రి కొడుకుల మధ్య ఎక్కువగా ఆ ముచ్చట్లే. 'కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన గ్యాడ్జెట్‌లని బాగా ఫాలో అవుతా. ఫొటోగ్రఫీ ఇష్టం. యుసుఆఫ్‌లో వాస్తవాల్ని చూపగలిగే శక్తి ఫొటోగ్రఫీకి ఉందని నేనూ, నాన్న నమ్ముతాం' అంటూ తన ఫిలాసఫీని చెబుతున్నాడు. ప్రస్తుతం 11వ తరగతి చదువుతున్న అమీన్ చదువులోనూ చురుకేనట. చదువు తర్వాత మ్యూజిక్. ఇప్పటికైతే ఈ రెండిపైనే నా ఫోకస్ అని ఖరాఖండీగా పోతున్నాడీ సెలెబ్రిటీ టీన్. నిజానికి తనకి స్టేజ్‌పై పాడడం అంటే సిగ్గట. కానీ, ఒక పాట వెనుక ఎంత మంది కృషి ఉంటుందో తెలిసి తనలో ఆత్మవిశ్వాసం పెరిగిందంటున్నాడు. అన్నట్టు.. తెలుగులో 'నిర్ణయం కాన్సెంట్' సినిమాలో పాడిన 'కొత్త కొత్త భావ' అనే పాటకి అవార్డు కూడా వచ్చింది అంటున్నాడు ఈ యువ సంగీత సంచలనం.



వికాస్ కార్నర్

నేల నీరూరింది.. పైరు పచ్చగా నవ్వింది!

.. పచ్చని పైరుకు....వల్లని లేదు

- ఓ కలెక్టర్ కల.. ఓ రైతు శ్రమ
- మధ్యప్రదేశ్‌లోని దేవాస్‌లో జలకళ
- ఫలించిన వాన నీటి కుంటల పథకం

నాడు..

పదేళ్ల క్రితం ఆ దిశ్సు ఎడారిలా ఉండేవి. ఎక్కడ చూసినా నెరెలు బారిన భూములు.. గుక్కెడు నీటికి అల్లాడే జనాలు. పొలాలున్నా, కాయకష్టం చేసుకోగల సత్తా ఉన్నా, వానచుక్క కోసం ఆకాశం వంక తడారిన కళ్లతో నిస్సహాయంగా చూస్తూ ఉండే రైతులు.. ఇదీ మధ్యప్రదేశ్‌లోని దేవాస్ జిల్లాలో ఒకప్పటి కథ. పాడిపంటా లేక ఆ పల్లెల్లో కరవు కరాళ నృత్యం చేసేది.

భగీరథ యత్నానికి ప్రతీక... ఈ నీటి వనరు

ఈ పదేళ్ల కాలంలో అద్భుతమే జరిగింది. ఆ గ్రామాల్ని సస్యశ్యామలం చేయడానికి సంకల్ప బలం, మొక్కవోని పట్టుదలతో ఇద్దరు నడుం బిగించగా రైతులంతా వారివెంట కదలివచ్చారు. ఆ ఇద్దరిలో ఒకరు నాడు జిల్లాకు కలెక్టర్‌గా వచ్చిన ఉమాకాంత్ ఉమ్రావ్. మరొకరు ఆయన 'పచ్చని' యోచనకు సేనానిగా మారి ముందుండి నడిపించిన బడుగురైతు పాప్‌సింగ్.

ఉమాకాంత్ ఉమ్రావ్

ఒకప్పుడు దేవాస్ జిల్లాలో 18వేల హెక్టార్ల సాగుభూమి ఉండేది. ఇప్పుడు పంట పొలాల విస్తీర్ణం ఏకంగా 4 లక్షల హెక్టార్ల పైచిలుకే..

నాడు తన పొలం వీడువారిపోవడంతో పాప్‌సింగ్ కలత చెందాడు. జిల్లా కలెక్టర్‌గా వచ్చిన ఉమాకాంత్ ముందు గోడు వెళ్లబోసుకున్నాడు. వాననీటి కుంటల ఏర్పాటుపై దృష్టి పెడితే కరవును జయించవచ్చని పాప్‌సింగ్‌కు ఉమ్రావ్ చెప్పారు. పాప్ సింగ్.. కలెక్టర్ సూచనలతో బ్యాంకుకు వెళ్లాడు. వీటిగుంత తవ్వడానికి రుణం కోసం అభ్యర్థించాడు. అధికారులు 'రూల్స్' ఒప్పుకోవంటూ విసుక్కున్నారు. పాప్‌సింగ్ పట్టు వదల్లేదు. మరో బ్యాంకు అధికవడ్డీకి రుణాన్నిచ్చింది. ఆ డబ్బుతో పొలంలో చిన్న నీటిగుంత తవ్వుకున్నాడు. వాన నీటిని ఒడిసిపట్టుకున్నాడు.అప్పుడు కేవలం 140 టీగల యజమాని అయిన పాప్‌సింగ్ వార్షికాదాయం పెరిగింది. దీంతో ఆయనను కలెక్టర్ ఓ 'రోల్ మోడల్'గా చూశారు.

నేడు..

ఆకాశంలో పల్టీలు కొడుతున్న పక్షుల గుంపులు.. కళ్ల చెదిరే పర్లాల్లో పూలు చెదజల్లినట్లుగా రెక్కలు రెపరెపలాడిస్తున్న సీతాకోక చిలుకలు.. పట్టుతివాచీల్లా మెరిసిపోతున్న పంటచేల మీద నుంచి పరుగులు పెడుతున్న పైరగాలి..(సంతోషపు అలలలో తుళ్లి పడుతూ, జంజపలలాడుతున్న తటాకాలను చూసుకుని రైతులు మురిసిపోతున్నారు.

ఇప్పుడు దేవాస్ జిల్లా 15 వేలకు పైగా వాననీటి కుంటలతో అలరారుతోంది.

మోదీయే మెచ్చారు..

కాలక్రమేణా ఈ పథకం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్మోగింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం దీనికి 'బలరాం తలాబ్ యోజన' అంటూ పేరు పెట్టింది. అత్యత్తమమైన మూడు నీటి నిర్వహణ విధానాల్లో ఒకటిగా ఈ పథకాన్ని ఐక్యరాజ్యసమితి ఎంపిక చేసింది. 2016లో 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ పథకంపై ప్రశంసల జల్లు కురిపించారు.

కలెక్టరుగారి పథకం..

స్వయంగా రైతుబిడ్డ అయిన ఆయన తాను ఐఐటీ-రూర్కీలో చదువుకున్న సివిల్ ఇంజినీరింగ్ పరిజ్ఞానాన్ని జోడించి దేవాస్ రైతుల కోసం వర ప్రదాని తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా రైతులు తొలుత చిన్నపాటి గుంతలు తవ్వుకున్నారు. ఏ ఏటికా యేడు వాటిని మరింత లోతుగా చేసుకుంటూ పోవడంతో ఇన్నీళ్లకు అవి చిన్న జలాశయాల్లా మారాయి. దేవాస్ మాత్రమే కాదు.. పొరుగున ఉన్న మందసోర్, విదిశ, రైసెన్, రట్లాం, ఉజ్జయిన్‌లలోనూ ఉమాకాంత్ మోడల్ పథకంతో రైతులు సత్ఫలితాలు సాధించారు.

- ఈనాడు ప్రత్యేక విభాగం

దిల్లీలో శుక్రవారం పార్లమెంటు భవన సముదాయం వద్ద మొక్క నాటి నీరు పోస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ. చిత్రంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తదితరులు

వీరులకు వందనం

- కార్గిల్ యుద్ధానికి 20 ఏళ్లు
- విజయాన్ని స్మరించుకున్న భారత్

దిల్లీ: భారత గడ్డపైకి దొంగదాడిని చొరబడిన పాక్ సైనిక మూకలను తరిమికొట్టి విజయ పతాకాన్ని ఎగర వేసిన కార్గిల్ యుద్ధం.. ప్రతి భారతీయుడి గుండె గర్వంతో పొంగిపోయే ఓ వీరోచిత స్మృతి. కార్గిల్ విజయానికి 20 ఏళ్ల పూర్తయిన సందర్భంగా శుక్రవారం దేశం యావత్తు మన సైనికుల త్యాగాల్ని మననం స్మరించుకుంది. చొరబాటుదారుల చేతిలో చిక్కిన ఎన్నో పర్వతాలను క్రైసెన కేసుకునే క్రమంలో జరిగిన యుద్ధంలో అసువులు బాసిన అమర వీరులకు ఆళ్లనుల నాలతో, బరువెక్కిన హృదయాలతో నివాళులు అర్పించింది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ల నేతృత్వంలో దేశం కార్గిల్ వీరులకు నివాళులు అర్పించింది. అమర వీరులకు ప్రొటోకాల్ కూడా నివాళులు అర్పించింది. భారత సైనిక దళం కార్గిల్ యుద్ధంలో తాను అందించిన సేవల్ని గుర్తుచేసే ఘటనలతో కూడిన ప్రత్యేక వీడియోను శుక్రవారం ప్రదర్శించింది. దేశంలోని పలు నగరాల్లో కార్గిల్ విజయ దివసాను మనంగా జరుపుకొన్నారు.

- 1999, జులై 26.. పాక్ చొరబాటుదారుల తిప్పికొట్టిన 'ఆపరేషన్ విజయ్' విజయసంరంగా ఘర్యను నట్లు భారత సైన్యం ప్రకటించిన రోజది. కార్గిల్ మంయపర్యతాలపై దాదాపు 3 నెలలదాకా సాగిన పోరులో భారత్ గెలుపు సంపూర్ణమైంది.

రాష్ట్రపతి, ప్రధాని నివాళులు..

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శ్రీనగర్ బాదామిబాగ్ కంటోన్మెంట్‌లోని 15 కోర్ ప్రధాన కేంద్రంలోని యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. ప్రధాని మోదీ ఆమర సైనికులకు నివాళి అర్పించారు. 'కార్గిల్ విజయ దివస్ సందర్భంగా భరతమాత వీరపుత్రులందరికీ నా హృదయపూర్వక నివాళి. మన సైనికుల ధైర్యస్థైర్యాలు, చిత్తశుద్ధిని ఈ రోజు గుర్తు చేస్తుంది' అని ట్వీట్ చేశారు.

- దిల్లీలోని ఇండియాగేట్ వద్దనున్న జాతీయ యుద్ధ స్మారకం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

శ్రీనగర్‌లోని యుద్ధ స్మారకం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

స్మారకం వద్ద సైనికాధికారులతో కలిసి రక్షణమంత్రి రాజ్‌నాథ్ నివాళి అర్పించారు.

- త్రివిధ దళాల అధిపతులు జనరల్ బిపిన్ రావత్, ఎయిర్‌చీఫ్ మార్షల్ బీఎస్ ధనోవా, ఆర్మీచీఫ్ కరం బీర్‌సింగ్ జమ్మూకశ్మీర్ స్కౌట్స్‌లోని కార్గిల్ యుద్ధ స్మారకం వద్ద నివాళులు అర్పించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ట్విటర్ వేదికగా అమరవీరులను స్మరించుకున్నారు.

మూక దాడులపై లేఖల యుద్ధం

ముంబయి: దేశంలో మైనార్టీలపై జరుగుతున్న మూక దాడులు, విద్వేష నేరాలను నిరోధించటానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రధాని మంత్రి నరేంద్ర మోదీకి 49 మంది ప్రముఖులు ఈ నెల 23న రాసిన లేఖపై వివిధ రంగాలకు చెందిన 62 మంది ఎదురుదాడికి దిగారు. వారి లేఖలో.. సృష్టమైన రాజకీయ పక్షపాతం, (ప్రేరేపిత ఉద్దేశం కనిపిస్తోందని విమర్శించారు. ఉత్తమ పౌరసంధించటానికి మోదీ చేస్తున్న కృషిని ప్రతికూలంగా చిత్రించేలా ఉందని మండిపడ్డారు. ఈ లేఖపై సంతకాలు చేసిన వారిలో సినీనటి కంగనా రనౌత్, సినీదర్శకుడన్నా తలు మధుర్ భండార్కర్, వివేక్ అగ్నిహోత్రి తదితరులు ఉన్నారు. గిరిజనులను మావోయిస్టులు హత్యచేసినప్పుడు, కశ్మీర్‌లో వేర్పాటువాదులు పాశాలలను ధ్వంసం చేసినప్పుడు, కశ్మీరీ పండితుల కష్టాలపై ఆ 49 మంది ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

మూకదాడులపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

దిల్లీ: మూకదాడుల నిరోధానికి గత ఏడాది ఇచ్చిన మార్గదర్శకాలను అమలు చేయడం లేదంటూ వచ్చిన ఆరోపణలపై సమాధానం ఇవ్వాల్సిందిగా సుప్రీంకోర్టు కేంద్రాన్ని శుక్రవారం ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయి, జస్టిస్ దీపక్ గుప్తలతో కూడిన ధర్మాసనం కేంద్ర హోంశాఖ, రాష్ట్రాలకు ఈమేరకు నోటీసులిచ్చింది. ఈ వ్యవహారంపై 'యాంటీ కరెప్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్' అనే సంస్థ పిటిషన్ దాఖలు చేసింది.

కటిక పేదరికంలో పాక్

కరాచీ: పాకిస్థాన్ కటిక పేదరికంలో మగ్గుతోంది. దేశంలో సగం కుటుంబాలు రోజూ రెండు పూటలా తినే పరిస్థితి లేదు. పాక్‌లో తొలిసారిగా నిర్వహించిన జాతీయ పోషాహార సర్వేలో ఈ విషయం వెల్లడయింది. 48.4 శాతం మంది బాలింతలు శిశువులకు పాలు ఇవ్వలేకపోతున్నారు. ప్రపంచ సమయంలోపూర్ పొష్టికాహారం లభించకపోవడమే ఇందుకు కారణం. 40.2 శాతం మంది పిల్లలకు పొష్టికాహారం అందకపోవడంతో అది వారి ఎదుగుదలపై ప్రభావం చూపుతోంది. 36.9 శాతం కుటుంబాలకు ఆహార భద్రత లేదు. దొరికినప్పుడు మాత్రమే ఏదో ఒకటి తింటున్నారు. సర్వే బృందాలు రక్త, మూత్ర పరీక్షలు కూడా జరిపాయి. మంచినీరు లభ్యత, ఇళ్ల వద్ద పారిశుద్ధ్య పరిస్థితులనూ అంచనా వేశాయి. ఎత్తుగదల లోపానికి కారణం ఆహారోగ్యమూ పొష్టికాహార లోపమూ అన్నదాన్ని తెలుసుకున్నాయి.

ఇప్పుడు నీరు తాగాల్సిన వేళయింది!

- గుర్తుచేసే మణికట్టు పట్టీ
- ఐఐటీ విద్యార్థుల ఆవిష్కరణ

దిల్లీ: రోజూ పనిలో పడి నీరు తాగడాన్ని మరచిపోవడం చాలామందికి పరిపాటిం. ఇలాంటి పొర పాటు చేయకుండా ఎప్పటికప్పుడు గుర్తుచేస్తూ, నీరు తాగించే సరికొత్త ఉపకరణాన్ని ఖరగ్‌పుర్ ఐఐటీ విద్యార్థులు రూపొందించారు. మణికట్టుకు పట్టీలా చేసుకొనే ఈ ఉపకరణం ఒంట్లోని నీటి నిల్వలపై ఓ కన్నేసి ఉంచుతూ, నీరు శాతం తగ్గగానే హెచ్చరిస్తుంది. 'స్మార్ట్ బెక్'గా పిలిచే ఈ పట్టీ సెన్సర్ల ద్వారా పల్సరేటును, శరీర, పరిసర ఉష్ణోగ్రతను, బయోఎలక్ట్రికల్ ప్రవాహాన్ని పర్యవేక్షిస్తుంది. ఈ పరామితులన్నీ శరీరంలో నీటి స్థాయుల్ని లెక్కించేవేనని ఐఐటీ గువాహటి విద్యార్థి గీతిక సోంకే తెలిపారు. నీరు తాగడమ నేది మన ప్రాధాన్యాంశాల్లోనే ఉండదని, కానీ దీనివల్ల డీహైడ్రేషన్ సమస్యల నుంచి, శరీరంలో హైడ్రేషన్ నిలల్ని లెక్కించే ఈ తరహా ఉపకరణం ఇప్పటివరకు లేదని ఐఐటీ గోవా విద్యార్థి ప్రొఫెసర్ ఆరోఢ పేర్కొన్నారు. ప్రస్తుతమున్న మొబైల్ ఆప్లికేషన్లు కేవలం హైడ్రేషన్ స్థాయులను పరిశీలిస్తాయన్నారు. చెన్నైకు ఆడారవడి మనవేసే మరో సాంకేతిక పరిజ్ఞానం చాలా ఖరీదైందన్నారు. తాజా పరిజ్ఞానం అల్పాదిరం అదారంగా పనిచేస్తుంది. దీనిని వినియోగించే వ్యక్తి ఎక్కువసేపు వేడిగా ఉండే వాతావరణంలో ఉంటే ఆ మేరకు శరీరానికి అధికంగా అవసరమయ్యే నీటిని లెక్కిస్తుంది. వేడి వాతావరణంలోనే చాలానేపు ఉంటూ, నీరు తాగిన ఆనవాళ్లు కనిపించకపోతే, నీరు తాగాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. ఐఐటీ గాంధీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ ఉపకరణాన్ని ప్రదర్శించారు. పేటెంట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

నీటంతో కాలేయ సమస్య

మండి: కాలేయ సంబంధ సమస్య 'ఫ్యాటీ లివర్ డిసీజ్'కు విషతుల్యమైన నీరేకారణమని పరిశోధకులు తేలిసారిగా గుర్తించారు. ఈ పరిశోధన ఫలితంగా కొత్త తరహా ఔషధాల రూపొందించేందుకు మార్గం సుగమమైందని భావిస్తున్నారు. సీసం లవణాల్ని శరీరం గ్రహించి మృదులకణజాలంలో నిల్వ చేస్తోందని, కాలేయంలోనే 33 శాతం నిల్వ ఉంటోందని గుర్తించారు.

లోక్‌సభలో 44 ప్రైవేటు బిల్లులు

దిల్లీ: లోక్‌సభలో శుక్రవారం ఏకంగా 44 ప్రైవేటు సభ్యుల బిల్లులను ప్రవేశపెట్టారు. ఫ్లెయ్యాల్లు దాడులు జరగకుండా నిరోధించాలంటూ తూర్పు దిల్లీ ఎంపీ, మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ (భాజపా) బిల్లును ప్రవేశపెట్టారు. శివసేన సభ్యుడు శ్రీకాంత్ ఎకినాథ్ షిండే కూడా ఇదే అంశంపై మరో బిల్లు పెట్టారు. నయంకాని రోగాలతో బాధపడుతున్నవారికి కారుణ్య మరణానికి అనుమతించాలంటూ బీజేపీ జనతాదళ్ సభ్యుడు భర్తృహరి మెహతాబ్, దేశంలో మరణశిక్షలు రద్దు చేయాలని డీఎంకే సభ్యురాలు కనిమొళి, దేశీవాళీ ఆవుల సంరక్షణకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ భాజపా సభ్యుడు దేవ్‌జీ పటేలీలు బిల్లులు పెట్టారు. నిర్భంద ఓటింగ్ విధానాన్ని తీసుకురావాలంటూ భాజపా సభ్యుడు జనార్దన్ సింగ్ సిగ్రివాల్ ప్రవేశపెట్టిన బిల్లపై చర్చ జరిగింది.

★ ఎస్సిఎస్టీ వ్యయంపై పరిమితులు ఎత్తివేయాలని కోరుతూ కాంగ్రెస్ సభ్యుడు ఎం.వి.రాజీవ్ గౌడ రాజ్యసభలో ప్రైవేటు సభ్యుని బిల్లు ప్రవేశపెట్టారు. ఈ నిబంధన వల్ల ప్రయోజనం కలగకపోగా, అక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.

అప్రమత్తంగా వ్యవహరించండి

- అధికారపక్ష సభ్యులకు

వెంకయ్యనాయుడు హితవు

ఈనాడు, దిల్లీ : సభామర్యాదలను గౌరవించే విషయంలో అధికార పక్ష సభ్యులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని రాజ్యసభ ఛైర్మన్ ఎం.వెంకయ్యనాయుడు కోరారు. రాజ్యసభలో ఆర్డర్‌ల బిల్లపై గురువారం సాయంత్రం ఓటింగ్ జరుగుతున్నప్పుడు అధికార పక్ష సభ్యుడు సీఎంరమేష్ తోటి సభ్యులకు ఓటింగ్ స్లిప్‌లు పంచుతున్నారంటూ విపక్షనాయకుడు (కాంగ్రెస్) ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంలో వెంకయ్య నాయుడు స్పందిస్తూ... సభామర్యాదలను కాపాడే విషయంలో అధికారపక్ష సభ్యులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. "ఓటింగ్ ప్రారంభమైనప్పుడు ఏ సభ్యుడూ మరో సభ్యుడు దగ్గరకు వెళ్లరాదికి వీల్లేదు. ఒకరికొకరు మాట్లాడుకోవాలనుకుంటే ఓటింగ్ ప్రారంభకాదానికి ముందే సభ వెలుపలికెళ్లిపోయి మాట్లాడుకోవాలి. సవరణల పై తొలుత ఓటింగ్ జరపాలంటూ గురువారం గందరగోళం సృష్టించడం బాధాకరం. సాధారణంగా బిల్లు, సవరణలపై చర్చ ఒకేసారి చేపట్టడం, ఆ తర్వాతే సవరణలను ఓటింగ్‌కు పెట్టడం సంప్రదాయంగా వస్తోంది. అందరూ ఆ పద్ధతిని అర్థంచేసుకొని ముసుందు దాన్ని కొనసాగించాలి" అంటూ వెంకయ్య నాయుడు శుక్రవారం సభలో రూలింగ్ ఇచ్చారు.

వెంకయ్య నాయుడికి 17 పార్టీల లేఖ

ఎలాంటి పరిశీలన జరపకుండానే పార్లమెంటులో బిల్లులను హడావుడిగా ఆమోదిస్తుండడంపై ప్రతిపక్షాలు నిరసన తెలిపాయి. ఈ మేరకు 17 పార్టీల నాయకులు శుక్రవారం రాజ్యసభ ఛైర్మన్ ఎం.వెంకయ్య నాయుడికి లేఖ రాశాయి. ప్రతిపక్షాల గొంతునొక్కుకుండా చూడాలని కోరాయి. లేఖపై సంతకం చేసిన పార్టీల్లో కాంగ్రెస్, తెలుగుదేశం, వామపక్షాలు తదితర పార్టీలు ఉన్నాయి.

★ మరణశిక్షలు కొనసాగాల్సిందేనని 90 శాతం రాష్ట్రాలు గట్టిగా అభిప్రాయపడుతున్నట్లు కేంద్ర శుక్రవారం రాజ్యసభలో వెల్లడించింది. మరణశిక్షను రద్దు చేయాలన్న ఓ ప్రైవేటు బిల్లు సభలో పరిశీలనకు వచ్చినపుడు కేంద్రమాోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఈ విషయాన్ని తెలిపారు.

సారశక్తే చోదకం..

అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్రకు 'స్పాడెక్స్ స్పాడెక్స్' నాంది పలికింది! అమెరికాకు చెందిన ఈ సంస్థ స్పేస్ ఎక్స్ రాకెట్ ద్వారా నింగిలోకి పంపిన బుల్లి ఉపగ్రహాం 'ట్రైడెంట్‌యిల్-2' విజయవంతంగా పనిచేస్తోంది. అందులోని 344 చదరపు అడుగుల సౌర తెరచాప ఈ నెల 23న కక్ష్యలో సంపూర్ణంగా విచ్చుకుంది. దీంతో వూర్తిగా సూర్యకాంతితో నడుస్తున్న తొలి వ్యోమనౌకగా 'ట్రైడెంట్‌యిల్-2' రికార్డు సృష్టించింది.

ఆజమ్ ఖాన్‌కు స్పీకర్ కార్యాలయం పిలుపు

- లోక్‌సభకు క్షమాపణ చెప్పాలని ఆదేశం
- ధిక్కరిస్తే క్రమశిక్షణ చర్యలు?

దిల్లీ: భాజపా ఎంపీ రమాదేవిపై 'స్వేచ్ఛ అభ్యంతర కర వ్యాఖ్యలు చేసిన ఎస్పీ సభ్యుడు ఆజమ్ ఖాన్‌కు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కార్యాలయం నుంచి పిలుపు వచ్చింది. ఈనెల 28న స్పీకర్ ముందు హాజరు కావడంతో పాటు, సభలో బేషరతుగా క్షమాపణ చెప్పాలని అయనను ఆదేశించింది. ఖాన్ తదనుగుణంగా వ్యవహరించని పక్షంలో, ఆయనపై సభ క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశముంది. ముమ్మారు తలాక్ బిల్లపై గురువారం చర్చ సందర్భంగా స్పీకర్ స్థానంలో ఉన్న రమాదేవిని ఉద్దేశించి ఖాన్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఖాన్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని శుక్రవారం సభ ప్రారంభం కాగానే... భాజపా, పలు విపక్ష పార్టీల సభ్యులు డిమాండ్ చేశారు. ఎస్పీ సభ్యుడి వ్యాఖ్యలు ఎంపీలందరికీ మచ్చ తెచ్చాయని, ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందేనని మంత్రులు స్మృతి ఇరానీ, నిర్మలా సీతారామన్‌లతో పాటు పలువురు మహిళా ఎంపీలు స్పీకరును కోరారు. ఖాన్ వ్యాఖ్యలను తెరాస తరఫున ఖండిస్తున్నామని, స్పీకర్ ఆయనపై చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ లోక్‌సభపక్ష నేత నామా నాగేశ్వరరావు కోరారు. చర్చ సమయంలో ఖాన్, ఎస్పీ అధినేత అఖిలేశ్ సభలో లేరు. అనంతరం అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్‌తో స్పీకర్ సమావేశం నిర్వహించారు. క్షమాపణ చెప్పాలని ముందు ఆజమ్‌ఖాన్‌ను స్పీకర్ ఆదేశాలు, లేని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

చంద్రయాన్-2కు మరోసారి కక్ష్య పెంపు

బెంగళూరు: జాబిల్లిని చేరుకునే దిశగా 'చంద్రయాన్-2' వ్యోమనౌక మరో అడుగు ముందుకేసింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) శాస్త్రవేత్తలు వ్యోమనౌకకు రెండోసారి కక్ష్య పెంపు విన్యాసాన్ని చేపట్టారు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత(శుక్రవారం) ఆన్ బోర్డ్ ప్రొపల్షన్ వ్యవస్థను ఉపయోగించి 'చంద్రయాన్-2'ను 251 కిలోమీటర్లు × 54,829 కిలోమీటర్ల కక్ష్యలోకి మార్చారు. తొలిసారి ఈ నెల 24న వ్యోమనౌకను కక్ష్య పెంపు విన్యాసం చేపట్టారు.

'ఆవు ఆక్సిజన్‌ను విడుదల చేయును!'

దేహరూన్: ఆక్సిజన్‌ను విడుదల చేసే ఏకైక జంతువు ఆవు.. అంటూ ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి త్రివేంద్ర సింగ్ రావత్ చేసిన వ్యాఖ్యలతో కూడిన వీడియో ఒకటి చక్కర్లు కొడుతోంది. దేహ్‌రూన్‌లో ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ - ఆక్సిజన్‌ను తీసుకోవడమే కాకుండా విడిచిపెట్టే ఆవులను స్పృశిస్తే శ్వాస సంబంధమైన సమస్యలు కూడా నయమవుతాయని పేర్కొన్నారు. కాగా ఆవులు ఆక్సిజన్‌ను విడుదల చేయవని నిపుణులు స్పష్టం చేశారు. మిగతా జీవుల్లాగానే అవి కూడా కార్బన్ డైఆక్సైడ్‌నే విడుదల చేస్తాయని చెప్పారు.

ముష్కర సందేశాల మూలాలను కనిపెట్టండి

వాట్సాప్‌ను కోరిన భారత్

దిల్లీ: "ఆసాంమిక శక్తులు, ఉగ్రవాదులు వాట్సాప్‌ను వంజా వినిరి, దాని ద్వారా ముష్కర సందేశాలను జన బాహుళ్యంలోకి పంపే ముప్పుంది. అలాంటి సందర్భాల్లో వాటి మూలాలను కనుగొనేలా 'ట్రేసబిలిటీ' సదుపాయాన్ని అభివృద్ధి చేయండి" అని సదరు సామాజిక మాధ్యమాన్ని కోరినట్లు కేంద్ర ఐటీ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ వెల్లడించారు. వాట్సాప్ అంతర్జాతీయ అధిపతి విల్ కాట్‌కార్ట్‌తో శుక్రవారం మంత్రి సమావేశమయ్యారు. ఆనంరం మాట్లాడుతూ సందేశాల మూలాలను కనుగొనే బాధ్యత వారిదేనని వాట్సాప్ ప్రతినిధులకు స్పష్టం చేసినట్లు చెప్పారు.

ఇక ఆన్‌లైన్‌లో బీఎడ్ ధ్రువపత్రాల పరిశీలన

దిల్లీ: బీఎడ్, ఎంఎడ్ తదితర ఉపాధ్యాయ విద్య/శిక్షణ కోర్సులను అభ్యసించి, టీచర్లుగా ఎంపికైన అభ్యర్థులు... ఇక నుంచి ఆన్‌లైన్‌లో 'డిగ్రీ వెరిఫికేషన్ సర్టిఫికెట్'ను పొందొచ్చు. ఇందుకోసం జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్‌సీటీఈ) కొత్త పోర్టల్‌ను ప్రారంభించింది. కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి రమేశ్ పోఖ్రియాల్ నిశాంక్ శుక్రవారమిక్కడ దీన్ని అవిష్కరించారు. డీఎడ్, బీఎడ్, ఎంఎడ్, డీఎడ్, ఎంపీఎడ్ తదితర కోర్సులను అభ్యసించి, ఉపాధ్యాయులుగా చేరినవారి సర్టిఫికెట్లకు ఎన్‌సీటీఈ ధ్రువీకరణ తప్పనిసరి. ఇప్పటివరకూ అధికారులే ఈ ప్రక్రియను చేపడుతూ వచ్చారు.

పాలపుంతలో 28 కొత్త నక్షత్రాలు..

నైనిటాల్: ఉత్తరాఖండ్ నైనిటాల్‌లోని ఆర్యభట్ట రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అబ్జర్వేషనల్ సైన్సెస్(ఏరీస్)కు చెందిన భారతీయ శాస్త్రవేత్తలు పాలపుంతలో మార్పులకు లోనయ్యే 28 కొత్త నక్షత్రాల్ని గుర్తించారు. సదరు నక్షత్రాల వెలుగు మారుతూ కనిపిస్తోందని ఏరీస్ డైరెక్టర్ మహేబుద్దీన్ తెలిపారు. గ్లోబులర్ క్లస్టర్స్ సమ్మిశ్రితంపై పరిశ్రమల విషయంలో ఈ పరిశోధన కీలకమైన ముందడుగులా పని చేస్తుందని ఏరీస్ మాజీ డైరెక్టర్ అనిల్ పండే పేర్కొన్నారు. ఏరీస్ బృందానికి డా.స్నేహలత, డా.ఏకే పాండే నేతృత్వం వహించారు.

అక్షరధామ్ దాడి కుట్రదారుడు యాసిన్ అరెస్ట్

గాంధీనగర్: అక్షరధామ్‌పై జరిగిన ఉగ్రదాడిలో కీలక కుట్రదారుడు మహమ్మద్ యాసిన్ భటిను శుక్రవారం అనంతనాగ్‌లో గుజరాత్‌కే చెందిన ఉగ్ర వాద నిరోధక దళం(ఏటీఎస్) అరెస్టు చేసింది. అక్షరధామ్ దేవాలయంపై 2002లో ఇద్దరు ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఒక ఎన్‌ఎస్‌జీ కమాండో సహా మొత్తం 33 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. దాడికి కుట్ర పన్నిన మహమ్మద్ యాసిన్ భటి తప్పించుకొని పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో తలదాచుకున్నాడు. యాసిన్ భటి తిరిగి జమ్మూకశ్మీర్‌కు వచ్చి కలుపిదిపోలో పనిచేస్తున్నాడని అందిన సమాచారం మేరకు అతడికి వెళ్లి అరెస్టు చేసి అహ్మదాబాదుకు తీసుకువచ్చినట్లు గుజరాత్ హోంశాఖ తెలిపింది.

ఈనాడు బిజినెస్

సెన్సెక్స్	నిఫ్టీ
▲ 52	▲ 32
37883	11284

రూపాయి	ముడిచమురు
▲ 68.89 (15పైసలు)	▼ 63.31
(ఒక అమెరికా డాలరుకు)	(బ్రెంట్ ధర డాలర్లలో)

ఘనం (+)

నిఫ్టీ	26న	మార్పు%
YES BANK	6.05	9.58
BAJAJ FINANCE	3264.60	7.16
BAJAJ FINSERV	7233.00	6.65
EICHER MOTORS	17186.55	4.56

గ్రహణం (-)

నిఫ్టీ	26న	మార్పు%
VEDANTA	164.10	-4.29
INDIAN OIL CORP	141.80	-3.31
RELIANCE IND	1213.80	-1.44
TECH MAHINDRA	643.50	-1.38



మారుతీ వేగానికి.. గిరాకీ బ్రేకులు

- లాభంలో 31.67% క్షీణత

దిల్లీ: మారుతీ సుజుకీపై విక్రయాల ప్రభావం కనిపించింది. గిరాకీ తగ్గి అమ్మకాలు మందగించడంతో పాటు తరుగుదల వ్యయాలు అధికమవడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత లాభం రూ.1376.8 కోట్లకు పరిమితమైంది. ఏప్రిల్-జూన్ 2018-19లో కంపెనీ నమోదు చేసిన రూ.2015.1 కోట్ల లాభంతో పోలిస్తే ఇది 31.67 శాతం తక్కువ. ఆదాయాలు సైతం 14 శాతం తగ్గి రూ.21,813.8 కోట్ల నుంచి రూ.18,738.8 కోట్లకు చేరుకున్నాయి. తరుగుదల వ్యయాలు రూ.720.3 కోట్ల నుంచి రూ.919 కోట్లకు పెరగడం గణాంకాలు మందగించడానికి కారణమైంది.

అన్ని మోడళ్లపై రాయల్టీ రూపాయల్లోకి..: వచ్చే మూడేళ్లలో మాత్ర సంస్థ సుజుకీ మోటార్ కార్పొ.కు అన్ని మోడళ్లపై రాయల్టీని యెన్‌లలో బదులుగా రూపాయల్లో చెల్లించనున్నట్లు సంస్థ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇప్పటికే 45% మేర మోడళ్లకు రూపాయల్లోనే చెల్లిస్తుందగా.. వచ్చే మూడేళ్లలో మిగతా 55 శాతం మోడళ్లకూ దేశీయ కరెన్సీలోనే చెల్లింపులు చేస్తామని చెబుతోంది. ఇక 2019 చివరకల్లా అన్ని మోడళ్లనూ బీఎస్-6కు అనుగుణంగా మార్చనున్నట్లు మారుతీ ప్రతినిధి తెలిపారు.

స్థూలంగా పడ్డతీరు: జూన్ త్రైమాసికంలో స్థూలంగా పడ్డతీరు గణాంకాలను చూస్తే కంపెనీ నికర లాభం 27.3% తగ్గి రూ.1375.3 కోట్లకు; ఆదాయాలు 14.1% పోగొట్టుకుని రూ.18,735.2 కోట్లకు చేరుకున్నాయి. ఎబిటా కూడా అంతకుముందు ఏడాది ఏప్రిల్-జూన్‌లో రూ.3,330 కోట్లుగా ఉండగా.. ఈ సారి అది 38.5% తగ్గి రూ.2048 కోట్లకు పరిమితం కాగా.. మార్జిన్ 440 బేసిస్ పాయింట్లు కోల్పోయి 10.4 శాతానికి చేరింది.

విక్రయాలు: సమీక్షిస్తున్న త్రైమాసికంలో కంపెనీ అమ్మకాలు 17.9% తగ్గి 4,02,594కు చేరాయి. దేశీయ విక్రయాలు 3,74,481గా, ఎగుమతులు 28,113గా నమోదయ్యాయి.

షేరు 0.78% లాభంతో రూ.5805.55 వద్ద స్థిరపడింది.

బజాజ్ ఆటో లాభం రూ.1012 కోట్లు

దిల్లీ: ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బజాజ్ ఆటో రూ.1,012.16 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో సాధ్యమైన నమోదు చేసిన నికర లాభం రూ.1041.77 కోట్లతో పోలిస్తే ఇది 2.84 శాతం తక్కువ. కార్యకలాపాల మొత్తం ఆదాయం రూ.7,464.89 కోట్ల నుంచి రూ.7,755.82 కోట్లకు చేరింది. సమీక్షా త్రైమాసికంలో వాహన విక్రయాలు 12,26,641 నుంచి 2 శాతం పెరిగి 12,47,174కు చేరాయి. దేశీయ మోటార్‌సైకిల్ విభాగంలో పరిశ్రమ 9 శాతం ప్రతికూల వృద్ధి నమోదు చేయగా బజాజ్ ఆటో మాత్రం 3 శాతం వృద్ధి సాధించింది. దేశీయ మోటార్‌సైకిల్ విపణిలో బజాజ్ ఆటో వాటా 16.3 శాతం నుంచి 18.3 శాతానికి పెరిగింది. స్పోర్ట్స్ బైకుల విభాగంలో కంపెనీ తన మార్కెట్ వాటాను 46.9 శాతానికి పెంచుకొని ఆగ్రస్థానంలో కొనసాగుతోంది. పల్సర్, అవెంజర్ బైకుల విక్రయాలు 17 శాతం వృద్ధితో 2,61,000కు చేరాయి. కొత్తగా విడుదల చేసిన అవెంజర్ 160 బైకులు సమీక్షా త్రైమాసికంలో 12,000కు పైగా విక్రయించినట్లు బజాజ్ ఆటో ఎగ్జిక్యూటివ్ సంచాలకుడు రాకేశ్ శర్మ తెలిపారు.

తగ్గిన మార్జిన్లు: కంపెనీకి 15.4% మార్జిన్లు వచ్చినప్పటికీ.. మార్కెట్ అంచనాల కంటే తక్కువగానే నమోదు చేసింది. అంతేకాదు.. జూన్‌తో వరుసగా మార్జిన్ నమోదు చేసింది కూడా ఇదే త్రైమాసికంలోనే. అయితే పరిమాణం పరంగా చూస్తే హీరో మోటోకార్ప్, బజాజ్, టీవీఎస్ మోటార్స్ కంటే మెరుగ్గా ఉంది. 'వచ్చే రెండు నెలల పాటు వాహన పరిశ్రమకు గడ్డు కాలం కొనసాగుతుంది. దీనికి బజాజ్ ఆటో కూడా మినహాయింపేమీ కాదు. అయితే రెండో అర్ధభాగంలో మాత్రం మెరుగైన పని తీరు కనబరిచే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

బీఎస్‌ఈలో షేరు 2.92 శాతం లాభంతో రూ.2,619.40 వద్ద ముగిసింది.

డాక్టర్ శెట్టీస్ చేతికి 'సెవెన్‌హిల్స్ హెల్త్‌కేర్'

- దివాలా పరిష్కార ప్రణాళికకు ఎన్‌సీఎల్‌టీ ఆమోదం

ఈనాడు, హైదరాబాద్: అప్పుల భారం పెరిగి దివాలా అంచున నిలిచిన సెవెన్‌హిల్స్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కొత్త యాజమాన్యం సారథ్యంలో త్వరలో మళ్లీ గాడిన పడే అవకాశం బలిపిస్తోంది. విశాఖపట్టం కేంద్రంగా పనిచేస్తున్న ఈ వైద్యసేవల సంస్థను సొంతం చేసుకొని పూర్తి స్థాయిలో కార్యకలాపాలు సాగించేందుకు బెంగళూరుకు చెందిన డాక్టర్ టీఆర్ శెట్టీస్ న్యూమెడికల్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. దీనికి సెవెన్‌హిల్స్ హెల్త్‌కేర్ రుణదాతలు అంగీకరించగా తాజాగా ఎన్‌సీఎల్‌టీ- హైదరాబాద్ బెంచ్ కూడా అనుమతి ఇచ్చింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పరిష్కార ప్రణాళిక అమలుకు సంబంధించిన వివిధాదానాలను ఎన్‌సీఎల్‌టీ సృష్టంగా నిర్దేశించింది. దీని ప్రకారం సెవెన్‌హిల్స్ హెల్త్‌కేర్ ప్రస్తుత జారీ మూలధనం పూర్తిగా రద్దవుతుంది. తదుపరి టీఆర్ శెట్టీస్ న్యూ మెడికల్ సెంటర్ రూ.1002.54 కోట్లు తీసుకువస్తుంది. డాక్టర్ టీఆర్ శెట్టీస్ తరపున డాక్టర్ టీఆర్ శెట్టి, డాక్టర్ సీఆర్ శెట్టి, మినయ్ శెట్టి సెవెన్‌హిల్స్ హెల్త్‌కేర్ బోర్డులో డైరెక్టర్లుగా చేరతారు. సెవెన్‌హిల్స్ హెల్త్‌కేర్ సంస్థకు ప్రస్తుతం 300 పడకలు ఉండగా వచ్చే ఆయిదేళ్లలో దీన్ని 1500 పడకలకు పెంచటానికి కూడా డాక్టర్ టీఆర్ శెట్టీస్ అంగీకరించింది. దీనికి తోడు ఇతర నిబంధనలతో కూడిన పరిష్కార ప్రణాళికను అంగీకరిస్తూ ఎన్‌సీఎల్‌టీ- హైదరాబాద్ బెంచ్ జ్యుడీషియల్ సభ్యురాలు కె. అనంత వచ్చ్ నాథ స్వామి ఉత్తర్వులు ఇచ్చారు. సెవెన్‌హిల్స్ హెల్త్‌కేర్‌కు విశాఖపట్నంలో పాటు ముంబయిలో మరో ఆసుపత్రి ఉంది. భారీ ఎత్తున విస్తరణ చేపట్టి, దాంతో పాటు ఇతర అవసరాలకు రూ.700 కోట్లకు పైగా అప్పులు చేసి తిరిగి చెల్లించలేకపోయింది. దీంతో దీనికి అప్పు ఇచ్చిన యాక్సిస్ బ్యాంకు దివాలా పరిష్కార ప్రక్రియ కోరుతూ ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించింది. టీఆర్ శెట్టీస్ న్యూమెడికల్ ముందుకు రావటంతో ఏడాది స్వర కాలం పాటు కొనసాగిన ఈ దివాలా పరిష్కార ప్రక్రియ ముగిసినట్లు అయింది.

ఐవీఆర్‌సీఎల్ లిక్విడేషన్

అనుమతిస్తూ ఎన్‌సీఎల్‌టీ ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: ప్రముఖ నిర్మాణ సంస్థ ఐవీఆర్ సీఎల్ దివాలా పరిష్కార ప్రక్రియ విఫలమైంది. కంపెనీని పునరుద్ధరణకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దివారికి అప్పులను చెల్లించి ఆస్తుల విక్రయించి ఆపుల చెల్లింపు ప్రక్రియ (లిక్విడేషన్) బాట పట్టింది. దివాలా పరిష్కార ప్రక్రియ విఫలం కావడంతో లిక్విడేషన్‌కు అనుమతినిస్తూ శుక్రవారం జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) హైదరాబాద్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. బ్యాంకు రుణాల చెల్లింపులో ఐవీఆర్‌సీఎల్ విఫలం కావడంతో ఎస్‌బీఐ ఎస్‌ఎల్‌టీని ఆశ్రయించి దివాలా ప్రక్రియ చేపట్టడానికి అనుమతించాలని కోరింది. అన్ని అంశాలను పరిశీలించిన ఎన్‌సీఎల్‌టీ గత ఏడాది మార్చి 5న దివాలా ప్రక్రియ ప్రారంభించాలంటూ ఆదేశాలు జారీ చేసింది. దివాలా ప్రక్రియ పరిష్కార నిపుణుడు (ఐఆర్‌పీ)గా కే�ల్‌ కతకు చెందిన సుతాను సిన్హాను నియమించింది. ఐవీఆర్‌సీఎల్‌ ఎల్‌తో ఎస్‌బీఐ పునర్నిర్మాణ ఒప్పందం 2014 జూన్‌లో చేసుకుంది. ఇందులో భాగంగా ఐవీఆర్‌సీఎల్‌కు మొదటి విడత పునర్నిర్మాణ వర్కింగ్ క్యాపిటల్‌గా రూ.125.28 కోట్లు, వడ్డీ నిమిత్తం కాలపరిమితి రుణం రూ.58.61 కోట్లు, ప్రొవిజన్ రుణం రూ.18.71 కోట్లు, క్యాష్ క్రెడిట్ సౌకర్యం కింద రూ.215.75 కోట్లు, బ్యాంకు హామీగా రూ.689.58 కోట్లు, రెండో విడత పునర్నిర్మాణ వర్కింగ్ క్యాపిటల్‌గా రూ.25.78 కోట్లు, లెటర్ ఆఫ్ క్రెడిట్ సౌకర్యం కింద రూ.37.94 కోట్లు ఇలా పలు పద్దుల కింద మొత్తం రూ.1171.65 కోట్ల రుణాన్ని ఎస్‌బీఐ మంజూరు చేసింది. ఇందులో 2014, 2015లలో 6 నెలల కిందట రూ.898.49 కోట్లు మంజూరు చేసింది. 2017 అక్టోబరు 22నాటికి రూ.604.15 కోట్లు బకాయి పడింది. హామీగా తమిళనాడులో ఉన్న ఆస్తులను హామీగా ఇచ్చింది. వీటన్నింటి విలువ కార్పొరేట్, వ్యక్తిగత హామీలు కాకుండా రూ.547.96 కోట్లు ఉంటుందని బ్యాంకు ఎస్‌ఎల్‌బీఐ వివరాలు సమర్పించింది. దీంతోపాటు కంపెనీ కొనుగోలుదారులు రూ.3.15 కోట్ల రుణం చెల్లించకపోవడంతో ఐబీసీ క్యాపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్ కూడా ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించింది. ఐవీఆర్‌సీఎల్ రుణ పరిష్కారానికి పలు కంపెనీలు ప్రణాళికలను సమర్పించినప్పటికీ రుణదాతల కమిటీ అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో గత్యంతరం లేక లిక్విడేషన్‌కు అనుమతించాలని ఎస్‌బీఐ ఎన్‌సీఎల్‌టీని కోరింది. ఈ విజ్ఞప్తిని పరిశీలించిన ట్రైబ్యునల్ లిక్విడేషన్‌కు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆస్తులను విక్రయించగా వచ్చిన సొమ్ముతో రుణదాతలకు వారి రుణ నిష్పత్తిలో లిక్విడేటర్ చెల్లింపులు చేయనున్నారు.

ఆ ఆర్థికవేత్తల వాదన అర్థరహితం

- వృద్ధి పెంచేందుకు సత్వర చర్యలు అవసరం
- భూ, శ్రామిక సంస్కరణలపై దృష్టి పెట్టాలి
- వాణిజ్య యుద్ధ అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ఇంటర్వ్యూ

అరవింద్ వీర్‌మణి,
మాజీ ముఖ్య ఆర్థిక సలహాదారు

భారత వృద్ధి రేటు 6.5-7 శాతానికి నెమ్మదించింది, ప్రభుత్వం జీడీపీ వృద్ధిని 7.5-8 శాతానికి పెంచేందుకు సత్వరమే చర్యలు చేపట్టాలని అంటున్నారు మాజీ ముఖ్య ఆర్థిక సలహాదారు అరవింద్ వీర్‌మణి. IO శాతం జీడీపీ వృద్ధి గురించి ఇప్పుడు చర్చించడం అర్థరహితమని తెలిపారు. జీడీపీ వృద్ధి పెరగడానికి.. ప్రభుత్వం భూ, శ్రామిక సంస్కరణలపై దృష్టి పెట్టాలని సూచించారు. అమెరికా- చైనా వాణిజ్య యుద్ధం వల్ల లభించే అవకాశాలను ఒడిసిపట్టుకోవాలని సూచించారు. ఆర్‌బీఐ కీలక రేట్లను మరింత తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ద్రవ్యోల్బణాన్ని సరిగ్గా అంచనా వేయాలని కోజెన్నిస్ వార్తాసంస్థ కిచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఇంటర్వ్యూ విశేషాలు...

? కొత్త జీడీపీ సిరీస్, జీడీపీ లెక్కింపుదాకికి అమలుచేస్తున్న విధానాన్ని అరవింద్ సుబ్రమణియన్ సహా పలువురు ఆర్థికవేత్తలు విమర్శించారు. ఇది సరైనదేనా

ముందటి నుంచి ఈ విధానంపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. కొన్ని వాదనలు సమంజసంగా ఉన్నాయి. కొన్ని లేవు. ఎంసీఏ-21 డేటాబేస్ నుంచి కొత్త గణాంకాలను తీసుకుని జీడీపీ లెక్కించాలి. ఈ గణాంకాలు ప్రజలకు అందుబాటులో ఉండవు. వీటిని బహిర్గతం చేయాలని నాతో పాటు అందరం అడుగుతున్నాం. డేటాపై స్వతంత్ర పరిశోధన ఎప్పుడూ ఉపయుక్తంగానే ఉంటుంది. కొన్ని సాంకేతిక సమస్యలు ఉన్నాయి. కొన్ని అంశాలకు సంబంధించి జీడీపీ విధానాన్ని ప్రశ్నించడం సరైనదే. అయితే జీడీపీ ఎలా లెక్కిస్తారో తెలియని కొందరు ఎన్‌జీవో ఆర్థికవేత్తల వాదన అర్థరహితంగా ఉంది. వైనా బాటలోనే మనం వెళ్తున్నామని అంటున్నారు. ఇందులో ఏమాత్రం నిజం లేదు. పాత సూచీలు జీడీపీతో ఎందుకు సరిపోలుతాయి? కొత్త విధానం, కొత్త బేస్ అమల్లోకి వచ్చింది. చెత్త వాదనలు చేయడం మంచిది కాదు. కొన్ని సంకేతాల ఆధారంగా జీడీపీ అంచనా వేయడం సరికాదు. వీటి ఆధారంగా ఆర్థిక విధానాలు రూపొందించడం అంటే నాకు షాక్ కలిగించింది.

? నిరుద్యోగం, వృద్ధి అంచనాలకు ప్రభుత్వం ఎలాంటి పరిష్కారం చూపగలదు

గత పదేళ్లలో భారత జీడీపీ వృద్ధి 7-7.5 శాతం మధ్యలో ఉంది. వృద్ధి రేటులో 6.5-7 శాతానికి పడిపోవడం అందోళన కలిగిస్తోంది. దీన్ని మళ్లీ మనం 7.5-8 శాతానికి పెంచాలి. 10 శాతం వృద్ధి రేటు గురించి మాట్లాడుకోవడం అర్థరహితం. పదేళ్ల తర్వాత మనం 9 శాతం వృద్ధి గురించి ఆలోచించాలి. జీఎస్‌టీ, దివాలా స్మృతి వల్ల భారత వృద్ధి 6.5- 7 శాతం శ్రేణికి చేరుచ్చని చాలా మంది అంటున్నారు.ఉద్యోగాలు, ఆదాయం, సంపద్ధిమ కార్యక్రమాలు వృద్ధిని ప్రభావం చూపుతాయి. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం వల్ల వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ప్రభుత్వం వచ్చే ఏడాది దీనిపై దృష్టి పెట్టాలి. వృద్ధికి ఊత మివ్వడానికి, ఉద్యోగాల సృష్టికి రంగాల వారీగా సంస్కరణలు, భూసంస్కరణలు, కార్మిక సంస్కరణలపై దృష్టి పెట్టాలి.

? ఆర్‌బీఐ మిగులు నిధులపై ఒక కమిటీ సమీక్షిస్తోంది. ఆర్‌బీఐ మిగులు నిధులు బదిలీ చేస్తే.. ఏ భధంగా చేయొచ్చు

ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ చేపట్టిన విధానాన్ని అనుసరించాలి. ప్రభుత్వానికి చెల్లింపులు పెంచాలి. ఎమైనా అదనపు నిధులు ఉంటే.. వాటిని ప్రభుత్వ రుణాల రద్దుకు వినియోగించాలి. ప్రభుత్వం ప్రతిసారి పరిష్కరించి ఎదుర్కోవడం మంచిది కాదు. ప్రభుత్వ రుణాలకు అదనపు మిగులు నిధులు వినియోగించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

? మొత్తం ద్రవ్యోల్బణం కాకుండా కీలక ద్రవ్యోల్బణంపై ఆర్‌బీఐ దృష్టి పెట్టాలా

మొత్తం ద్రవ్యోల్బణంలో 50 శాతం ఆహారమే ఉంటుంది. ఆహారం, ఇంధనం కలిపితే 60 శాతం కంటే ఎక్కువవుతుంది. కీలక ద్రవ్యోల్బణాన్ని దృష్టి పెడితే మిగిలిన మొత్తాన్ని వదిలేసినట్లు అవుతుంది. కీలక ద్రవ్యోల్బణంలో ఆహార ద్రవ్యోల్బణం ముఖ్య మని పరిశోధనలు చెబుతున్నాయి. కీలక ద్రవ్యోల్బణం గురించి మాట్లాడితే.. ఇది 2 శాతం వద్ద ఉంటాలా.. లేదా 2-6 శాతం సరిపోతుందా అన్న వాదనలు ఉన్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎటువంటి మార్పులు అనవసరం.

? వాస్తవిక వడ్డీ రేట్లు అధికంగా ఉన్నాయని చాలా మంది ఆర్థికవేత్తలు అంటున్నారు. దీనిపై ప్రముఖంగా

ద్రవ్యోల్బణం నాలుగు శాతంగా ఉన్నప్పుడు.. వాస్తవిక వడ్డీ రేటు 0.5 శాతం కంటే ఎక్కువ ఉండకూడదు. అంటే విధాన రేటు 4-4.5 శాతం మధ్య ఉండాలి. మనం ద్రవ్యోల్బణం విషయంలో సరిగ్గా అంచనా వేయాలి. ఒకవేళ అంచనా తప్పు అయితే.. రేట్లను తగ్గించాలి.

కంపెనీల సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

దిల్లీ: కంపెనీల సవరణ బిల్లు 2019ను లోక్‌సభ శుక్రవారం ఆమోదించింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిబంధనలను కఠినతరం చేయడం, జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)పై కేసుల భారం తగ్గించడం లక్ష్యంగా కంపెనీల చట్టానికి ఈ బిల్లు ద్వారా సవరణలు చేశారు. కార్పొరేట్ గవర్నెన్స్ ప్రమాణాలను మరింత పటిష్ఠం చేసేలా, బాధ్యతాయుతంగా వ్యవహరించేలా బిల్లును రూపొందించినట్లు ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. రూ.100 కోట్ల టర్నోవర్‌పై రూ.5 కోట్లకు పైగా లాభాలు ఆర్జించిన సంస్థలు, అందులో 2 శాతాన్ని సీఎస్ఆర్ కార్యక్రమాలకు నాలుగేళ్లపాటు వెచ్చించకపోతే, ఆ మొత్తాన్ని ప్రత్యేక (ఎస్క్రో) ఖాతా లేదా ప్రధానమంత్రి సహాయనిధిలో డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. 4 లక్షల జీగన కంపెనీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. కార్యకలాపాలు సాగించని, రిజిస్ట్రర్ కార్యాలయం లేని వాటిని జీగగ్గా గుర్తిస్తున్నట్లు మంత్రి వివరించారు. వాణిజ్య వాతావరణాన్ని ఇనుమడింప చేసేందుకు ఈ బిల్లు ఉపకరిస్తుందని అధికారపక్ష సభ్యులు ప్రశంసించారు. అధికారులు రూపొందించిన ఈ బిల్లు సరిగా లేకున్నా, ప్రభుత్వం ఆమోదించడం సరికాదని విపక్షాలు విమర్శించాయి. కంపెనీల చట్ట ప్రకారం వ్యవహరించని కంపెనీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసే అధికారం రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కు ఇవ్వడం మేలు చేయదని పేర్కొన్నాయి.

ఏప్రిల్-జూన్ త్రైమాసిక ఫలితాలు

(రూ.కోట్లలో)

కంపెనీ	నికర లాభం(నష్టం)		మొత్తం ఆదాయం	
	2019-20	2018-19	2019-20	2018-19
టీసీఎస్ నర్సీసెన్	18.80	21.80	1251.20	1021.30
మహీంద్రా ఫ్రైవ్ స్పేస్	12.92	26.70	120.30	175.80
పూర్వాంకర	43.24	26.46	645.55	394.70
జుబిలెంట్ ఫ్రీడ్ ఫైనెన్స్	184.98	200.37	2181.86	2078.65
కేపీఐటీ	31.00	30.90	505.70	501.20
ఏబీబీ ఇండియా	70.00	44.00	1726.00	1666.00

నేటి బోర్డు సమావేశాలు: ఐసీసీఐ బ్యాంక్, ఎస్కార్ట్స్, హావెల్స్, మొయిల్, యునికెమ్ లేబొరేటరీస్, విప్రా లాబ్స్

26న ఫారంగేటు అమ్మకం ధరలు (నెల్)

(రూపాయలు కిలోలలో)

కొబ్బరి గుడ్లు				
హైదరాబాద్	302	నేదాడ	310
విజయరగా(ఒక ఉడు)	3.62	పరంగల్	305
బెంగళూరు	335	విశాఖపట్టం	333
27న తేదీకి...		చెన్నై	355
విజయవాడ	312	చిత్తూరు	348

మార్కెట్ కబుర్లు

- ముంబయిలో 20 లక్షల చదరపు అడుగుల మిక్స్‌డ్‌లో నిర్మిస్తున్న కార్పొరేట్ భవన సముదాయాన్ని రూ.3,000 కోట్లకు విక్రయించేందుకు స్థిరాస్తి పెట్టుబడి సంస్థలతో **ఓంకార్ రియల్టర్స్** చర్చలు జరుపుతోంది.
- గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఉన్న తమ షాపింగ్ యూనిట్‌ఎమ్‌డీఏ తనలె 22-26 తేదీల్లో జరిపిన తనిఖీల్లో లోపాలేమీ నమోదు కాలేదని ఔషధ సంస్థ **కాడిలా హెల్త్‌కేర్** తెలిపింది.
- గోవాలోని సైజెల్ కేంద్రంలో పాటు సాలిడ్ డోసేజెస్ కేంద్రాల్లో యూఎస్‌ఎఫ్‌డీఏ తనిఖీలు నిర్వహించిన అనంతరం ఎస్టాబ్లిష్‌మెంట్ తనిఖీ నివేదిక (ఈఐఆర్) అందుకున్నట్లు **ఇండోకో రెమెడీస్** ప్రకటించింది.
- **కేశోరామ్ ఇండస్ట్రీస్**కు ఉన్న రూ.3,000 కోట్ల రుణాలు, సంస్థ విభజనానంతరం సిమెంట్, టైర్ వ్యాపారాలు బదిలీ అవుతాయని సీఎఫ్ఓ తెలిపారు. సిమెంటు సంస్థకు రూ.2,000 కోట్లు, టైర్ వ్యాపారానికి రూ.1,000 కోట్ల రుణం ఉంటుంది.

ఈనాడు బిజినెస్

అప్పుల్లో కూరుకుపోతాం

తేదీ	: జులై 5
రోజు	: బడ్జెట్ రోజు
వేదిక	: పార్లమెంటు
ప్రతిపాదన	: విదేశీ కరెన్సీలో ప్రభుత్వ బాండ్లను జారీ చేయడం
ప్రతిపాదించింది	: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
అనుకూల వర్గాలు	: ఆర్థిక శాఖ
వ్యతిరేకిస్తున్న వారు:	ఆర్థిక నిపుణులు, ఆర్‌బీఐ, పీఎంఓ.
కొసమెరుపు	: గార్గ్ బదిలీకి లంకె



10%

2019-20లో విదేశీ బాండ్ల జారీ ద్వారా ప్రభుత్వం రూ.70,000 కోట్లను సమీకరించాలని భావించింది. ఇది మొత్తం స్థూల రుణ మార్కెట్లో 10 శాతానికి సమానం.

బదిలీకి ఇదే కారణమా?

బాండ్ల ప్రతిపాదన వెనక ఆలోచన సుభాష్ చంద్ర గార్గ్‌దే. అయితే ఈ ప్రతిపాదన విషయంలో ప్రధాన మంత్రి కార్యాలయం(పీఎంఓ) 'సంతోషంగా లేదని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ వార్తా ఏజెన్సీ ఏఎన్ఐస్ పేర్కొంది. డాలర్లలో బాండ్లను జారీ చేయడం వల్ల కలిగే ప్రభావాలపై గార్గ్ పూర్తి సమాచారం పీఎంఓకు ఇవ్వలేదని ఆ వర్గాలు అంటున్నాయి. అందుకే ఆర్థిక శాఖ కార్యదర్శిగా ఉన్న ఆయనను విద్యుత్ శాఖకు బదిలీ చేశారన్న వాదనలు వినపస్తున్నాయి. బదిలీ ప్రకటన వెలువడ్డ గంటల వ్యవధిలోనే గార్గ్ స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.

ఈయన ఏమన్నారంటే..

ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా తాను ఉన్నపుడు ప్రభుత్వం ఎవరూ విదేశీ బాండ్ల ఆలోచనను వ్యతిరేకించలేదని గార్గ్ పేర్కొన్నారు. మరో పక్క, స్వచ్ఛంద పదవీ విమరణ(వీఆర్ఎస్)కు బాండ్లకు మధ్య లంకె ఉందన్న ఊహలను ఆయన ఖండించారు. తన వీఆర్ఎస్ నిర్ణయాన్ని ప్రధాన మంత్రి కార్యాలయాని(పీఎంఓ)కి జులై 18నే పేర్కొన్నట్లు తెలిపారు. అయితే.. బుధవారం రాత్రి(జులై 24) విద్యుత్ శాఖకు బదిలీ చేసిన అనంతరం అంటే తర్వాతి రోజునే ఆయన వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోవడం గమనార్హం.

'దేశీయ వనరుల లభ్యతపై ఒత్తిడిని తగ్గించడమే బాండ్ల జారీ ఉద్దేశం. ముఖ్యంగా ప్రైవేటు రంగానికి ఇది సానుకూలతలను తీసుకొస్తుంది. గొప్ప ప్రయోజనాలు కలుగుతాయి. నష్టభయాలు తక్కువ. నేను ఆర్థిక శాఖలో ఉన్నంత కాలం.. ప్రభుత్వంలో ఎవరూ దానిని ప్రస్తావన లేదని విద్యుత్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం శుక్రవారం దిల్లీలో విలేకర్లతో ఆయన పేర్కొన్నారు. ఆగ్మెంటు 31 వరకు(వీఆర్ఎస్ కోసం మూడు నెలల నోటీసు ఇచ్చిన నేపథ్యంలో) విద్యుత్ కార్యదర్శిగా ఆయన పనిచేస్తారు.

ఆర్‌బీఐ దగ్గరనున్న నిధులను ప్రభుత్వానికి బదిలీ చేసే అంశంపై బిమల్ జలాన్ ఆధ్వర్యంలోని కమిటీ రూపొందించిన నివేదికపై సంతకం చేయడానికి జులై 17న గార్గ్ నిరాకరించారు. ఆ విషయంపై మాట్లాడుతూ 'నివేదికకు తుదిరూపునివ్వలేదు. కమిటీ ఇంకా చర్చిస్తూనే ఉందని నాకు చెప్పారు. ఇంకా తుది నిర్ణయానికి కమిటీ రాలేదని వివరించారు. ఇక విద్యుత్ కార్యదర్శి హోదాపై మాట్లాడుతూ 'ఒకటి తక్కువ.. మరొకటి ఎక్కువ అని ఉండదు. అయినా విద్యుత్ శాఖ అనేది పెద్ద సవాలేనని అన్నారు.

ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి డబ్బులు కావాలి. ఆదాయం తగ్గినపుడు అప్పులు చేయడం పరిపాటే. అందుకు స్థూల రుణ పథకం అంటూ ఒకటి ఉంది. అందులో భాగంగానే ప్రభుత్వం విదేశీ కరెన్సీలో బయటి దేశాలకు బాండ్లను జారీ చేయడం ద్వారా నిధులు సమీకరించాలని ఆర్థిక శాఖ భావించింది. అనుకున్నదే తడవుగా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆ అంశాన్ని ప్రతిపాదించారు కూడా. భారత విదేశీ రుణానికి, జీడీపీకి మధ్య నిష్పత్తి ప్రపంచంలోనే అతి తక్కువగా 5 శాతంగా ఉందని కూడా ఆ రోజున పేర్కొన్నారు. అయితే ఈ ప్రతిపాదన కాస్తా తీవ్ర చర్చకు దారి తీసింది. ఆర్థిక శాఖ ఓ వైపు. ఆర్థిక నిపుణులు, ఆర్‌బీఐ, పీఎంఓ.. మరో వైపు నిలిచారు. ఈ అంశానికి.. ఆర్థిక కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ బదిలీ లంకె ఉందని కొంత మంది చెబుతున్నారు.

సానుకూల వర్గాల వాదన ఇదీ..

ఈ బాండ్ల జారీకి మద్దతు పలికే వారు.. ఈ ప్రతిపాదనను అత్యంత ధైర్యంగా చేసిన అడుగుగా అభివర్ణిస్తున్నారు.

- విదేశీ కరెన్సీల్లో విదేశాల్లో ప్రభుత్వ బాండ్లను జారీ చేయడం వల్ల దేశీయ మార్కెట్‌పై ఆధారపడటం బాగా తగ్గుతుందన్నది వారి వాదన. అదే సమయంలో ప్రైవేటు రంగానికి పెట్టుబడులను సమీకరించడానికి అవకాశం కలుగుతుందని వారు చెబుతున్నారు.
- అసలు భారత్ అంతర్జాతీయ సార్వభౌమ బాండ్ల మార్కెట్లో అడుగుపెట్టాలంటే ఇదే అత్యుత్తమ సమయని ఆర్థిక శాఖలో ఒక వర్గం భావిస్తోంది.
- ద్రవ్యలోటును పూడ్చుకోవాలంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రూ.7.1 లక్షల కోట్లను మార్కెట్ నుంచి ప్రభుత్వం సమీకరించాల్సి ఉంది. ఇందులో 10 శాతం విదేశీ మార్కెట్ల నుంచి తెస్తే.. రూ.70,000 కోట్ల వరకు ప్రైవేటు రంగానికి విడిచిపెట్టినట్లు అవుతుంది. అంటే దేశీయ మార్కెట్లో నగదు సరఫరా పెరుగుతుంది. గత కొన్నేళ్లుగా వివిధ కారణాల వల్ల పెట్టుబడులకు దూరంగా ఉన్న ప్రైవేటు రంగానికి పెట్టుబడులు పెరుగుతాయి.
- ఇక విదేశాల్లో వడ్డీ రేట్లు తక్కువగా ఉంటాయి కాబట్టి నిధులను చౌకగా సమీకరించవచ్చు.
- దీర్ఘకాలంలోనూ ఇది మంచినే చేస్తుంది. భారత ప్రభుత్వ బాండ్లను అంతర్జాతీయ జెడ్ 'సూచీల్లో చేర్చడానికి ఇది దోహదం చేస్తుంది. అంతర్జాతీయ జెడ్ మార్కెట్లో భారత ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉన్న సంగతి తెలిసిందే.
- తాజా ప్రతిపాదన వల్ల భారత్‌లోకి అధిక విదేశీ నిధులు వస్తాయి.

వ్యతిరేక వర్గ అభిప్రాయం ఏంటంటే..

ఆర్‌బీఐ: బడ్జెట్‌లో చేసిన ఆ బాండ్ల ప్రతిపాదనను ఆర్‌బీఐ తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. ఆ మేరకు ఆర్థిక శాఖకు లేఖ కూడా రాసినట్లు ఇద్దరు విశ్వసనీయ వ్యక్తులు తెలిపారు. బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి ముందే ఇలా విదేశాల్లో సార్వభౌమ బాండ్లను జారీ చేయడం మంచి ఆలోచన కాదని.. విరమించుకోవాలని ఆర్‌బీఐ కోరినట్లు అందులో ఒక వర్గం తెలిపారు. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఆ విషయాలను బయటకు చెప్పకపోయినా.. బాండ్ల విషయంపై ప్రభుత్వంతో తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు స్పష్టం చేశారు.

గతంలోనూ: భారత ప్రభుత్వం విదేశీ సార్వభౌమ బాండ్లను ఎవరూ జారీ చేయలేదు. 2013లో భారత రూపాయి భారీగా క్షీణించినపుడు ఆ ఆలోచనను గట్టిగానే పరిశీలించారు. అపుడు కూడా ఆర్‌బీఐ తీవ్రంగానే వ్యతిరేకించింది. అలాంటి అరుగు బలంగా ఉన్నపుడు వేయాలి కానీ.. బలహీనంగా ఉన్నపుడు కాదని సద్దిచెప్పింది.

ప్రధాన మంత్రి కార్యాలయం: మరో పక్క, ప్రధాన మంత్రి కార్యాలయం(పీఎంఓ) కూడా ఈ బాండ్ల జారీకి సానుకూలంగా లేదు. రూపాయల్లో విదేశాలకు బాండ్లను జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించిందని కూడా. విదేశీ బాండ్లను రూపాయల్లో జారీ చేయడం ద్వారా మదుపర్లకు నష్టభయం తక్కువగా ఉంటుందన్నది పీఎంఓ అభిప్రాయంగా ఉంది.

రఘురామ్ రాజన్: ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్‌తో పాటు పలువురు ఆర్థిక వేత్తలు కూడా విదేశాల్లో సార్వభౌమ బాండ్ల జారీకి వ్యతిరేకత తెలిపారు. ప్రభుత్వం రూపాయిని అంతర్జాతీయీకరణ చేయాలని భావిస్తే.. రూపాయిలో ఉన్న ఆస్తులను మరింత ఆకర్షణీయంగా మార్చాల్సి ఉంటుందని రాజన్ ఇటీవలే అభిప్రాయపడ్డారు.

నెంబర్ 1 జియో

- మొబైల్ కనెక్షన్లలో అగ్రస్థానం
- రెండోస్థానానికి వొడాఫోన్ ఐడియా
- జూన్ గణాంకాల ప్రకారం

రిలయన్స్ జియో.. అత్యధిక వేగం 4జీ సేవలతో టెలికాం రంగంలోకి అడుగుపెట్టిన ఈ సంస్థ, అంతే వేగంతో మొబైల్ కనెక్షన్ల పరంగా దేశంలో అగ్రస్థానాన్ని మూడేళ్లలోపే అధిరోహించింది. జూన్‌లో 33. 13 కోట్ల మొబైల్ కనెక్షన్లతో జియో ఈ ఘనత సాధించింది.

దిల్లీ: వాణిజ్య సేవలను ఆరంభించి (2016 సెప్టెంబరు) మూడేళ్ల మాత్రమే పూర్తికాకముందే, దేశంలోనే అతిపెద్ద టెలికాం సంస్థగా రిలయన్స్ జియో అవతరించింది. ఈ ఏడాది జూన్‌లో జియో కనెక్షన్ల 33.13 కోట్లు కాగా, వొడాఫోన్ ఐడియా కనెక్షన్ల 32 కోట్లు మాత్రమే కావడం గమనార్హం. ఆయా సంస్థల ఆర్థిక ఫలితాల్లోనే ఈ గణాంకాలు నమోదయ్యాయి. మార్చి త్రైమాసికంలో 33.41 కోట్ల కనెక్షన్లు వొడాఫోన్ ఐడియాకు ఉండగా, జూన్ త్రైమాసికం చివరకు కనెక్షన్లు 32.0 కోట్లకు పరిమితమైనట్లు ఆ సంస్థ వెల్లడించింది. ప్రతినెలా కనీస రీచార్జి చేసుకుంటేనే, ఇన్‌కమింగ్ సేవలు లభిస్తాయనే షరతు విధించడం వల్లే కనెక్షన్ల తగ్గాయని వొడాఫోన్ ఐడియా పేర్కొంది. వాస్తవానికి వొడాఫోన్ ఇండియా, ఐడియా సెల్యులార్ సంస్థల విలీనంతో ఏర్పాటైన వొడాఫోన్ ఐడియాకు 40 కోట్లకు పైగా కనెక్షన్లతో దేశంలోనే అతిపెద్ద టెలికాం సంస్థగా అవతరించిన, ఆ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోయింది. ప్రతినెలా చందాదారుల కోల్పోతూ రావడం వల్లే, ప్రస్తుతం రెండోస్థానానికి పరిమితమైంది.

ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో గత మే నెలలోనే భారతీ ఎయిర్‌టెల్‌ను అధిగమించి, రెండో అతిపెద్ద టెలికాం సంస్థగా అవతరించింది. మే నెలలో 32.29 కోట్ల కనెక్షన్లతో 27.80 మార్కెట్ వాటాను సంస్థ సాధించిందని టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఆ నెలలో ఎయిర్‌టెల్ కనెక్షన్లు 32.04 కోట్లు కాగా, 27.6 శాతం మార్కెట్ వాటా కలిగి ఉంది.

నిస్సాన్ చెన్నై ప్లాంటులో 1700 ఉద్యోగాల కోత!

దిల్లీ: జపాన్ వాహన దిగ్గజం నిస్సాన్ సంస్థ, భారత్‌లో 1700 ఉద్యోగాలను రద్దు చేయాలని నిర్ణయించింది. 2019-20 నుంచి 2021-22లోపు అంతర్జాతీయంగా మొత్తం 6,100 ఉద్యోగాలు రద్దు చేయాలన్నది సంస్థ ప్రణాళిక. ఇందులో భాగంగానే భారత్‌లో తొలగింపులూ ఉంటాయి. తయారీరంగ కార్యకలాపాల్లోనే ఈ ప్రక్రియ ఉంటుందని సమాచారం. 2018-19లోనే ప్రపంచవ్యాప్తంగా 8 ప్రాంతాల్లో 6,400 ఉద్యోగాలు రద్దు చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. భారత్‌లో 1700 ఉద్యోగాల తొలగింపు ప్రభావం చెన్నైలోని రెనో-నిస్సాన్ ప్లాంటుపై ఉంటుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. దీనిపై వివరణ ఇవ్వండుకు నిస్సాన్ ఇండియా నిరాకరించింది.

ప్రైవేటు చేతికి మరో 25 విమానాశ్రయాలు

దిల్లీ: దేశంలో మరో 20-25 విమానాశ్రయాలను ప్రైవేటీకరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ గురుప్రసాద్ మహాపాత్ర శుక్రవారం ఇక్కడ వెల్లడించారు. గత ఏడాది నిర్వహణ మేరకు 6 విమానాశ్రయాల ప్రైవేటీకరణ జరగ్గా, తమపరి దశలో ఏడాదికి 15 లక్షల మందికి పైగా రాకపోకలు సాగించే 20-25 పెద్ద విమానాశ్రయాలను ప్రైవేటీకరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు గురుప్రసాద్ వెల్లడించారు. ఏయే విమానాశ్రయాలు ఈ జాబితాలోకి వస్తాయో ఏఏఐ త్వరలో నిర్ణయించి, పౌర విమానయాన శాఖకు సిపారసు చేస్తుందని తెలిపారు. తొలిదశ విజయవంతమైనందున, ఈసారి విదేశీ విమానాశ్రయాల సంస్థలు కూడా వీటిపై దాఖలు చేస్తాయనే అంచనాను వ్యక్తం చేశారు. దబ్లిన్, మునిచ్ వంటి విమానాశ్రయాల సంస్థలకు మన దేశ విమానాశ్రయాలపై ఆసక్తి ఉందని, ఈసారి అవికూడా పాల్గొంటాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

మళ్లీ లాభాల్లోకి పీఎన్‌బీ

తగ్గిన మొండి బకాయిలు

దిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంక్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) మళ్లీ లాభాల్లోకి వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో స్టాండలోన్ ప్రాతిపదికన రూ. 1,018.63 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో బ్యాంక్ రూ.940 కోట్ల నికర నష్టాన్ని చవిచూసింది. మొండి బకాయిలపై కేటాయింపులు తగ్గడం కలిసొచ్చిందని బ్యాంక్ తెలిపింది. సీఏవో సునీల్ మెహతా పేర్కొన్నారు. దేశీయ డిపాజిట్లు రూ.4.86 లక్షల కోట్ల నుంచి రూ.6.49 లక్షల కోట్లకు చేరాయి. కాసా డిపాజిట్లు 42.84 శాతం వృద్ధితో రూ.2.78 లక్షల కోట్లకు పెరిగాయి.

ఆస్తుల నాణ్యత ఇలా: సమీక్షిస్తున్న త్రైమాసికంలో ఆస్తుల నాణ్యత పైతం మెరుగుపడింది. మొత్తం అడ్వాన్సుల్లో.. స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) 18.26 శాతం నుంచి 16.49 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పీఏలు పైతం 10.58 శాతం నుంచి 7.17 శాతానికి చేరాయి. విలువ పరంగా చూస్తే.. స్థూల ఎన్‌పీఏలు రూ.82,888.79 కోట్ల నుంచి రూ.77,267.29 కోట్లకు, నికర ఎన్‌పీఏలు రూ. 43,872.47 కోట్ల నుంచి రూ.30,179.66 కోట్లకు చేరాయి. మొండి బకాయిలపై కేటాయింపులు పైతం రూ.4,981.99 కోట్ల నుంచి రూ.2,147.13 కోట్లకు తగ్గాయి. ప్రొవిజన్ కవరేజ్ నిష్పత్తి 61.80 శాతం నుంచి 74.63 శాతానికి మెరుగుపడింది.

డీఐఎఫ్‌ఈలో పీఎన్‌బీ షేరు 2.95% లాభంతో రూ.68 వద్ద ముగింపు.

వొడాఫోన్ ఐడియా నష్టం రూ.4,874 కోట్లు

దిల్లీ: వొడాఫోన్ ఐడియా ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.4,873.90 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. 2018-19 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో రూ. 4,881.90 కోట్ల నికర నష్టాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. వొడాఫోన్ గ్రూపు, ఐడియా సెల్యులార్‌లు 2018 ఆగస్టు 31న విలీనమయ్యాయి. అందువల్ల త్రైతం ఆర్థిక సంవత్సరం జూన్ ఫలితాలతో వీటిని పోల్చి చూడలేమని కంపెనీ పేర్కొంది. వొడాఫోన్ ఐడియా ఆదాయం జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ. 11,269.9 కోట్లు కాగా, త్రైతం ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో రూ.11,775 కోట్లుగా నమోదైంది. '2020-21 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం నుంచి కంపెనీ గాడిలో పడుతుంది. ప్రస్తుతం మేము అనుసరిస్తున్న వ్యూహాలు ఇంకా ఫలితాలను ఇవ్వలేదు. మా భాగాదారులకు మెరుగైన సేవలు అందించే విషయంలో మెరుగు పడ్డాం. మా నెట్‌వర్క్‌లను ఏకీకృతం చేసే ప్రక్రియ కొనసాగుతోంది'అని వొడాఫోన్ ఐడియా సీఈఓ బాలేశ్ శర్మ వెల్లడించారు. 'సమీక్ష త్రైమాసికంలో రూ.2,840 కోట్ల మూలధన వ్యయం చేశాం. 2019 జూన్ 30 నాటికి స్థూల రుణం రూ.12,044 కోట్లు ఉంద'ని కంపెనీ ఎక్జిక్యూంజీ లకు సమాచారమిచ్చింది. చందాదారులు 33.41 కోట్ల నుంచి 32 కోట్లకు తగ్గారు.

డీఐఎఫ్‌ఈలో షేరు 4.84 శాతం నష్టంతో రూ.9.25 వద్ద ముగిసింది.

ఆ డబ్బులన్నీ ఎటు వెళ్తున్నాయ్!

ఓ పంట వేద్దామనుకున్నపుడు.. దిగుబడి వస్తుందా లేదా అని ఆలోచిస్తాడు రైతు.

అలాగే పెట్టుబడి పెట్టేటపుడు ప్రతిఫలాలు అందుతాయా లేదా అని యోచిస్తాడు మదుపరి. మరి ముఖ్యంగా భద్రమైనవా కావా అని చూస్తాడు.

ఇందుకు మ్యూచువల్ ఫండ్ సంస్థలూ మినహాయింపేమీ కాదు. ఇటీవలి కాలంలో బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ(ఎన్‌బీఎఫ్‌సీలు సంక్షోభంలో చిక్కుకుపోవడం.. కొన్ని కంపెనీల వాణిజ్య పత్రాలకు రేటింగ్ తగ్గడంతో.. అటు వైపు ఫండ్‌లు వెళ్లడం తగించేశాయి. మరి ఆ నిధులను ఎక్కడకు మళ్లిస్తున్నాయి..?

ఎన్‌బీఎఫ్‌సీలు ద్రవ్య సంక్షోభంలో చిక్కుకున్నాయి. వాటి ద్రవ్య లభ్యత, ఆస్తుల నాణ్యతపై ఆందోళనలున్నాయి. పీటీవల ప్రైవేటు కంపెనీల రుణ పత్రాల రేటింగ్‌లపైనా ప్రభావం పడింది. దీంతో మ్యూచువల్ ఫండ్‌లు ఆయా పత్రాల్లో పెట్టే పెట్టుబడులను తగ్గించాయి.

ఎక్కడికి మళ్లించారు..

గతేడాది ఆగస్టు 30న వాణిజ్య పత్రాల్లో మ్యూచువల్ ఫండ్‌ల పెట్టుబడులు రూ.4.91 లక్షల కోట్లు ఉండగా.. జూన్ 30 నాటికల్లా అవి రూ.3.67 లక్షల కోట్లకు తగ్గాయి. అదే సమయంలో ప్రైవేటు కంపెనీలు జారీ చేసే బాండ్లలోనూ వీరి పెట్టుబడులు రూ.4.43 లక్షల కోట్ల నుంచి రూ.4.08 లక్షల కోట్లకు పరిమితం అయ్యాయి. మరి ఇలా తగ్గించిన పెట్టుబడులను ఎక్కడికి తీసుకెళ్లారో తెలుసా. నష్టభయం తక్కువ ఉండే.. ప్రభుత్వ సెక్యూరిటీలు, ప్రభుత్వ రంగ సంస్థలు జారీ చేసే రుణ పత్రాలు, ట్రెజరీ బిల్లులు, ధర్డ్ పార్టీ రెపో, డీపజిట్ సర్టిఫికెట్ల వంటి వాటిలో పెట్టారు. అందుకు నిదర్శనం డిపాజిట్ సర్టిఫికెట్లు, ట్రెజరీ బిల్లులలో ఫండ్ సంస్థల పెట్టుబడులు రూ.1.69 లక్షల కోట్ల(ఆగస్టు) నుంచి రూ.2.41 లక్షల కోట్ల(జూన్)కు పెరిగాయి. ఇక ప్రభుత్వ రంగ సంస్థలు జారీ చేసే బాండ్లలో పీరి పెట్టుబడులు రూ.1.34 లక్షల కోట్ల నుంచి రూ.1.66 లక్షల కోట్లకు చేరాయి.

మలి భాగంలో ఇబ్బందులు..

గత ఆర్థిక సంవత్సరం రెండో భాగంలో స్థిరాదాయ మార్కెట్ బాగా ఒత్తిడికి లోనైంది. ఏఎల్ అండ్ ఎఫ్ఎస్ ఎగ వేతలు.. వాటి వల్ల ఇతర బ్యాంకింగేతర సంస్థలపైనా ప్రభావం పడడం అందుకు కారణం. దీంతో డెట్ ఆధారిత పథకాల నుంచి ఆగస్టు-జూన్‌లో ఏకంగా రూ.94,521 కోట్ల వరకు బయటకు వెళ్లాయి. అందులో లిక్విడ్ పథకాల నుంచే రూ. 2,220 కోట్ల వరకు నిష్క్రమించాయి. దేవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చెందిన వాణిజ్య పత్రాలు(సీపీ)ను డీఎస్‌పీ మ్యూచువల్ ఫండ్ విక్రయించడంతోనే అంతోనే అంతర్గతంగా మొదలయ్యాయన్న సంగతి తెలిసిందే. అందుకే ఆగస్టులో సీపీల్లో ఫండ్‌ల పెట్టుబడులు రూ.4.91 లక్షల కోట్లు ఉన్నా.. డిసెంబరు నాటికి అవి రూ.3.84 లక్షల కోట్లకు తగ్గాయి. అదే సమయంలో ప్రైవేటు కంపెనీల కార్పొరేట్ బాండ్లలో ఫండ్‌ల పెట్టుబడులు రూ.4.43 లక్షల కోట్ల(ఆగస్టు) నుంచి రూ.4.51 లక్షల కోట్ల(డిసెంబరు)కు పెరిగాయి.

ఫిబ్రవరి తర్వాతే మార్పులు..

23 స్థిరాదాయ పథకాల నుంచి ఫండ్ సంస్థలు నవంబరులో రూ. 6609 కోట్లను వెనక్కి తీసుకోగా.. డిసెంబరులో 35 పథకాల నుంచి మరో రూ.4129 కోట్లను ఉపసంహరించుకున్నాయి. సాధారణంగా ఫండ్ సంస్థలు జనవరిలో మార్కెట్లోకి వెలుకుబాటయి. ఆ సంవత్సరాయం వల్ల కార్పొరేట్ బాండ్లలో పెట్టుబడులు రూ.4.54 లక్షల కోట్ల; సీపీల్లో పెట్టుబడులు రూ.4.2 లక్షల కోట్లకు చేరుకున్నాయి. జనవరిలో లిక్విడ్ పథకాల్లోకి రూ.58637 కోట్ల నికర పెట్టుబడులు పెట్టాయి. డిసెంబరులో ఇవి రూ.1.49 లక్షల కోట్లను వెనక్కి తీసుకున్నాయి. అయితే ఫిబ్రవరి తర్వాత పరిస్థితులు మారాయి. చాలా వరకు రేటింగ్ ఏజెన్సీలు డీహెచ్‌ఎఫ్‌ఎల్ రుణ పత్రాల రేటింగ్‌ను బాగా తగ్గించాయి. దీంతో పలు గృహ రుణ కంపెనీలు సీపీలు, బాండ్లలో ఎంచడగ్గరితీరోనే ప్రైమ్యూల్ చేశాయి. రిలయన్స్ క్యాపిటల, ఇతర అనుబంధ సంస్థల వంటి వాటిపై రేటింగ్ తగ్గడంతో ఆయా కంపెనీలు జారీ చేసే సీపీలు, కార్పొరేట్ బాండ్ల పరిమాణం కూడా బాగా తగ్గింది. దీంతో వీటికి నిధుల లభ్యత తగ్గింది. ఈ ప్రభావం వల్ల కార్పొరేట్ రుణ పత్రాలు, సీపీల్లో పండ్‌ల పెట్టుబడులు ఫిబ్రవరి, మార్చిలో 3-4% వరకు తగ్గాయి. మరో పక్క, ప్రభుత్వ రంగ సంస్థల పత్రాల్లో మాత్రం మార్చిలో పెట్టుబడులు 12% (రూ.1.56 లక్షల కోట్ల మేర) పెరిగాయి.

- ఎన్‌బీఎఫ్‌సీ సంక్షోభంతో మారిన ఆలోచనలు
- ప్రైవేటు పత్రాల నుంచి పెట్టుబడుల వెనక్కి
- భద్రమైన ప్రభుత్వ బాండ్ల వైపే మొగ్గు

ఏప్రిల్-జూన్‌లో మరింత అధ్వానం..

ఎస్సెల్ గ్రూప్ బాండ్లలో ఉన్న పెట్టుబడుల కారణంగా కొన్ని ఫండ్ సంస్థలు స్థిరాదాయ పథకాల గడువు తీరినా వెళ్లింపులు చేయడంలో ఇబ్బందులు పడ్డాయి. దీంతో కార్పొరేట్ బాండ్లలో పెట్టుబడులపై దెబ్బ పడింది. ప్రైవేటు కంపెనీల బాండ్లలో ఫండ్‌ల పెట్టుబడులు ఏప్రిల్‌లో రూ.4.2 లక్షల కోట్లకు తగ్గాయి. మార్చిలో ఇవి రూ.4.35 లక్షల కోట్లుగా ఉన్నాయి.

మొత్తం మీద చూస్తే.. ఎన్‌బీఎఫ్‌సీల సీపీల్లో ఫండ్‌ల పెట్టుబడులు ఆగస్టులో రూ.1.44 లక్షల కోట్లుగా ఉండగా.. జూన్ కల్లా అవి రూ.1.02 లక్షల కోట్లకు పరిమితం అయ్యాయి. అదే సమయంలో బ్యాంకింగేతర సంస్థలకు చెందిన బాండ్లలో వాటి పెట్టుబడులు రూ.1.04 లక్షల కోట్ల నుంచి రూ.లక్ష కోట్లకు తగ్గాయి. ప్రైవేటు కంపెనీలతో పోలిస్తే ప్రభుత్వ పత్రాల ద్వారా ప్రతిఫలాలు తక్కువగా వస్తున్నా.. భద్రమైనవి కావడంతో ప్రభుత్వ పత్రాల వైపే ఫండ్‌లు మొగ్గుచూపుతున్నాయి. ఎందుకంటే మదుపర్లకు చెందిన డబ్బును రిస్క్‌లో పెట్టడం ఫండ్ సంస్థలకు ఇష్టం లేదు.

నిజంగా చెడిందా?

ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ప్రస్థానం సెమీస్ దగ్గరే ఆగిపోయింది. అయితే ఆ మ్యాచ్ ముగిసిన వారానికి కానీ.. జట్టు సభ్యులు స్వదేశానికి రాలేదు. కానీ వైస్‌కెప్టెన్ రోహిత్ శర్మ మాత్రం మ్యాచ్ ముగిసిన రెండు రోజులకే ముంబయిలో వాలిపోయాడు. అంత అత్యవసరంగా రోహిత్ సొంత ఖర్చులతో ఒక్కడే స్వదేశానికి వచ్చేయడానికి కారణమేంటో అర్థం కాలేదు! కెప్టెన్ విరాట్ కోహ్లితో రోహిత్‌కు విభేదాలన్న చర్చ మొదలైంది అప్పుడే. రోజు రోజుకూ ఈ చర్చ విస్తృతమై.. ఇప్పుడు పతాక స్థాయికి చేరుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లి, అనుష్కలను ఉన్నట్టుండి రోహిత్ అన్‌ఫాలో కావడం కెప్టెన్, వైస్‌కెప్టెన్‌ల మధ్య సంబంధాలపై సందేహాల్ని మరింత పెంచుతోంది? ఇంతకీ వీళ్లిద్దరి మధ్య వివాదానికి కారణమేంటి? భారత జట్టులో అసలేం జరుగుతోంది?

ప్రపంచకప్ సందర్భంగానే కోహ్లిని ఇన్‌స్టాగ్రామ్‌లో అన్‌ఫాలో అయ్యాడు రోహిత్. ఆ సంగతి అప్పటివరకూ గుర్తించలేదసలు. సెమీస్‌లో భారత్ దిగ్భ్రాంతికర ఓటమి అనంతరం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అప్పుడు కోహ్లి సతీమణి అనుష్కను కూడా రోహిత్ అనుసరించడం మానేయడంతో ఇద్దరి మధ్య విభేదాలు లీవ్ర స్థాయికి చేరాయన్న సందేహాలు పెరుగుతున్నాయి. ప్రపంచకప్ సందర్భంగా జట్టు ఎంపిక, కూర్పు విషయంలో కోచ్ రవిశాస్త్రితో కలిసి కోహ్లి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం, వైస్‌కెప్టెన్ అయినా తనను అసలు పరిగణనలోకే తీసుకోకపోవడం.. వారి నిర్ణయాలు జట్టుకు చేటు చేయడంపై రోహిత్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లుగా కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ప్రపంచకప్‌లో ఏకంగా అయిదు శతకాలు బాది బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు రోహిత్. తాను అంత కష్టపడి జట్టును ముందుకు తీసుకెళ్తుంటే.. కోహ్లి, శాస్త్రి నిర్ణయాలు జట్టును దెబ్బ తీశాయని, వారి వల్లే టీమ్‌ఇండియా సెమీస్‌లో నిష్క్రమించిందనే అభిప్రాయం రోహిత్‌లో బలంగా ఉందని, సగం జట్టు సభ్యులు మద్దతు కూడా అతడికే ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా అంబటి రాయుడిని పక్కన పెట్టడం, అతడి బదులు విజయ్ శంకర్‌ను జట్టులోకి ఎంపిక చేయడం పట్ల రోహిత్ ముందు నుంచి వ్యతిరేకతతో ఉన్నాడట. కేదార్ జాధవ్‌ను నాలుగో స్థానంలో ఆడించడం కోసమే.. ఒక్కటైరు మ్యాచ్‌ల ముందు ధోనిని ఓపెనింగ్‌కు పంపడం వంటి నిర్ణయాలు తీసుకోవడం.. ఇలా రోహిత్‌కు రుచించలేదని సమాచారం. షమి, బుమ్రా లాంటి వాళ్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం.. తుది జట్టు ఎంపికలో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం రోహిత్‌ను ఆగ్రహం తెప్పించిందట!

ధోని ఎందులోనూ: అన్నింటికీ మించి సెమీఫైనల్లో వరుసగా వికెట్లు పడుతున్నవేళ ధోనీని ముందు పంపకుండా ఏకో స్థానంలో దించడంపై రోహిత్ బహిరంగంగానే తన అసంతృప్తిని ప్రకటించినట్లుగా జట్టు వర్గాలు చెబుతున్నాయి. ధోనీని కింది వరుసలో పంపడంపై రోహిత్ ముందు నుంచి వ్యతిరేకతతోనే ఉన్నాడు. తాను అయితే మహి నాలుగో స్థానంలో ఆడాలని కోరుకుంటానని గతంలో రోహిత్ ఒకసారి స్పష్టంగా చెప్పాడు. మిగతా పరిస్థితుల్లో ఎలా ఉన్నప్పటికీ సెమీఫైనల్ మాత్రం ధోనీని ఏమలో పంపడాన్ని గంగూలీ సహా చాలామంది తప్పుబట్టారు. కోహ్లి దీన్ని జట్టు నిర్ణయంగా చెప్పాడు కానీ.. రోహిత్, మరికొందరు ఈ విషయంలో సానుకూలంగా లేరన్నది స్పష్టంగా తెలుస్తోంది. సెలక్షన్, కూర్పుపై జట్టు రెండు వర్గాలుగా విడిపోయిందని.. తన అభిప్రాయంతో కొందరు ఆటగాళ్లు పూర్తిగా ఏకీభవించడంతో రోహిత్ విరాట్ పట్ల వ్యతిరేకతను దాచుకోవట్లేదని ప్రచారం జరుగుతోంది. మామూలుగా విజయాల్లో ఉంటే ఇలాంటి వ్యవహారాలు బయటికి రావు. ఏదైనా విభేదాలున్నా సద్దుమణిగిపోతాయి. ప్రపంచకప్ గెలిచేయడు మంచి అవకాశం లభించేది.. కేవలం సెలక్షన్, కూర్పులో తప్పిదాల వల్లే జట్టు నిష్క్రమించిందన్న అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో కోహ్లి-రోహిత్ విభాదం పతాక శీర్షికలకు ఎక్కుతోంది. ఇంత చర్చ జరుగుతున్నా ఆటగాళ్లు దీనిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయడం లేదు. జట్టులో ఆటగాళ్ల మధ్య భేదాభిప్రాయాలు ఉండటం సహజమేనని బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ అంటున్నాడు. ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు ఉంటే పర్లాదేదు. అవి ముదిరితే జట్టుకు నష్టమే. మరి ఈ సమస్యకు ఎలాంటి ముగింపు లభిస్తోందో..!

టోక్యో: జపాన్ ఓపెన్‌లో భారత అగ్రశ్రేణి క్రీడాకారిణి పి.వి.సింధు పోరాటం ముగిసింది. ఇండోనేసియా ఓపెన్ ఫైనల్లో నిరాశ పరిచిన సింధు.. జపాన్ ఓపెన్‌లో క్వార్టర్‌ఫైనల్లోనే ఇంటిముఖం పట్టింది. రెండు మ్యాచ్‌ల్లోనూ ఆరాను యమగూచి (జపాన్) చేతిలోనే సింధుకు చుక్కెదురవడం గమనార్హం. శుక్రవారం మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో నాలుగో సీడ్ సింధు 18-21, 15-21తో యమగూచి చేతిలో పరాజయంపాలైంది. మరోవైపు భారత ఆటగాడు సాయి ప్రణీత్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లాడు. పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో ప్రణీత్ 21-12, 21-15తో టామి సుగియార్తో (ఇండోనేసియా)ను చిత్తుచేశాడు. పురుషుల డబుల్స్ క్వార్టర్స్‌లో సాత్విక్ సాయిరాజు- చిరాగ్‌శెట్టి 19-21, 18-21తో తకెషి కమురా- కీగో సొనొడా (జపాన్) చేతిలో ఓడారు.

ఐర్లాండ్ 38 ఆలౌట్

ఏకైక టెస్టులో ఇంగ్లాండ్ చేతిలో చిత్తు

లార్డ్స్: టెస్టుల్లో తొలి విజయాన్ని సాధించాలనుకున్న ఐర్లాండ్ ఆశలపై నీళ్లు. ఇంగ్లాండ్‌తో ఏకైక టెస్టులో 182 రుగులు చేయలేక ఐర్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 38 పరుగులకే కుప్పకూలింది. వోక్స్ (6/17)తో పాటు బ్రాడ్ (4/19) విజృంభించడంతో ఇంగ్లాండ్ 143 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరు 303/9తో శుక్రవారం మ్యాచ్ మూడో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లాండ్.. ఆదే స్కోరు వద్ద ఆఖరి వికెట్ కోల్పోయింది. 182 పరుగుల చేయనలో ఐర్లాండ్‌ను వోక్స్, బ్రాడ్ వణికించారు. 11 పరుగులకు కెప్టెన్ పోర్టర్‌ఫీల్డ్ (2)ను కోల్పోయిన ఐర్లాండ్.. ఆ తర్వాత ఏ దశలోనూ కుదురుకోలేదు. ఐర్లాండ్ ఇన్నింగ్స్ ఆరంభానికి ముందు కురిసిన వర్షం కారణంగా పరిస్థితులు ఇంగ్లాండ్ పేసర్లకు అనుకూలంగా మారాయి. బంతి విపరీతంగా స్వింగ్ అయింది. దీంతో ఐర్లాండ్ బ్యాటింగ్ లైనప్ వోక్స్, బ్రాడ్ ధాటికి కకావికలం అయ్యింది. ఒక దశలో 24/3తో ఉన్న ఆ జట్టు.. 14 పరుగుల తేడాతో 7 వికెట్లు కోల్పోయి 15.4 ఓవర్లలో 38 పరుగులకే ఆలౌటైంది. టెస్టు క్రికెట్‌లో ఒక జట్టు చేసిన ఏడో అత్యల్ప స్కోరిది. అత్యల్ప స్కోరు న్యూజిలాండ్ (26) పేరిట ఉంది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో ముగ్గురు బ్యాట్స్‌మెన్ డకౌట్ కాగా.. 11 పరుగులు చేసిన మెక్‌కలమ్ టాప్ స్కోరరగా నిలిచాడు. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 85 పరుగులకే ఆలౌట్ కాగా, ఐర్లాండ్ 207 పరుగులు చేసింది.

ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్: 85; **ఐర్లాండ్ తొలి ఇన్నింగ్స్:** 207; **ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్:** 207; **ఐర్లాండ్ రెండో ఇన్నింగ్స్:** 38 (మెక్‌కలమ్ 11; వోక్స్ 6/17, బ్రాడ్ 4/19)

టెస్టులకు ఆమిర్ టాటా

కరాచి: పాకిస్థాన్ ఫాస్ట్‌బౌలర్ మహ్మద్ ఆమిర్ టెస్టులకు గుడ్‌బై చెప్పాడు. అతను ఇకపై వన్డేలు, టి20లలో మాత్రమే కొనసాగనున్నాడు. 27 ఏళ్ల ఆమిర్ 36 టెస్టులలో 119 వికెట్లు పడగొట్టాడు. "సంప్రదాయ ఫార్మాట్లో పాకిస్థాన్‌ను ప్రాతినిధ్యం వహించడం నాకు దక్కిన గౌరవం. అయితే నేను పుదు టెస్టుల నుంచి తప్పుకుని వన్డేలు, టి20ల మీదే దృష్టిసారించాలనుకుంటున్నా" అని ఓ ప్రకటనలో ఆమిర్ పేర్కొన్నాడు. 16 ఏళ్లకే అంతర్జాతీయ అరంగేట్రం చేసి ఏడాది తిరిగేసరికి జట్టులో ప్రధాన పేస్‌బౌలర్లలో ఒకడిగా ఎదిగిన ఆమిర్.. 2010లో స్పాట్ ఫిక్సింగ్ కుంభకోణంలో చిక్కుకుని బయ్యే నిషేధం ఎదుర్కొన్నాడు. అప్పటికే అతను 14 టెస్టులు ఆడాడు. 2016లో పునరాగమనం చేసిన ఆమిర్.. గత మూడేళ్లలో 22 టెస్టులే పాకిస్థాన్ ప్రాతినిధ్యం వహించాడు. కొంత కాలంగా ఆమిర్ అంచనాలకు తగ్గట్లు రాణించకపోవడంతో జట్టులో చోటే కష్టమైంది. ప్రపంచకప్‌లో అతి కష్టం మీద చోటు సంపాదించిన అతను.. బౌల్డ్‌లో బాగానే రాణించాడు. వరి మిత ఓవర్ క్రికెట్ కెరీర్‌ను పొడిగించుకోవడం కోసమే అతను టెస్టులకు వీడ్కోలు పలికినట్లు తెలుస్తోంది.

కోచ్ ఎంపిక బాధ్యత కపిల్ కమిటీకి

కోహ్లి జోక్యం ఉండదు

దిల్లీ: భారత క్రికెట్ జట్టు కోచ్ ఎంపిక బాధ్యతను బీసీసీఐ పరిపాలకుల కమిటీ (సీఓఏ).. మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ బృందానికి అప్పగించింది. కపిల్, అన్షుమన్ గైక్వాడ్, శాంతా రంగస్వామిలతో కూడిన క్రికెట్ సలహా కమిటీ (సీఏసీ) ఆగస్టులో కోచ్‌ను ఎంపిక చేస్తుందని సీఓఏ చీఫ్ వినోద్ రాయ్ తెలిపాడు. "కపిల్, శాంతా, గైక్వాడ్‌లతో కూడిన సీఏసీ టీమ్‌ఇండియా కోచ్‌ను ఎంపిక చేస్తుంది. ఆగస్టు మధ్యలో కోచ్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. కోచ్ ఎంపికలో టీమ్‌ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లి జోక్యం ఉండదు. అతనే అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోం. కపిల్ కమిటీ కోచ్‌ను మాత్రమే ఎంపిక చేస్తుంది" అని రాయ్ చెప్పాడు. ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ప్రదర్శనపై ఎలాంటి సమీక్ష జరపనని తెలిపాడు. విరాట్, రోహిత్ మధ్య విభేదాలు ఉన్నట్లుగా వస్తున్న వార్తలను అతను కొట్టిపారేశాడు. సెప్టెంబరు 3న వెస్టిండీస్ పర్యటన ముగిసే వరకు రవిశాస్త్రికి కోచ్‌గా కొనసాగింపు ఇవ్వారు. ప్రస్తుత కోచ్, సహాయక సిబ్బంది ఆయా పదవులకు ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. వాళ్ల నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు కావొచ్చు. కోచ్‌ను కపిల్ కమిటీ.. సహాయక సిబ్బందిని సెలెక్షన్ ఎంపిక చేస్తారు.

ఫైనల్లో నిఖత్, హుసాముద్దీన్

థాయ్‌లాండ్ బాక్సింగ్ టోర్నీ

దిల్లీ: తెలంగాణ బాక్సర్లు నిఖత్ జరీన్, హుసాముద్దీన్ థాయ్‌లాండ్ బాక్సింగ్ టోర్నమెంట్లో ఫైనల్‌కు దూసుకెళ్లారు. మరో ముగ్గురు తుది పోరుకు అర్హత పొందారు. శుక్రవారం మహిళల 51 కిలోల విభాగం సెమీఫైనల్లో నిఖత్ 4-1తో జుటామస్ (థాయ్‌లాండ్)ను ఓడించింది. పురుషుల 56 కిలోల విభాగం సెమీస్‌లో హుసాముద్దీన్ 3-2తో అమరిత్ (థాయ్‌లాండ్)పై గెలిచాడు. దీపక్ సింగ్ (49 కిలోలు) తాషి వాంగ్డి (భూటాన్)ను ఓడించగా, ఆశిష్ (75 కిలోలు), మనన్ (ఆజ్బెకిస్తాన్)పై, బ్రజేశ్ యాదవ్ (81 కిలోలు) సరానన్ (థాయ్‌లాండ్)పై గెలిచారు. ఆశిష్ (69 కిలోలు), మంజురాణి (48 కిలోలు), భాగ్యవతి (81 కిలోలు) సెమీస్‌లోనే ఓడి కాంస్యాలతో సరిపెట్టుకున్నారు.

మలింగకు విజయంతో వీడ్కోలు

కొలంబో: శ్రీలంక క్రికెట్ జట్టు ఘనవిజయంతో ఫాస్ట్‌బౌలర్ మలింగకు వన్డే క్రికెట్ నుంచి వీడ్కోలు పలికింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా శుక్రవారం జరిగిన తొలి వన్డేలో 91 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను చిత్తుగా ఓడించింది. రిటైర్మెంట్ ప్రకటించిన మలింగకు ఇదే చివరి మ్యాచ్. కుశాల్ పెరీరా (111) సెంచరీ బాదడంతో మొదట లంక 8 వికెట్లకు 314 పరుగులు చేసింది. మాథ్యూస్ (48), కుశాల్ మెండిస్ (43) రాణించారు. మలింగ (3/38)తో పాటు ప్రవీస్ (3/51) విజృంభించడంతో ఛేదనలో బంగ్లా 41.4 ఓవర్లలో 223 పరుగులకే ఆలౌటైంది. ముష్ఫికర్ 67, షకీబ్ 60 పరుగులు చేశారు. మలింగ 226 వన్డేల్లో 338 వికెట్లు పడగొట్టాడు. ఆతడు టి20 క్రికెట్లో కొనసాగనున్నాడు.

ఓటమి నం.4

ప్రో కబడ్డీ ఏదో సీజన్‌లో తెలుగు టైటాన్స్ ఆట మారట్లేదు.. ఓటములూ తప్పట్లేదు. పదే పదే అవే తప్పులు పునరావృతం చేస్తోన్న ఆ జట్టు వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ పరాజయం పాలైంది. రైడింగ్‌లో నిరాశపరుస్తున్న సిద్ధార్థ్ దేశాయ్.. లయ అందుకోవడంలో విఫలమౌతోన్న డిఫెండర్లు.. వెరసి టైటాన్స్‌కు మరో అవజయం. సొంతగడ్డపై ఆడుతున్న చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి బోణీ కొడుతుందేమోనన్న అభిమానుల ఆశలను తుంచేస్తూ మరోసారి నిరాశపర్చింది.

వరుసగా నాలుగో మ్యాచ్‌లో టైటాన్స్ చిత్తు • ప్రో కబడ్డీ లీగ్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్

తెలుగు టైటాన్స్ జాతాలో వరుసగా నాలుగో ఓటమి. గెలవాలన్న తపన, కసిసం పోరాడాలన్న స్ఫూర్తి కొరవడిన టైటాన్స్ అభిమానులను తీవ్ర నిరాశ రుస్తు సొంతగడ్డపై ఆఖరు మ్యాచ్‌లోనూ పరాజయం చెందింది. ఒక్క విజయం కూడా సాధించకుండానే ప్లేఆఫ్‌ రేస్‌ నుంచి నిష్క్రమించింది. శుక్ర వారం గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 22-34 తేడాతో పట్నా పైరేట్స్ చేతిలో ఓడిపోయింది. భారీ అంచనాలు పెట్టుకొన్న సిద్ధార్థ్.. 12 రెయిడ్‌లకు వెళ్లి కేవలం ఐదు పాయింట్లే తెచ్చి మరోసారి విపలమయ్యాడు. గత మ్యాచ్‌లలో మెరిసిన నూరజ్ (1)కు కీర్తులో నిలబడే అవకాశమే రాలేదు. డిఫెన్స్‌లో కెప్టెన్ అజీత్ (2), విశాల్ (2) ఎపుటిలాగే తుస్సుమనిపించారు. ఇలాంటి పరిస్థితుల్లో టైటాన్స్ ఎలా గెలవగలదు? కీలక ఆటగాళ్లే పేలవ ప్రదర్శన చేస్తే మన జట్టుకు విజయాలు ఎలా దక్కుతాయి? మ్యాచ్‌లో టైటాన్స్ పోటీలో నిలిచింది తొలి నాలుగు నిమిషాలే. ఆ తర్వాత అంతా పైరేట్సీదే హవా. ఎనిమిదో నిమిషంలో ఆలౌటైన టైటాన్స్ 6-11తో వెనకబడింది. తిరిగి ఏ దశలోనూ పుంజుకోనేలా కనిపించలేదు. రైడింగ్‌లో పర్వేష్ నర్వాల్ (7), ట్యాక్లింగ్‌లో జైదీప్ (6) మెరవడంతో తొలి అర్ధభాగం ముగిసే సరికి పట్నా 23-9తో ఆధిక్యాన్ని సంపాదించింది. విరామం తర్వాత కూడా టైటాన్స్ ఆటలో ఎలాంటి మార్పు లేదు. దాంతో మ్యాచ్‌లో మరో ఐదు నిమిషాలు మాత్రమే మిగిలి ఉండగానే 18-32తో వెనకబడ్డ ఆ జట్టు ఓటమితో నిష్క్రమించింది.

గుజరాత్ జోరు: పీకేఎల్ ఏడో సీజన్‌లో గుజరాత్ ఫార్చ్యూన్‌జెయింట్స్ జోరు కొనసాగుతోంది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో సత్తాచాటుతోన్న ఆ జట్టు 44-19తో యూపీ యోధాను చిత్తుచిత్తుగా ఓడించి వరుసగా రెండో విజయాన్ని జాతాలో వేసుకుంది. రైడింగ్‌లో రోహిత్ గులియా (10), సచిన్ (6).. ట్యాక్లింగ్‌లో పరేశ్ (6) చెలరేగి జట్టును విజయతీరాలకు చేర్చారు. తొలి అర్ధభాగాన్ని గుజరాత్ 19-9తో ముగించింది. రెండో అర్ధభాగంలో యూపీ 10 పాయింట్లే సాధించగా.. గుజరాత్ మాత్రం 25 పాయింట్లు నెగ్గింది. మరో మూడు నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా 41-18తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచిన గుజరాత్ ఆదే రీరులో మ్యాచ్ కైవసం చేసుకుంది. యూపీ తరఫున శ్రీకాంత్ జాదవ్ (5) ఆకట్టుకున్నాడు.

ఇక ముంబయిలో: పీకేఎల్ ఏడో సీజన్ కూత ఇక ముంబయిలో వినిపించనుంది. వారం రోజుల పాటు హైదరాబాద్‌లో అభిమానులను అలరించిన తొలి అంచె పోటీలు శుక్రవారంతో ముగిశాయి. సొంతగడ్డపై తీవ్ర నిరాశపర్చిన తెలుగు టైటాన్స్ ఆడిన నాలుగు మ్యాచ్‌లోనూ ఓడింది.

ప్రో కబడ్డీలో ఈనాడు యు ముంబా × పుణెరి పల్టాన్ (రా.7:30 నుంచి) జైపుర్ పింక్‌పాంథర్స్ × బెంగాల్ వారియర్స్ (రా.8:30 నుంచి)

విండీస్ వన్డే జట్టులో గేల్

భారత్‌తో సిరీస్

సెయింట్ జాన్స్ (అంటిగ్వా): భారత్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం ప్రకటించిన వెస్టిండీస్ జట్టులో క్రిస్ గేల్‌కు చోటు దక్కింది. ప్రపంచకప్ తర్వాత వన్డేల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన గేల్.. తర్వాత మనసు మార్చుకున్న సంగతి తెలిసిందే. భారత్, విండీస్‌ల మధ్య ఆగస్టు 8న తొలి వన్డే జరుగుతుంది.

వెస్టిండీస్ వన్డే జట్టు: హోల్డర్, గేల్, క్యాంప్‌బెల్, ఎవిన్ లూయిస్, హోప్, హెట్‌మయర్, పూరన్, చేజ్, అలెన్, బ్రాత్‌వైట్, కీమో పాల్, కాట్రెల్, ఒషేన్ థామస్, కీమర్ రోచ్.

భారత్-ఎరు అధిక్యం

నార్త్ సౌండ్ (అంటిగ్వా): వెస్టిండీస్-ఎతో తొలి అనధికార టెస్టులో భారత్-ఎకు 84 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. శివమ్ దుబే (71), పృథ్వి మాన్ సాహా (66) రాణించడంతో భారత్-ఎ తొలి ఇన్నింగ్స్‌లో 312 పరుగులు చేసింది. దుబే, సాహా ఆరో వికెట్‌కు 124 పరుగులు జోడించారు. మూడో రోజు, శుక్రవారం ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్-ఎ రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లకు 120 పరుగులు సాధించింది. బ్రాత్‌వై (46), చేజ్ (23) క్రీజులో ఉన్నారు. విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 228 పరుగులకు ఆలౌటైంది.

యాషెస్ సిరీస్‌కు బాన్‌క్రాఫ్ట్

లండన్: యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌తో తలపడే ఆస్ట్రేలియాను జట్టును ప్రకటించారు. కెప్టెన్, వికెట్‌కీపర్ టిమ్ పైన్ నేతృత్వంలోని 17 మంది సభ్యుల జట్టులో ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ కూడా ఉన్నాడు. నిరుడు దక్షిణాఫ్రికాతో బాల్ టాంపరింగ్‌కు పాల్పడ్డందుకు వార్నర్, స్మిత్‌లతో పాటు బాన్‌క్రాఫ్ట్ నిషేధానికి గురైన సంగతి తెలిసిందే. నిషేధం తొలగిన ఈ ముగ్గురూ ఇప్పుడు జట్టులో ఉన్నారు. వార్నర్, స్మిత్ ప్రపంచకప్‌లోనూ ఆడిన సంగతి తెలిసిందే. యాషెస్ సిరీస్ ఆగస్టు 1న ఆరంభమవుతుంది.

ఆస్ట్రేలియా జట్టు: టిమ్ పైన్ (కెప్టెన్), బాన్‌క్రాఫ్ట్, కమిన్స్, హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, ఖవాజా, లబుషేన్, లైయన్, మిచెల్ మార్ష్, మైకెల్ నెసర్, ప్యాటిన్సన్, సిడిల్, స్టీవ్ స్మిత్, స్టార్క్, మాథ్యూ వేడ్, డేవిడ్ వార్నర్.

పంచ్‌లకు మరో బాక్సర్ మృతి

జొహన్నెస్‌బర్గ్: బాక్సింగ్ క్రీడ మరో నిండు ప్రాణాన్ని బలిగొంది. రవుండ్ బాక్సర్ మ్యాక్సిమ్ దడాషెవ్ మరణం మిగిల్చిన విషాదం నుంచి బాక్సింగ్ ప్రపంచం తేరుకోకముందే.. ఆర్జెంటీనాకు చెందిన శాంటిలన్ అనే 23 ఏళ్ల బాక్సర్ మృత్యువాత పడ్డాడు. ప్రత్యర్థి ముష్టిమాతలకు లీవ్రంగా గాయపడ్డ అతడు గురువారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. గత శనివారం 10 రౌండ్ల పోలలో ఎద్దర్ట్ (ఆరుగేస్)తో తలపడ్డ శాంటిలన్.. బౌట్ ముగిశాక పలితం ప్రకటిస్తున్న సమయంలో కుప్పకూలిపోయాడు. వెంటనే అప్రమత్తమైన తరలించగా.. వైద్యులు అతడి మెదడుకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఆ తర్వాత అతడు గుండెపోటుతో మరణించాడు.

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Alugunoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. G/RN/KAR/48/2018-20 Eenadu, Karimnagar. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00